ఆంధ్ర సచిత్ర వారపత్రిక

25 న.పై

8-6-60





జమ్మలమడుగు శివాలయంలో భవాని పాలరాతి విగ్రహం

ఫోటో: కె. శ్రీనివాసరావు, జమ్మలమడుగు.

...ప్రచారం చేయగలుగుతుంది ప్రాయోగికం కంటే. రాసలీల నృత్యంలోని కొన్ని పాటలు వ్రాసి ఉంటే వ్యాసం కొంతవరకు బాగుండేది.

బి. గోవిందరావు,

* * *

'రాసలీల' వ్యాసంలో వసంత ఋతువులో, బృందావనంలో [illegible], యమునాతీరాన, తమాల వృక్షచ్ఛాయలలో [illegible] గోపికాలాపాలు. [illegible] మనోహరమైనది [illegible]. [illegible] శ్రీ శ్యామసుందర చౌధురీగారి [illegible] అభినందనీయులు. ఈ వ్యాసం చదువుతున్నప్పుడు నా కళ్ళముందు బృందావనంలో రాసలీలలు జరుగుతున్నట్లనిపించింది.

కొడితల రామారావు, కె. ఎల్. పురం.

హరివంశం

హరివంశము నేను మొదటినుంచీ చదువుతున్నాను.

ఎర్రాప్రెగడ హరివంశ గ్రంథము సామాన్యముగా చదివి అర్థము చేసుకోలేని పిన్నపెద్దలకు మీరు వచనరూపమున దీనిని అందింపచేయుచున్నారని తలచి చాలా సంబరపడ్డాను.

కాని వారము వారము చూస్తూ ఉంటే ఈ [illegible] అర్థము చేసుకోడానికి దుర్లభముగా ఉంది. వచనములో [illegible] విస్తరించి, [illegible] ప్రతిభ [illegible] కల్పిస్తున్నారు. రచన గ్రహించలేని [illegible] నిరర్థకము [illegible] చేస్తున్నాము [illegible] పద్యకావ్యమున, పాండిత్య ప్రకర్ష అవసరం కాని గద్యములో అవసరములేదు. దాని సులభముగా అర్థమయ్యేట్లు వ్రాయడం ఎంతో అవసరమనిపిస్తుంది.

మత్స్యాద్రి కమల, [illegible]పల్లి.

"చిత్రాల ముఖచిత్రం"

25-8-'60 న తేదీ ఆంధ్రపత్రిక ముఖచిత్రం అద్భుతంగా ఉంది. పత్రిక [illegible] 'ఆంధ్రపత్రిక' [illegible] అతిశయోక్తి కాదు. యిక ముందుకూడ ఒకే చిత్రం ముఖచిత్రంగా ప్రచురించేకంటే ఆవారం ముఖచిత్రంగా వివిధ దృశ్యాలలో ప్రచురిస్తే బాగుంటుందని నా అభిప్రాయము. [illegible] కొన్ని [illegible] ప్రత్యేకత [illegible]గా ఉంటుంది.

మల్లపూడి [illegible]రావు,

గార్డెన్స్, గాంధీనగరం, కాకినాడ.

మీ రేమంటారు?

[illegible] మీరు జాడించేశారు. మేమంతా ఇవన్నీ ఆయన [illegible] అనుకుంటున్నాము. మరి మీరేమంటారు?

బి. కనకదుర్గ, జెమ్షెడ్ పూర్.

టీ పార్టీ

ఎప్పుడూ యింతే. [illegible] రాజధానిక [illegible] కలిసి కూర్చుండి, కథకాని కధ, [illegible] కలిసి [illegible] లోకం — తప్పనిసరి. [illegible] విన్నారా! [illegible] రాశిఫలాలు [illegible] సినిమా [illegible] మనుష్య [illegible] స్వాతంత్ర్యం [illegible].

వి. ఎ. యస్., విశాఖ.

సినీ 'మాలోకం'

ఆంధ్ర సినీ లోకంలో కథగా — 'మనమే హిందీ సినిమాలకంటె పాటలూ, అభినయాలు [illegible] చేస్తున్నాం' అని వారు చెప్పవలసిన పనిలేదు. ప్రేక్షకులూ అనిపించడం లేదు. ఎందుకంటే తెలుగు సినిమాల ప్రభావము హిందీ చిత్రాలకూ [illegible]. [illegible] 'భాయీ భాయీ' చిత్రంలో 'ఏక్ [illegible]...' [illegible] చిత్రంలోని [illegible] (సంగీతం [illegible]) [illegible] సినిమా పెద్దమనుష్యుల చిత్రానికి అనుకరణ. [illegible] 'మనసెలి తెలిపేను...' అనే పాట ఆధారము కదా!

కె. శంకర్ [illegible], కలకత్తా.

* * *

[illegible] సినిమాల [illegible] ఉంటున్నాయి. [illegible] చెప్పడం. [illegible] అందరికీ [illegible] అసలు [illegible]. [illegible] చిత్రమని [illegible]! రామాయణం, [illegible]!

[illegible] చిత్రించిన [illegible] ఆలోచనలకు [illegible].

బి. ఎ. కె. రంగారావు, బొబ్బిలి.

* * *

పెళ్ళికొచ్చే పెద్దమనుషులు

[illegible] గారు [illegible] 'పెళ్ళికొచ్చే పెద్దమనుష్యులు' అన్న వ్యాసం చాలా బాగున్నది. [illegible] ఈ పెద్దమనుష్యుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యాసం చదివినవారిలో ఈ పెద్దమనుష్యుల సంఖ్య తగ్గవచ్చునని అనుకుంటున్నాను. [illegible] గారికి నా [illegible] అభినందనములు.

కోట[illegible], [illegible]పురం.

* * *

పెళ్ళికివెళ్ళి కొన్ని వస్తువులు పోగొట్టుకొని వచ్చిన [illegible] పెద్దమనుష్యులు [illegible] ఈ వ్యాసం [illegible] మనుష్యులో [illegible].

వి. [illegible], [illegible]పురం.

రాజధాని కబుర్లు — ప్రవీణ్

'నీరో, నీరో' అంటూ అలమటించిన పౌరులు

ఒక ప్రక్క రోమ్‌నగరం భగభగ మండుతూంటే, మరో ప్రక్కకు తిరిగి, తన విషయం కాదన్నట్లు, ఫైలిన్ మీద సరిగమలు వాయించుకుంటూ కూచున్నాట్ట నీరో చక్రవర్తి. ప్రపంచం హృదయం భగ్గున మండింది. అతడు చచ్చి సహస్రాబ్దాలు గడిచినా, చావనివ్వకుండా పగ పట్టింది లోకం.

ఇది తలచుకొనేసరికి భయం వేస్తూంది. 'రాజధాని కబురు' వ్రాయాలంటే—ముందుకు సాగడం లేదు కలం. ఎక్కడ చూసినా, భూకంపాలు! ప్రళయాలు! ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉన్న అగ్నిపర్వతాలు! ప్రాణాలు తీసేస్తున్న సముద్ర తరంగాలు! [illegible] పతనాలు! మంత్రివర్గ సభ్యుల సంభాషణల [illegible]! లోకం ఇలా ఉంటే, 'మలక్‌పేటలో మంచినీళ్లు దొరకలేదు' అని రాసి ఆగ్రహిస్తుందేమో పాఠకలోకం అని భయంగా ఉంది.

కాని—మంచినీళ్లు దొరకని మాట వాస్తవం. ఈ వారం ఒక రాత్రి హఠాత్తుగా రెండు గంటలకు మీర్ ఆలమ్ చెరువుకి గండి పడిందట! [—ఇది అధికారులు ప్రకటించిన వార్త కాదు.] మర్నాటి ఉదయం ఆరు గంటలయ్యేసరికి నీటి సరఫరా బాగానే జరిగింది. ఏడు గంటలయ్యేసరికి మలక్‌పేట ప్రాంతాల్లో ఉన్న నీరు కూడా వెనక్కి పోయింది. నగరంలో [illegible] భాగానికి ఇరవై గంటల కాలం నీళ్లు లేకుండా పోతాయని తెలిసిన తర్వాత, పది గంటల వ్యవధి ఉన్నా—ప్రజలకు ముందే తెలియచేద్దామన్న కోరిక వాటర్ వర్క్స్ వారికి లేకపోయింది. నీళ్లు కారిపోయిందాకా.

నీటి సరఫరా సక్రమంగా జరగడానికి కనీసం ముప్ఫై ఆరు గంటలు పట్టింది. అదృష్టవశాత్తూ—నగరపాలక సంఘానికి ఎన్నికలు సమీపిస్తున్నాయి. కార్పొరేటర్లు [illegible] తమ వార్డులకి కార్పొరేషన్ లారీల్లో తెచ్చి నీరు సరఫరా చేయించారు. మొదటి రోజు అతికష్టంగా కొన్ని ప్రాంతాల్లో కుటుంబానికి ఒక బిందె, రెండు బిందెలు చొప్పున నీరు దొరికింది.

ఊరు చివరనున్న ఆంధ్రప్రభుత్వోద్యోగులకు ఆ అదృష్టం కూడా పట్టలేదుట. ప్రక్కనున్న గ్రామాల్లోని బావుల్లోని నీళ్ళను సైకిళ్ల మీద తెచ్చి, బిందె రెండణాలకు అమ్ముకొంటూ కొందరు వ్యక్తులు అమ్మినట్లు తెలుస్తూంది. రెండవ రోజు మధ్యాహ్నానికి అక్కడికి కూడా నగరపాలక సంఘం నీరు సరఫరా చేసింది.

నగరపాలక సంఘానికి అదృష్టవశాత్తు ఎన్నికలు రాబోతున్నాయి గాని, దురదృష్టవశాత్తు నగరపాలక సంఘోద్యోగులకు కాదు. మొదటి రోజు ఉదయం ఆంధ్రప్రభుత్వోద్యోగుల కాలనీ నుంచి నగరపాలక సంఘ కార్యాలయానికి టెలిఫోన్ చేస్తే, టెలిఫోన్ తీసిన ప్రబుద్ధుడు 'నీటి సరఫరా బాధ్యత మాది కాదు; వాటర్ వర్క్స్ వారిది' అని చెప్పి, టెలిఫోన్ పెట్టేసి, ముళ్ళు పడుకుని నిద్రపోయాడట!

ప్రమాదాలు రాకుండా పోవు; రాబోయే సంగతి ముందే తెలిసినా [illegible] ప్రచార యంత్రాల ద్వారా ప్రజలకు తెలియపరచలేని దుర్భర స్థితిలో ఉన్నాయ్ మన ప్రభుత్వ శాఖలు. పథకాలు ఎన్ని వేసినా ఏం ప్రయోజనం—పరిపాలన సక్రమంగా లేకపోతే!

ఒళ్ళు మండించే ధరలు

వెనక్కి పోతున్నవన్నీ ఏకరువు పెట్టి గోలపెట్టేవాళ్ళు కూడా, ముందుకేదైనా పోతూంటే, అది పైకి చెప్పి ఓ నమస్కారం పెట్టాలి. అది న్యాయం. అన్నీ అధోగతి నవలంబించినా, జీవితావసరవస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయ్.

ఏ తర్కానికీ లొంగకుండా ధరలు ఇలా ముందు ముందుకి, ముందు ముందుకే పోతున్నందుకు మనం గర్వపడాలి. మన నగరంలో కేవలం [illegible] ఉందని సంతోషించాలి. కాని ఎందుకో మనం గర్వపడటం లేదు; సంతోషించటం లేదు. అది మన లోపమే అంటారు రాజకీయ నాయకులు.

జంట నగరాల్లో జీవితావసరవస్తువుల ధరలు 1955 వ సంవత్సరం వరకు సరసమైన స్థాయిలోనే ఉన్నా, 1956 నుంచి పెరగడం ప్రారంభించి 1959 నాటికి కొన్ని రెండు రెట్లు, కొన్ని మూడు రెట్లు పెరిగాయని బ్యూరో ఆఫ్ ఇకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ సేకరించిన వివరాల ననుసరించి తెలుస్తూంది.

అవధరించండి: ఈ క్రింది పేరాలో పేర్కొనబోయే ధరల పట్టీలో మొదటివి 1955 నాటివి; తరువాతవి 1959 నాటివి. బ్రాకెట్లలో అంకెలు పెరుగుదల శాతాన్ని సూచిస్తాయ్. అంకెలు నయా పైసల్లో.

బియ్యం 33 నుంచి, సేరు 55 కి పెరిగింది [66.66%] చింతపండు 44 నుంచి, సేరు 126 కి పెరిగింది [186.4%] కందులు 35 నుంచి 52 కి పెరిగాయ్ [48.6%]. 1956 నాటికి, 1959 కి [illegible] సేరు 80 దాకా అమ్ముతున్నాయ్ [128.6%]. పెసలు ధర 39 నుంచి 78 కి పెరిగింది [100%]. ఎండు మిర్చి 129 నుంచి 239 పైగా [85.3%]. నువ్వుల నూనె 115 నుంచి 289 కి పెరిగింది [80%] నెయ్యి 371 నుండి 550 కి పెరిగింది [48.2%] వేరుశెనగనూనె 93 నుంచి 156 వరకు చేరింది [67.7%].

ఇది 1959 వరకు. 1960 లో ఇంకా ఇంకా పెరుగుతున్నాయ్. 1956 లోనే ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని గుర్తు తెచ్చుకుంటే, రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఎంత మేలో, ఎంత ముందుకు తీసుకుపోతుందో అర్థమౌతోంది.

ఏనుగు ఆరుగురు గ్రుడ్డివాళ్ళు

రాజధాని నగరాన్ని పడుకుని

నిద్దరపోతూన్న పెద్ద పేషంట్లో
కొల్చిన పెద్దలు—అది అరుగురు రకరకాల గుడ్డివాళ్ళ వరంబిందని గోల పెడుతున్నారు. ఇది చాలా పొరపాటు. అరుగురూ పూర్తిగా కళ్ళు కనపడని వాళ్ళుకారు.

కన్నెట్కటి తక్కువైన అవురగుడిలా అక్కడా అక్కడా మాత్రం చూడగలిగిన నగర పౌరులు ట్రాఫిక్ శాఖోద్యోగుల అన్యాయం ఎంగాలో. రోడ్డుమీద జరిగే అత్యాచారాల్లో సగమే కనబడతాయి వీళ్ళకి. మంత్రులు, విలేకరులు పయనించే కాలిత్రోవలు మాత్రమే ప్రధానం. జనం రద్దీ, ప్రమాద సూచకాలు, ఇదివరకు జరిగిన ప్రమాదాలు, ప్రజల సౌకర్యా సౌకర్యాలు వీరికి అనవసరం. పత్రికలు సలహాలు ఉచితంగానే ఇచ్చినా అనుచితంగా కనబడతాయి వీరి కళ్ళకి.

భూతకాలం స్పష్టంగా కనబడి, భవిష్యత్తు మసకగా కనబడి, వర్తమానం అసలే కనబడని ఆరిపి ఉంది ఈ అరుగురిలో. నియమాలు నిబంధనలు ఈ ఆర్టీసీకి సంబంధించినంతవరకు లేవు. బస్సు ఆగవలసిన స్థానాన్ని సూచించే బోర్డు ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు ఘోషించినా, ఆ ఘోష వినబడని ఆర్టీసీ బస్సుల రాకపోక కాలాలను సూచించే బోర్డులు ప్రముఖ స్థానాల్లో ఉంచుతాం అని ఎప్పుడో హామీ ఇచ్చింది ఈ సంస్థ. ఈ సంచిక తేదీ జూన్ 8, 1960, గడువుదాటి ఆరు నెలైంది. ఆర్టీసీకి ధైర్యం కొంతవరకు, చెముడు మరికొంతవరకు. జ్ఞాపకశక్తి లేకపోవడం చాలవరకు దాన్ని కేవలం గుడ్డివాళ్ళలో చేర్చడం కేవలం అన్యాయం.


ఈ గుడ్డివాళ్ళలో విద్యుచ్ఛక్తి శాఖని, వాటర్ వర్క్సు శాఖని, పబ్లిక్ వర్క్సు (రోడ్ అండ్ బిల్డింగ్స్) ని ప్రస్తుతానికి విడిచిపెట్టినా—విడిచిపెట్టకేం చేస్తాం—అసలే నీళ్ళు కారిపోతుంటే—కురువృద్ధుడుగా పేర్కొనదగిన నగరపాలక సంఘం సంగతి ప్రస్తావించక తప్పదు.

మళ్ళీ అంకెల తికమకలు

ఎప్పుడు—అంటే, మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి. నగరపాలక సంఘంలో అసమర్థతకి లోటులేదు. అవినీతి పైనుంచి క్రింద వరకు ఉన్నట్టే ఇల్లుటుకు కూడా ఉంది. సాధారణ విధానాలు వంకపెట్టి, అమలు జరగడంలోనే అసమర్థత ఉందని భావించి తృప్తిపడడానికి కూడా వీలులేనటువంటి పరిస్థితి కనపడుతూంది ఇప్పుడు.

పౌరులను అంకెల తికమకలతో బాధించడం ఇదేం లేదు కాని ఈ అంకెలు

(53-వ పేజీ చూడుడు)



తెలుగు వెలుగులు 37

సాహిత్యసేవకులుగా సంఘసేవకులుగా, [illegible] నాయకులుగా [illegible] [illegible] ఆంధ్ర [illegible] శ్రీ [illegible] హనుమంతరావుగారు. [illegible] నిజాం [illegible] ఉద్యమాలు [illegible] చేపట్టి [illegible] రచనల [illegible] తెలంగాణాలో [illegible].

[illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible], [illegible] తో [illegible] [illegible] [illegible] ఆయన

ఆజీవ (పోషకులు) ఆంధ్ర మహాసభ కార్యకర్తలలో చేసిన ప్రయత్నాలు [illegible] ప్రజల చరిత్రలో ప్రధాన ఘట్టాలుగా, [illegible] [illegible].

ఆంధ్రమహాసభ [illegible] ఒక్కటే [illegible] ఆయన ప్రతిభ [illegible] [illegible] ఎన్నో కొన్ని [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ప్రత్యేకంగా రాజకీయాలలో [illegible] ఆంధ్రమహాసభ [illegible] తో ఆయన [illegible] [illegible] [illegible] లో [illegible] ప్రతిష్ఠ [illegible] ఎంతో [illegible].

[illegible] పంవత్సరాల [illegible] నిజాం [illegible] [illegible] [illegible] సంస్కృతిని ఆంధ్రమహాసభలో అంగీకరించాలని [illegible] [illegible], [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] కొన్ని సంస్కారాలతో అంగీకరించి చేస్తేనే ఉద్యమవర్గాలకు [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]: ఆయన ప్రశాంతత, [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]! [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] ఆయన [illegible]. [illegible] ఆయన [illegible] [illegible].

[illegible] ఆయన సంవత్సరాలలో ఆయన [illegible] '[illegible]' [illegible] నిజాం నిరంకుశత్వ [illegible] [illegible], [illegible] [illegible], నిజాం [illegible] [illegible] [illegible] '[illegible]' [illegible] [illegible] [illegible].

[illegible] రచనలు [illegible] [illegible] ఆయన. '[illegible]' [illegible] [illegible] [illegible] [illegible] ఆయన [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] ఆయన [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible].

ఆయనకు [illegible] [illegible]. [illegible]: [illegible] [illegible] ఆయన [illegible] [illegible], [illegible] ఆయనకు [illegible]." [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] ఆయనకు [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] '[illegible]' [illegible] [illegible], 1956 నుండి ఆంధ్రప్రదేశ్ [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ఆంధ్రభాషని ఆనందింప చేయుగలరని ఆశించవచ్చు!

ప్రజాబాహుళ్యం అభిప్రాయాలను ప్రతిబింబించే ఆంధ్రపత్రిక


ఫిలింబాలెట్ ఫలితాలు

శాంతినివాసం, ఇల్లరికం, జయభేరి, మాయింటిమహాలక్ష్మి, కులదైవం చిత్రాలకు ప్రశంసలు

ఎ. నాగేశ్వరరావు, గుమ్మడి, జమున, గిరిజ, సి.ఎస్.రావు, పెండ్యాల, సదాశివబ్రహ్మంల విజయం

1959 ఉగాది సంచికలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' ఏర్పరచి నిర్వహించిన ఫిలింబాలెట్ నూటికి నూరుపాళ్లు విజయవంతమైంది. ఇందుకు ఒక ముఖ్య నిదర్శనం ఈ ఎన్నిక ఫలితాలు, ఆయా చిత్రాలపట్ల ప్రజలు చూపిన ఆదరణకు, అవి సాధించిన విజయానికి ప్రతిబింబాలుగానిలవటమే.

'బాలట్ సంవత్సరం'లో విడుదల అయిన చిత్రాలలో శాంతినివాసం, ఇల్లరికం, సర్వజనాదరణ పొందాయి; అలాగే జయభేరి, మాయింటిమహాలక్ష్మి చిత్రాలు మంచి ప్రమాణాలను కోరి ఎన్నిక చేసేవారి ప్రశంస అందుకొన్నాయి.



ఫిలిం బాలట్ ఫలితాలు

ఈ బాలట్ లో శాంతినివాసం ఉత్తమచిత్రంగా ఎన్నిక అయింది; ఆ చిత్రం దర్శకుడు ఉత్తమ దర్శకుడుగా వచ్చారు; ఇల్లరికం ఉత్తమ కథ అనిపించుకొంది. ప్రధానంగా అందులోనూ, మాయింటిమహాలక్ష్మిలోనూ నటనకు మెచ్చుకొంటూ ప్రేక్షకులు జమునను ఉత్తమనటిగా ఎన్నుకొన్నారు; అలాగే ఇల్లరికం, జయభేరి చిత్రాలను ప్రధానంగా పేర్కొంటూ అక్కినేని నాగేశ్వరరావును ఉత్తమ నటుడుగా ఎన్నిక చేశారు. మాయింటిమహాలక్ష్మి, జయభేరి చిత్రాలను పేర్కొంటూ గుమ్మడిని ఎన్నుకొన్నారు. జయభేరి చిత్రంలో సంగీతానికి పెండ్యాలను ఉత్తమ సంగీత దర్శకుడుగా ఎన్నుకొన్నారు. ఉత్తమ సహాయ నటిగా ఎన్నికఅయిన గిరిజకు ప్రధానంగా కులదైవం చిత్రంలో నటనను పేర్కొన్నారు.

ఎన్నికల వివరణం


బాలట్ ఎన్నికల ఫలితాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి :

ఉత్తమ చిత్రం: శ్రీ ప్రొడక్షన్స్ వారి 'శాంతినివాసం'. నిర్మాతలు : శ్రీ సుందరలాల్ నహతా, శ్రీ అశ్వత్థనారాయణ. దర్శకుడు : సి. ఎస్. రావు.

ఉత్తమ కథ: ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'ఇల్లరికం' కథ రచయిత శ్రీ సదాశివబ్రహ్మం; సంభాషణల రచయిత శ్రీ ఆరుద్ర. పాటలు శ్రీ శ్రీ, ఆరుద్ర, కొసరాజు; దర్శకుడు తాతినేని ప్రకాశరావు, నిర్మాత అనుమోలు సుబ్బారావు.









ఉత్తమ దర్శకుడు: శ్రీ సి. ఎస్. రావు, శాంతి నివాసం చిత్రానికి.

ఉత్తమ సంగీత దర్శకుడు: శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు (జయభేరి చిత్రానికి)

ఉత్తమ నటుడు: శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, (జయభేరి, ఇల్లరికం, శాంతినివాసం చిత్రాల నటనకు)

ఉత్తమ నటి: కుమారి జమున. (ఇల్లరికం, మాయింటిమహాలక్ష్మి చిత్రాలలో నటనకు)

ఉత్తమ ఉపపాత్రధారి: శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు. (మాయింటిమహాలక్ష్మి, జయభేరి చిత్రాలలో నటనకు)

ఉత్తమ ఉపపాత్రధారిణి: కుమారి వాసిరి గిరిజ. (కులదైవంలో నటనకు)

మొత్తం ఓట్లలో శాంతినివాసం చిత్రానికి 18%, ఇల్లరికం కథకు 30.5%, దర్శకుడు, సి. ఎస్. రావుకు 27.6%, సంగీత దర్శకుడు పెండ్యాలకు 49%, నటుడు నాగేశ్వరరావుకు 75.8%, నటి జమునకు 54.33% ఉపపాత్రధారి గుమ్మడికి 36.13%, ఉపపాత్రధారిణి గిరిజకు 28.6%. ఉత్తమచిత్రాలలో ఇల్లరికంకు ద్వితీయస్థానం, కథలలో శాంతినివాసానికి ద్వితీయస్థానం వచ్చాయి. అలాగే దర్శకులలో 'ఇల్లరికం' దర్శకుడు తాతినేని ద్వితీయుడుగా వచ్చారు.

* * *

ఈ బ్యాలట్ ను ఇంత జయప్రదం చేసిన పాఠకులకు మా కృతజ్ఞతాభివందనాలు. అందులో ఎన్నిక అయిన కళాకారులకు, ఆయా చిత్రాల నిర్మాతలకు, రచయితలకూ మా హృదయపూర్వక అభినందనలు.



■ ఉత్తమ దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు



ఉత్తమ కథారచయిత శ్రీ ముద్దుకృష్ణ




విఖ్యాత శ్రీ సుందర్‌లాల్ నహతా



'ఇల్లరికం' దర్శకుడు
శ్రీ తాతినేని ప్రకాశరావు



'ఇల్లరికం' నిర్మాత
శ్రీ అనుమోలు సుబ్బారావు



'ఇల్లరికం' సంభాషణల రచయిత
[illegible]

'రాణీరత్నప్రభ'

జానపద కథా ప్రపంచంలో సుమారు పదహారు మైళ్ళు (15800 అ॥) పొడుగైన కథగా, 'రాణీరత్నప్రభ' నేడు నిర్మాణం పూర్తయి విడుదల అయింది. ప్రసిద్ధ చలనచిత్ర కథా రచయిత కథా సదాశివబ్రహ్మంగారు విస్తరించిన ఈ చిత్రకథా వీథిలో, కథసారథి బి. ఎ. సుబ్బారావు చిక్కటి చక్కటి కథ నడుపుతూ, అందమైన దృశ్యాలు, నుంచి ఉంటున్న నృత్యాలు చూపిస్తూ, ప్రాణాలకే పోయిగోలి చేసే పాటలు వినిపిస్తూ మనుష్యుల్ని తీసుకు వెళ్తారు. అనుమతి ఇస్తే, అడుగు అడుగు ప్రశ్నలు వెయ్యకుండా బుద్ధిగా ఆయన వెంట వెళ్తే హాయిగా ఉంటుంది. అలా వెళ్ళడమే మంచిది. కొటి సాంఘికాలలా విసుగ్గా కనబొమ్మలా చేసే కొంటే, మనమూ సంతోషంగా, ప్రశాంతంగా ఈ చిత్రాన్ని కని విని ఆనందించవచ్చు. అన్నిటికన్న మిన్నగా రాజేశ్వరరావు గారి మధురమధుర సంగీతం. ప్రతి పాటలోనూ,

> ## రాణీ రత్నప్రభ
>
> నటులు: అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, సంధ్య, సురభి బాలసరస్వతి, సి. ఎస్. ఆర్; బాలకృష్ణ, కోటీశ్వరరావు, నల్ల రామమూర్తి, సీతారామయ్య.
>
> కథ సదాశివబ్రహ్మం. స్క్రిప్టు: సదాశివబ్రహ్మం, సి. ఆర్. కొండన్న. బి. ఎ. సుబ్బారావు; మాటలు సదాశివబ్రహ్మం, కొండన్న. పాటలు: కొసరాజు, ఆరుద్ర. సంగీతం ఎస్. రాజేశ్వరరావు; ఛాయాగ్రహణ దర్శకత్వం సి. నాగేశ్వరరావు, కళ వాలి, నృత్యాలు వి. జె. శర్మ, కూర్పు కె. ఎ. మార్తాండ్, దర్శకుడు నిర్మాత బి. ఎ. సుబ్బారావు.
> నిడివి 15,800 అడుగులు.

కోకిలల మనోజ్ఞ గానం మనని ముగ్ధుల్ని చేస్తాయి.

ఇందులో ఒక రాజు కోటలోని ఒక చిన్నదాన్ని — సౌభాగ్యానికి (అంజలీదేవి గారిది) గొల్లపిల్లలా ఉన్నదాన్ని — మోహించి వివాహమాడుతాడు. ఆ పిల్ల పేరు రత్నప్రభ. వివాహం కాగానే రాజు ఆమెను వదిలి వెళ్ళిపోతాడు. ఆమె ఒంటరిగా ఉండగా, ఆమె అతని ఋణం తీర్చుకోవాలని అనుకుంటుంది. తన సంతానానికి రాజ్యం వచ్చేట్లు చేయాలని కోరుకుంటుంది. అయితే పరిస్థితులు అనుకూలించవు. అప్పుడు ఆమె తన తెలివితేటలతో ధైర్యంగా కష్టాలు ఎదుర్కొంటుంది. తన మాట నిలబెట్టుకుంటుంది. ఆమెను అర్థం చేసుకోవాలంటే చిత్రం చూడాల్సిందే.

ఆ శపథం ప్రకారం రత్నప్రభ వివాహమాడి, తిరిగి వచ్చి భర్తకు తెలియకుండా, ఆ భర్త ద్వారానే అతనికి తెలియకుండా మూడు సార్లు గర్భవతి కావలసి వస్తుంది. ఈ అసాధ్యాన్ని ఆమె ఎలా సాధించిందన్నదే ఈ చిత్రంలో వృత్తాంతము. అది చూడడానికే రత్నప్రభ పాత్రను సర్వజనమనోహరంగా నడిపిన అంజలీదేవి నటన చూడడానికే వెళ్ళవచ్చు. ఆమె పాలుగారు పిల్లలా రెండుమూడు భాగాలుగా నటించింది. ఆమె ప్రతిభను పరీక్షించే పాత్రలో భర్తగా ఎన్. టి. రామారావు తన పాత్రను నిర్వహించాడు. ఎక్కడా తక్కువ చేయకుండా పాత్రోచిత నటనలు కథను నడిపారు. రాజేశ్వరరావు గారి పాటలూ, కోయ దొరల (ఉంది), నానా జాతినృత్యాలూ ప్రాణానికి హాయిగొలిపే మధుర భావం ఇచ్చాయి. ఇవన్నీ కాక రేలంగి హాస్యం, సి.ఎస్. ఆర్. సహజంగా సొగసుగా నటించిన మంత్రిపాత్ర విశేషా కర్షణలు.

కథాంతాన కొన్ని సంకేతాలు తోస్తాయి. రాజు ఛద్మవేషంతో కథని అద్భుతంగా ఆరంభించి, నాట్యమాడుతోనే మరి పోయారా, అంత అంజలీదేవి కథే అయిపోతే ఇంకోలా ఎందుకారంభించలేదో అక్కరా



సంగీత రాజేశ్వరరావు

ప్రశ్నలు తోస్తాయి. ఎంత కోయపిల్ల వేషం వేసినా, అంత గాఢంగా ప్రేమించి వరించిన వాడు కన్న భార్య పోలికలు కొంచెం ఆమెలో చూడలేకపోయాడా. ఇన్ని మార్లు ఎంతమాత్రం కలుసుకున్నా ఆమె ఎవరో గుర్తుపట్టలేదా అనే సందేహాలు తోస్తాయి. కాని కథలోని అతని లోపాలను ఒప్పుకోవలసి వస్తుంది...

ఇంతకీ రాణీ రత్నప్రభ ఇంత అవస్థపడి సాధించిందేమిటి — భర్త కోటిన పతిక్... భర్తనా?... కాదు. ఆమె భర్త కారణం పెట్టలేదు. మహామంత్రి స్త్రీలోలుడై ఇంత పన్నాగం చేశాడు. ఆ సంగతి తెలిసి అతని సంహరించారు. అంతేనా కథ? అంతకంటే ఏమీ లేదు. ఆ మాట మాటకు, [illegible]



ఓంకార్ చిత్రవారి 'షరాబీ'లో దేవానంద్, మధుబాల

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ



ప్రజాస్వామ్యం 'లోగుట్టు' ఎవరికెరుక?

వడ్డించేవాడు మనవాడయితే... బంతి చివర కూర్చున్నా ఫరవాలేదు.

మన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో పైనున్నవాడు మనవాడయితే పెత్తనం మనదే అనే పరిస్థితి వచ్చి చిరకాలమైంది. సిఫార్సులు సంపాదిస్తే రానిది లేదు ప్రజాస్వామ్యంలో!

'సిఫార్సుల'తో ప్రజాస్వామ్యం 'ఫార్సు'గా తయారవుతున్నది.

ఒక కథ

మొన్న మే 10-న జరిగిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ న్యూయార్కుకు తొలిసారిగా విమానం నడపడానికి నిర్ణయించింది. అందుకు ముందుగా లాంఛనంగా ఒక విమానం న్యూయార్కుకు పంపడం ద్వారా ప్రారంభోత్సవం చేయదలచింది. తొలిసారిగా వెళ్ళే ఆ విమానంలో కొందరు ప్రముఖులను తీసుకు వెళ్లాలని ఎయిర్ ఇండియా సంస్థ నిశ్చయించింది. దీంతో నానా గందరగోళం అయిపోయింది. సంస్థ చైర్మన్ శ్రీ జె. ఆర్. డి. టాటా జోక్యం చేసుకోవడంతో, పిలవని పేరంటంగా 'హేం' అంటే 'హేం' అని విమానం ఎక్కడానికి తయారయిన ప్రముఖులందరి ఆశలూ నిరాశ యినాయి. అసలు ఈ లాంఛన ప్రయాణమే రద్దు చేయాలన్నారు శ్రీ టాటా. పైలట్ల సమ్మెతో ఇదివరకే చాలా నష్టపోవడం అయిందని. ఈ లాంఛనాల వెనక పెట్టుకో దల్చుకో లేదని శ్రీ టాటా వెల్లడించారు.

దీంతో కొంత రగడ తగ్గిపోయింది. అయితే లాంఛనం పూర్తిగా ఆగలేదు. ప్రారంభోత్సవ ప్రయాణం ఏర్పాటు చేశారు. అతిథి కార ప్రతినిధిగా శ్రీమతి ఇందిరా గాంధిని ఆహ్వానించారు. కేంద్ర మంత్రి శ్రీ రాజ బహదూర్ ను అతిథి కార ప్రతినిధిగాను. మరికొందరు ముఖ్యులయిన పెద్దలను ఆహ్వానించారు. వీరు కాక 'ముఖ్యులు' అని చెప్పబడే మరో కొందరిని తోటి విమానంలో పంపాలని ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థకు ఒత్తిడి కూడా వచ్చింది. అందులో స్థానిక సంతతి నృత్య లోకరిద్దర్లు శ్రీమతి పేష్ కరీ ఒకరు. ఈమె వయస్సు 45 వివిధ వ్యవహారాలలో పాల్గొంటూ కార్యదర్శి వార్య శ్రీమతి సబీహా సాదత్ అలీఖాన్ మరొకరు. వీరు గాక కుమారి అనితా కౌర్ పాలీవాల్, కుమారి అనే టాగోర్ దావీ అనే కన్యలు కూడా యిద్దరు 'ముఖ్యులు' గా పేర్కొనబడుతున్నారు.

న్యూఢిల్లీ వర్తమానాలనుబట్టి శ్రీమతి ప్రేమ్ కౌరీ కుమార్తెను శ్రీ వి. కె. మిశ్రా కుమారునికి యిచ్చి వివాహం చేసుకున్నారట. శ్రీ మిశ్రా ఆర్థిక వ్యవహారాల కమిషనర్ జనరల్! అందుకని ప్రేమ్ కౌరీ చాలా ముఖ్యురాలు!!

మరో రెండు కథలు

ఈ కథ యిలా వుండగా మరో రెండు కథలు కూడా వినబడుతున్నాయి. రెండు కథా నాయకులలో ఒకరు వాణిజ్య వ్యవహారాల శాఖలో ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర! రెండవవారు ఢిల్లీ మేయరు శ్రీ శ్యామ్ నాథ్.

శ్రీ సతీశ్ చంద్ర ఇండియా ఖర్చుమీద ప్రపంచ యాత్ర సాగిస్తున్నారు. శ్రీ ఎస్. కె. పాటిల్ ఆయనను పంపమని కేబుల్ పంపారట. ఇద్దరూ కలిసి ప్రపంచ దేశాలు చుట్టివస్తున్నారు. ఇందులో ఒక చిత్రం ఉంది. ఇలా శ్రీ పాటిల్ కేబుల్ పంపుతారని ఆయన ఢిల్లీ విడచిపోకముందే పార్లమెంటు లాబీలలో చెప్పుకున్నారు.

ఇక శ్రీ శ్యామ్ నాథ్ గారి కథ! నలుగురూ చెప్పుకున్నా విన్నా ఒకటే వినోదం. అంతర్జాతీయ మేయర్ల మహాసభలో శ్రీ శ్యామ్ నాథ్ కు వాషింగ్టన్ నగరపు తాళం చెవులు ఇచ్చి సత్కరించనున్నారని కోసం. ఈ విషయం పత్రికలన్నీ ప్రకటించాయి. లెక్క ప్రకారం శ్రీ శ్యామ్ నాథ్ మే 21-న లండన్ లో బయలుదేరి ఇండియాకు వచ్చారాలి. కాని యూరోప్ పర్యటన చేయడానికి గాను ఆయన స్నేహితులు కొన్ని ఏర్పాట్లు చేసున్నారట! ప్రభుత్వం ఈ యాత్రకు కావలసిన విదేశీ ద్రవ్యం యివ్వ నిరాకరించింది.

ఆత్మకథ

ఈ సందర్భంలోనే ఆత్మకథ కొంత వినిపించక తప్పడం లేదు. గత అక్టోబర్ లో నాకు గుండెనొప్పి వచ్చింది. కొన్ని నెలలు విశ్రాంతిగా ఉండాలని డాక్టర్

సూచించారు. అయితే అమంగులు ఇప్పుడు దిగుమతి కావడంలేదనీ విదేశీ ద్రవ్య మార్పిడి చిక్కులు అడ్డువచ్చాయని తెలిసింది. అవి ఎక్కడా దొరకలేదు.

కాగా, గతవారం కళ్ళజబ్బులో బాధపడ్డాను. డాక్టర్ మర్ఫీ మందులు వ్రాసి యిచ్చారు. సరిగ్గా అంతకుముందటి-చిక్కులే అడ్డువచ్చాయి. ఆ మందులు దిగుమతి కావడంలేదు. విదేశీ ద్రవ్యమారకం లా 'మారకం' కావడం లేదనీ. ఏదో ఇక పందని వాగోడుతుంటే బిల పెట్టుకోవాలని కేను చూసాం లేదు. దిన్న బత్తె దేశంలో ఎందరు ఈ మందులతో చిక్కుపడి పోతున్నారో బాధలపాలవుతున్నారో తేలిగ్గా కనుక్కోవచ్చు.

ఒకవైపు ప్రాణావసరమైన మందులూ, మాకులూ దిగుమతి చేసుకోడానికి విదేశీ ద్రవ్యం అడ్డువస్తున్నదంటూ, మరోవైపు ముఖ్యాలు ... నాలకు, ... కూ, ఖుషీ ఖులాసాలకు ఎక్కడలేని విదేశీ ద్రవ్యమూ సిద్ధం చేసిపెట్టడం వింతలోగింత!

ఈ వింతనే ప్రజాస్వామ్యమంటారా మన అధికారులు పనూనతి. సామ్యంలేనిది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది?

మూడవ ప్రణాళికా కాలంలో ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించడానికి అనువయిన స్థలాలను పరిశీలించడానికిగాను నియమింపబడిన డా॥ కేన్ కమిటీ సమర్పించిన నివేదికలోని కొన్ని అంశాలు యిప్పుడు తెలియవచ్చాయి. డా॥ కేన్‌తో పాటు డా॥ కె. ఎల్. రామస్వామి, శ్రీ కస్తూరి రంగన్, శ్రీ వి. రామయ్యార్ అనేవారు ఈ కమిటీలో సభ్యులు.

ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించడానికి వలసిన ప్రాథమిక విషయాలు పరిశీలించి నివేదికలు తయారుచేయడం వీరి కర్తవ్యం.

విజయవాడ, కొత్తగూడెంలలో ఒకచోట ఈ ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు విషయం రాజస్థాన్, ఇటార్సి, గోరఖ్‌పూర్ లలో కూడా ఫ్యాక్టరీలు నిర్మాణాన్ని వీరు పరిశీలించారు.

మూడవ ప్రణాళికా కాలంలో ఏ రకం ఎరువులు ఎంతెంత ఎప్పుడెప్పుడు అవసరమో ఏయే ఎరువులు ఎక్కడెక్కడ తయారు చేయడానికి వీలో కూడా పరిశీలించి ఆ విషయాలు పరిశీలించవలసిందని వ్యవసాయ శాఖ నిర్ణయించింది.

అయితే కమిటీవారు చేయవలసిన ముఖ్యమైనపని మరొకటి వుంది.

అది ఈ కర్మాగారాల నిర్మాణానికయ్యే మొత్తం పెట్టుబడి, ఉత్పత్తి ఖర్చుల మొత్తం ఎంతవుతుందో నిర్ణయించి చెప్పడం! నాలుగేళ్ళ క్రితానికీ యిప్పటికీ ఖర్చులో చాలా తేడాలున్నాయి. వెనకటి కమిటీ ఒక ప్రాంతంలో ఫ్యాక్టరీ స్థాపించవచ్చునని సూచించింది. అప్పటికీ యిప్పటికీ పరిస్థితులు మారాయి. ఆ సూచన యిప్పుడు అనుసరించడం కష్టం కావచ్చు. ★


మీ సుందర మూర్తి
ఆకర్షణీయంగా
వుంటే
కన్నుల కింపైన వశీకర దృష్టియే!
LUX

జ్యోతిషము చెప్పుటకు నిశితమైన బుద్ధి, ప్రపంచ జ్ఞానము అవసరము

జ్యోతిశ్శాస్త్రమనిపలువురి అభిప్రాయం

లోకము భిన్నరుచి. జ్యోతిష్యము "పట్టి అబద్ధాల పుట్ట" అని, "పరప్రతారణ" మని, వాదించు సర్వజ్ఞమ్మన్యు లుండిరని, వారికొక్క నమస్కారమే మన ప్రత్యుత్తరము.

ఏ శాస్త్ర విషయమునైనా విమర్శించుటకు దానిని సక్రమముగా అభ్యసించి పరిశోధించినవారే అర్హులు. తదితరులు అనర్హులు. ఎవరో, ఎప్పుడో, ఏ సందర్భములోనో, చెప్పిన మాటలలో కొన్ని ముక్కలను, చిలుక పలుకులవలె, పాఠము నొప్పగించి, విమర్శించితిమని సంతోషించు 'పరప్రత్యయనేయబుద్ధులు, తమకు తెలియని, తాము వ్యాసంగము చేయని శాస్త్రము అసత్యమని, నిరుపయోగమని, మూఢవిశ్వాసమని, ఇతరులకు ఉపదేశించుటకు పూనుకొనుట పరప్రతారణము మాత్రమే కాక, ఆత్మప్రతారణము [illegible] కాగలదని, పాపము, వారెరుగరు.

కొల్లపల్లి గోపాలకృష్ణమాచార్యులు,
హైదరాబాదు.

చిత్రమేమనగా, నవగ్రహములలో నొకడయి, గ్రహరాజయిన చంద్రుడే స్వయముగ తనమీద తానే విశ్వాసరాహిత్యమును ప్రకటించుకొనియున్నాడు. మరి ఈ చంద్రుడు జ్యోతిశ్శాస్త్రమును కూలంకషముగ నభ్యసించి, ధ్యానబలముచే, తన శక్తియందు నమ్మకము నశించి అట్లు ప్రకటించుకొనెనో, లేక ఏమియు తెలియకయే, తెలిసికొనుటకు ప్రయత్నమయినను లేకయే ఆ గా శాస్త్రమును తిరస్కరించు ఆంగ్ల సంపర్కదోష దూషితులకోవకు చెందినవాడగుటచే అట్లు ప్రకటించుకొనెనో తెలియదు. వ్యాసమంతయు 'ఆటో' అనే నిండియుండుటచే బహుశా రెండవ తరగతికి చెందినవారనియే తోచుచున్నది.

శ్రీ చంద్రగారు గ్రహములకు చలనము కలదని నమ్ముచున్నారు. కొంతవరకు సంతోషించవలసినది. వారెందుచేత నమ్ముచున్నారో పాశ్చాత్య శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు గనుక. కాని వేలకొలది సంవత్సరముల పూర్వము టెలిస్కోపువంటి అధునిక సాధనసంపత్తి లేకయే, మన పూర్వులు గ్రహములను, గ్రహముల చలనమును కేవలము దూరదృష్టివలననే గుర్తించి దానిని తెలియజెప్పియుండిరి. జ్యోతిషము వేదమునకొక యంగముగ నెంచిరి. లోకమాన్యుడు వ్రాసిన 'వేదాంగ జ్యోతిషము' అను గ్రంథమును చూడదగును. వశిష్ఠుడు మొదలయినవారు జ్యోతిషమును వృత్తిగ చేపట్టుకొనుట నిరసించి నిషేధించిరి గాని, శాస్త్రమును నిషేధించియుండలేదు.

జ్యోతిశ్శాస్త్రము మందబుద్ధులకును, కుటిలమనస్కులకును ఏర్పడియుండలేదు. ఫలిత జ్యోతిషమును చెప్పుటకు వాక్సిద్ధి కావలయును. పరిశుద్ధమయిన మనస్సు కావలయును. అవి రెండును లేక కేవలము ధనార్జనకొరకు జ్యోతిషమునొక వృత్తిగ పెట్టుకొనిన వారు చెప్పిన ఫలితములు తప్పినవని శాస్త్రమునే తిరస్కరించుట సాహసము. ఈ శాస్త్రమును గ్రంథరూపమున వెలిబుచ్చినవారు అతిలోక మేధావులగు వరాహమిహిరుడు, ఆర్యభటుడు, పరాశరుడు మొదలయినవారు. వారి నామములును, గ్రంథములును ఇప్పటికిని గౌరవింపబడుచున్నవి. జ్యోతిషము చెప్పుటకు సునిశితమయిన బుద్ధి, ప్రపంచజ్ఞానము కావలయును. ఒక గొప్పజ్యోతిశ్శాస్త్ర పారంగతుడగు గురువు పరీక్షార్థము తనశిష్యు నొకనిని ప్రభుసమ్ముఖమునకు గొనిపోయెనట. రాజు తన గుప్పిటిలో నొకముత్యమునుంచుకొని అదియేమో చెప్పుమని శిష్యుని ప్రశ్నించెనట. శాస్త్రమునుబట్టి అది మధ్యరంధ్రము గలిగిన వస్తువని శిష్యునికి తేలెను. కాని అతనికి ప్రపంచ జ్ఞానము శూన్యమగుటచే [illegible] రాజుగారిచేతిలో నున్నది తిరుగలి రాయి యని చెప్పెనట. ఎంతహాస్యాస్పదము! అట్టి మందబుద్ధులు, ప్రపంచజ్ఞానశూన్యులు జ్యోతిషము చెప్పబూనినచో హాస్యాస్పదముగ పరిణమించును.

గ్రహములు తమ సంచారమువలన, ఈ జగత్తు, జగత్తులోని జీవులు [illegible] క్రమమును సూచించును. బుద్ధిమంతులు, ఆ సూచనను అర్థము చేసికొని జోస్యము చెప్పవలసియుండును. అర్థము చేసికొనలేనివారు ప్రయత్నించినచో వ్యర్థమగును. గ్రహములు ఆ రీతిగ సూచించును? గ్రహములుకూడ మన భూమివంటి గోళములే. అందు సందేహము లేదు, కాని వానిలో గల శక్తి ఏమి? అణువు మొదలు బ్రహ్మాండము వరకు భగవంతుడు నిండియున్నాడని మన శాస్త్రములు చెప్పును. పాశ్చాత్యులిప్పుడే ఈ సత్యమును గ్రహించుచున్నారు. ఒక్క అణువులోనే అంత శక్తియున్నపుడు, విశ్వమంతటిలో నెంత శక్తియుండవలెను? ఆశక్తి యెవరిది? ప్రకృతిదా? పరమాత్మదా? ప్రకృతి కేవలము జడము. జడపదార్థమునకు శక్తియుండునా? అందుచే ఆశక్తి మరియొకరిదయి యుండవలెను. ఈ విషయమును పాశ్చాత్య తత్త్వవేత్తలిప్పుడిప్పుడే అంగీకరించుచున్నారు. 'ప్రకృతిలో పరమాత్మలో [illegible] శక్తి మానవమస్కారలేశము' అని శ్రీ వేంకట పార్వతీశ్వరులు వ్రాసినట్లు, ఎవరిదయిన నేమి, ఒక మహత్తరమయిన శక్తి ఈ విశ్వమునందు నిమిడియున్నది. ఆ శక్తియే గ్రహములలో కూడ వ్యక్తమగుచున్నది. ఆ శక్తియే మానవులలోకూడ స్వల్పముగ వ్యక్తమగుచున్నది. అంతయు ఆ శక్తియే, అందుచే ఏ గ్రహమయినను వ్యతిరేకముగ నున్నపుడు, మానవుడు తనలోని శక్తిని అనగా మనస్సును ఆ గ్రహములోని శక్తిమీద కేంద్రీకరించినచో ఆ గ్రహమును ప్రసన్నము చేసికొనవచ్చునని పెద్దలు చెప్పుదురు. శాంతి, జపము అనునవియే, శ్రీమద్రామాయణాంతర్గతమయిన ఆదిత్య హృదయమును చూడుడు. మంత్ర శాస్త్రమును పఠింపుడు. అపుడు తెలియును. ఈ విషయమును గురించి వ్రాయబూనినచో నొక పెద్ద గ్రంథమగును.

'ఆదిత్యానామహం విష్ణు
ర్జ్యోతిషాం రవి రంశుమాన్ |
మరీచిర్మరుతామస్మి
నక్షత్రాణామహం శశీ
గీత: 10-21.

వారీ గ్రంథము [illegible]. ఇది [illegible] కాలములో, కొన్ని [illegible]

★ జ్యోతిషం శాస్త్రమే ★

ఉన్నవి. తమిళ గ్రంథములు ప్రాచీన తమిళములో వ్రాయబడినవి కానివి ఎవరు, ఎప్పుడు, ఎక్కడ వ్రాసిపెట్టిరో తెలియదు. అవి రెండువిధములుగనున్నవి. నాడీగ్రంథములు, రేఖాశాస్త్రము. జాతకచక్ర మున్నవారికి నాడీగ్రంథమునుండి చెప్పబడును. లేని వారికి చేతిలోని ఒకానొక రేఖనుబట్టి రేఖాశాస్త్రమునుండి చెప్పబడును. ఇందు కొన్ని తంజావూర్ సరస్వతీ మహల్ నుండి సంగ్రహింపబడి ఆధార్యముగ ఉపయోగింపబడుచున్నవి. వానిని చదివి చెప్పువారు పండితులు కారు. మాటల అర్థము తెలియక 'విశాఖ తిల్ పొంగు' అనువానికి చెప్పినట్టే తప్పు అర్థములను చెప్పవచ్చును. నాడీగ్రంథములు పద్యరూపమున వ్రాయబడినవి. అందున్నవి సరిపెట్టుకొనుటకు బాధపడవలసి వచ్చుటచే పేరుచెప్పునపుడు 'దశరథపుత్రుడు, లోకజనకుని మామ భర్త'అని త్రోసి తిరుగుడుగ వ్రాయుదురు. ఇపుడింతమాత్రము చెప్పగల వారికి నాడీగ్రంథము ఎపుడో వ్రాయబడినది. పుట్టినబిడ్డకు పేరుపెట్టుకొనుటకు కూడ తలిదండ్రులకు స్వాతంత్ర్యములేదని దీనివలన తేలుచున్నది కదా! నాడీగ్రంథములలో గతముమాత్రమే జరిగియుండును, అనాగతము జరుగదని చెప్పుటపొరపాటు. ఏలయన, నాడీగ్రంథములు వ్రాయునప్పటికి అంతయూ అనాగతమే. గతమనునది లేనే లేదు. కొన్ని వందలో, వేలో సంవత్సరముల పిమ్మట పుట్టినవారి జాతకములు వానిలో వ్రాసిపెట్టబడినవి. నాడీగ్రంథములు దివ్యదృష్టివలనగాక, గణితాధారముగ చేసికొని వ్రాయబడినవేనని తత్వశాస్త్రవేత్తయగు శ్రీ ఆర్. నాగరాజారావుగారు 'అస్ట్రాలాజికల్ మేగజైను'లో కారణోదాహరణ సహితముగ నిరూపించియున్నారు. వ్రాసిన వారు మానవులే గనుక గణితములో తప్పు రావచ్చును. దాని అర్థము చెప్పువారు తప్పుగ అనువదించి చెప్పవచ్చును. అందుచే శాస్త్రమే తప్పని నిరసించుట తగునా? జాతకములలో, అమృతముగ ప్రతివిషయము జరిగినవికలవు. పూర్తిగ తప్పిపోయినవియూ కలవు. శ్రీ వివేకానందస్వాముల వారి జాతకము కౌమారనాడిలో అద్భుతముగ వ్రాయబడియున్నది.

నేటి భౌతికశాస్త్రజ్ఞులు తెలిసికొనగలిగిన దానికంటె సృష్టిరహస్యము లెన్నియో రెట్లు అధికముగనున్నవి. ఈకాలపు విజ్ఞానము పసిపాపవంటిది. 'సర్వమున్ దెలిసెనటంచు గర్వితమతిన్' విహరించును. శ్రీ చంద్రం గారు బాగుగ పరిశోధనచేసి, తమజ్ఞానమును లోకకల్యాణముకొరకు వినియోగింతురని యాశించుచున్నాను. ★

కలగర నాగభూషణ చౌదరి

ఇప్పుడు జ్యోతిషం శాస్త్రం కాదని మొండిగా వాదించే వారిలో మొదటివారు "చంద్రం" గారు. రెండవవారు "నక్షత్రకుడు" గారట. (ఈ రెండవ యతను "విశ్వామిత్రుడు పంపగా హరిశ్చంద్రుణ్ణి వెంటాడి బాధించిన నక్షత్రకుడు" కాదనుకుంటాను) 'చంద్రుడు' "నక్షత్రకుడు" అనే ఈ పేర్లు వినోద తమాషాగా ఉంది. ఈ రెండు పేర్లు జ్యోతిషశాస్త్రానికి సంబంధించినవే.

ఇక జ్యోతిషశాస్త్రము కాదని కొంతమంది వాదించుటకు కారణమేమిటో. జ్యోతిషము శాస్త్రమెట్లగునో వివరింతును.

జాతకములోని ఫలములను చెప్పవలెనన్న, అనేకాంశములను విమర్శించి చెప్పవలెను. ఎట్లనగా—(1) రాశిచక్రము. ఇది గ్రహము లేయే రాశియందున్నవో, తెలుపును, (2) అంశచక్రము. ఇది ఆయారాశుల యందలి గ్రహముల బలాబలములను తెలుపును. ఎట్లన—రాశిచక్రమున గ్రహము ఉచ్చస్థానమున నున్నను అంశయందు నీచయందున్నయెడల ఆ గ్రహము బలములేనిదగును. అట్లే, రాశిచక్రమున నీచయందున్నను అంశమున ఉచ్చయందున్నయెడల మంచి ఫలమునే యిచ్చును. (3) ఆరూఢచక్రము. ఇదికూడ అంశచక్రము మాదిరేని ఆయా గ్రహముల బలమును చూపును. ఉదా॥ రాశిచక్రమున రాహుగ్రహము వ్యయమున నున్నయెడల "వ్యయే రాహుర్భోగకరో భవేత్" అను వచనముచే ఆ రాహువు మారకయోగములను గూడ చేయవలసినవాడే యగును. కాని ఆ రాహువే ఆరూఢచక్రమున ఉపచయమందున్నయెడల వైదొలగిపోయి మంచియోగము చేయును.

(4) ద్రేక్కాణచక్రము. దీనిని ప్రస్తుతము కొన్నర్లు వాడుటలేదు. శాస్త్రమున మాత్రమే చెప్పబడినది.

(5) భావచక్రము. ఇందువలన ఆయా గ్రహముల సరియైనస్థితిని, బలమును, తెలిసికొనుటకు వీలుండును.

(6) గోచారము. గోచారము బలమును కూడ చూడకుండ, ఒక్క జాతకమును మాత్రమే చూచి ఫలమును చెప్పినచో సరియైన ఫలము చెప్పవలనుపడదు.

(7) అష్టకవర్గము. ఇందువల్ల బిందువుల అధిక్య న్యూనతలవలన ఆయా గ్రహముల బలాబలములు తెలియును.

(8) త్రింశాంశలు (9) షష్ట్యంశలు, ఈ మొదలైన భావాంశములను విమర్శించి గ్రహములయొక్క బలాబలములను తెలిసికొని, ఎవ్వరయిన హృదయముతో, జాతకుని క్షేమమును కోరినవాడై లెక్కలను సరిగా చేసి, ఫలములను చెప్పినయెడల జ్యోతిష ఫలము లెంతమాత్రము తప్పిపోవు. అట్లుగాక పైవాటిలో ఏ రెండు, మూడో, మాత్రమే చూచి ఫలములను చెప్పినయెడల ఏల తప్పిపోవు? అట్లు తప్పిపోవుట జ్యోతిషిని తప్పేగాని, జ్యోతిషము శాస్త్రము కాకపోవుట చేత కాదు.

ఎస్. వెంకటాచలశాస్త్రి, మద్రాసు.

భారత ప్రాచీన సంస్కృతి వెలలేనిది. మన ప్రాచీనుల కృషి అజ్ఞానులని గాంచి పైకెత్తుకు తే ఈ విషయమును సమర్థించుచున్నారు. భూగోళ విషయములే గాక ఖగోళ సంబంధమైన విషయ నిరూపణలో కూడ అనన్య సామాన్యమైన కృషి యొనర్చి కృతకృత్యులైరి వారు. నక్షత్రములు గ్రహములు వాటి పరిభ్రమణములు, ప్రభావములూ, భూగోళముపై నెట్లు ప్రసరించుచున్నవో, కనుగొనిరి. గ్రహనక్షత్ర ప్రభావము వానికి భూమిపైగల దృష్టిగమనములు ఆధారముగా జ్యోతిశ్శాస్త్రము వెలసినది.

ఒక్కొక్క నక్షత్రమును నాల్గు భాగములుగా (పాదములు) విభజించిరి. 27 నక్షత్రములకును 108 పాదములు లేనవి. 9 పాదములొక రాశి (సమూహము) గా మేషాది ద్వాదశరాశులైనవి. రింతుమార చక్రమందలి ద్వాదశ రాశులను కాలపురుషుని ద్వాదశాంగములుగా నిర్ణయించిరి. ఆ రాశిమండలి నక్షత్రరూపములు, రాశుల రూపములు దూరదర్శిని యంత్రసహాయము లేకనే తమ మానసిక శక్తుల చే కనుగొనిరి. రాశ్యధిపతులు వారి క్రూరసౌమ్యతలు, ఉచ్చనీచములు, వర్ణములు, అధిదేవతలు, దిక్కుల యాధిక్యము. పాపశుభత్వములు, లింగభేదములు, స్వరూపములు, మానవ శరీర భాగాధిపత్యము, దృష్టి, మిత్రశత్రుత్వములు, తాత్కాలిక మిత్రశత్రుత్వములు, దశాంతర్దశా నిర్ణయములు. కేంద్రకోణ వివరణములు, సామాన్య విశేష దృష్టులు వాని ఫలితములు నిర్ణయ మొనరించిరి.

జ్యోతిశ్శాస్త్రమును గ్రహచారము, గోచారముగా విభజింపవచ్చును. గ్రహచారమనగా జన్మలగ్నము అప్పటి గ్రహకూటము, ఆ గ్రహముల బలాబలములు ఆధారముగా భూతభవిష్యద్వర్తమానములను నిర్ణయించు జాతకభాగము. ప్రశ్నభాగము,

(55-వ పేజీ చూడండి)



జీవన గంగ

పురాణం సూర్యప్రకాశరావు

16

కేలండరు వైపు చూస్తూ మధుసూదనం "ఇవ్వాళ్టికి అమ్మాయి వెళ్ళి సరిగ్గా సంవత్సరం అయింది" అన్నాడు భారంతో.

"అవును సంవత్సరం అయింది. ఒక్కసారయినా వెళ్ళి చూసి రాలేకపోయాను" అంది సుభద్రమ్మ పిల్లవాడికి చొక్కా తొడుగుతూను.

"నీ సలహా బాగానే వుంది. ఒక్క రోజు సెలవు కోరటం గగనంగా ఉంటోంది."

"ఏం ఉద్యోగాలో ఏం సంసారాలో. కొన్నాళ్ళుపోతే పిల్లలు మిమ్మల్ని మర్చిపోయేట్టున్నారు. ఉదయం వాళ్ళు లేచేసరికి మీరు వెళ్ళిపోతారు. మీరు భోజనానికి వచ్చే వేళకు వాళ్ళు బళ్ళో వుంటారు. రాత్రి వాళ్ళు నిద్రపోయిన తర్వాత మీరు ఇంటికి వస్తారు. ఇలా ఉద్యోగాలు చేస్తే ఆరోగ్యం పాడయిపోదూ?"

మధుసూదనం నవ్వుకుని "ఒకప్పుడు మనం మహాబలంగా ఉండేవాళ్ళమా?" అన్నాడు.

"పాపం పరంధామయ్యగారి పరిస్థితి చూడండి. అరవై ఏళ్ళవారు. ఇంకా కుటుంబం కోసం తాపత్రయం తప్పలేదు. నిన్ననే ఆవిడ కూతురు పురుడు పొయ్యటానికి వూరు వెళ్ళారు."

"మరి భోజనం?"

"ఆయన వండుకుంటుంటే నే కలగజేసుకుని ఇవాళ వండిపెట్టాను, రేపట్నుంచి హోటల్నుంచి తెప్పించుకుంటారట" అంది సుభద్రమ్మ.

"ఆ పని ఇవ్వాళనించే చెయ్యవచ్చుగా?"

"ఆ ఖర్చు అలాంటిది కాదు. దగ్గర డబ్బుండద్దండీ. ఎక్కడో అరువు తెచ్చుకుని టిక్కెట్లు కొనుక్కుంటారు"

మధుసూదనం ఆఫీసు కాగితాల్లో మునిగిపోయాడు.

సుభద్రమ్మ కొంకిని అడ్డదిడ్డంగా పడివున్న బట్టలు సర్దుతూ "అత్తగారూ వాళ్ళు వెళ్ళి ఏడాదయిందన్నారు. ఈ ఏడాదిలో మీరు ఏపాటి నిల్వ చెయ్యగలిగారు?" అంది.

"అన్నీ తెలిసి ఏమీ తెలియనట్టు మాట్లాడతావు. నిన్ను చూస్తే అక్కడే కోపం వస్తుంది."

"అదేవిటండీ అలాగంటారు. నాకెలా తెలుస్తుంది? పెత్తనం నేను చెయ్యటం లేదుగా."

"కాకపోతే యేమంటారు? నేను ఉన్న అప్పులన్నీ సుషాగా తీరుస్తానని చెప్పలేదూ?"

"పోనీ కొద్దిగానైనా తీర్చారా?"

"ఆఁ! షావుకారీకొట్టు అరువు పూరిగా ఎత్తేస్తాను. బట్టలకొట్లలో కొద్దిగా ఉంది. ఇహపోతే చిల్లరబాకీలు కొద్ది కొద్దిగా వున్నాయి. ఇహపోతే ఉన్నదల్లా సుబ్బారావుగారి దగ్గర రెండందల పెద్దఅప్పు."

సుభద్రమ్మ ఆశ్చర్యంగా దవడలు నొక్కుకుంటూ దగ్గరగా వచ్చి "అయితే చాలావరకూ తీర్చేసారే" అంది.

'ఆయింఛుమించు, చాలావరకూ తీర్చేసాను."

"మీరు అసాధ్యులే."

పిల్లలు వరండాలో ఆడుకుంటున్నారు. చుట్టూ కాగితాలు పరుచుకుని మధుసూదనం ఆ పిల్లలు లోపలికి వచ్చి అల్లరి చెయ్యకుండా తలుపులు మూసి రాబోతూ గదిమధ్యని కూర్చుని జడ వేసుకుంటూన్న సుభద్రమ్మని చూసి చేతికయిన నీరా తలకి రాసుకుంటూ "నీకు కోపం ఎందుకురాదూ?" అన్నాడు.

"ఎందుకు?" అంది జానకమ్మ.

"నీకు తెలియదా?"

"ఓహో అదా. ఎందుకు కోపం?"

"అర్ధాంగి వనిపించావు."

ఆమె వెనకాలే వచ్చి ఆమె కంఠంలో ఓ గొలుసు అమరుస్తూ "నా తలలో ఈ ఆలోచన ఎప్పుడూ మెరుస్తూనే వుంది." అన్నాడు మధుసూదనం.

సుభద్రమ్మ సంతోషాతిశయంతో "ఏడిపించే నా దగ్గర నాటకం ఆడుతున్నారా?" అంది.

మధుసూదనం "ఇప్పుడు చెప్పు. నిర్వాకం చేసానా లేదా?"

పిల్లలు తలుపుతోసుకొంటూ లోపలికి వచ్చి 'నాన్నా పరంధామయ్య తాతగారు పిలుస్తున్నారు' అని చెప్పి రివ్వుమని దూసుకున్నారు.

పరంధామయ్యగారు పక్కవాటాలో అద్దెకుంటూన్న అరవై ఏళ్ళ ముసలాయన. ప్రస్తుతం తను, భార్య. పదిహేనేళ్ళ కుర్రవాడు ఇక్కడ వుంటున్నారు.

"రండి బాబూ. ఇన్నేళ్ళొచ్చాయా ఈ వయస్సులో తెగించి ప్రయాణం పుచ్చుకోవాలి వ్యాపారానికి. ముసలావిడ నిన్న వెళ్ళింది. ఇవాళల్లా ఏవీ తోచటం లేదంటే నమ్మండి. కుర్రవాడు వయసువాడంటే."

పరంధామయ్యగారు చుట్ట వెలిగించుకుంటూ ఎదురుగా వున్న కుర్చీ చూపించారు. మధుసూదనం అంతలో కూలబడి "దూరం అయితే అభిమానాలు అలాగే వుంటాయిలెండి" అన్నాడు.

"ఈ వయసులో ప్రవాసించటం చాలా తెలివైన పనంటాను."

"ఎందుకో శెలవీయండి."

"బాదరబందీ అనేది ఉండదు. ఆతర్వాత మరో సగం వయసుకు యువకులు ఎప్పుడూ మనకాళ్ళదగ్గర పడివుంటారు. ఆస్తే ఓపిక ఉండాలిగాని తిండికి కొరవవుండదు"

"మరి పెళ్ళాం బిడ్డలు?"

"ఆఁ! రాత్రిపూట ఎవరికంటాబడకుండా చేరుకుంటే సరిపోతుంది. రోజుకి రూపాయి తక్కువరాదు. అది ఇంట్లో ఇస్తే పెళ్ళాలకి తిండికి సరిపోతుంది."

మధుసూదనమే కాకుండా ఈ మాటలు వింటూన్న మరో వ్యక్తికూడా నవ్వటంతో పరంధామయ్యగారు "ఏమిటీ సుభద్రమ్మా! నువ్వూ వింటున్నావా తల్లీ. ఎలా ఉంది నా ఆలోచన?"

"దివ్యంగా ఉంది. కాని తెలుస్తే ప్రమాదం."

"అమ్మబాబోయ్! అయితే అలాంటి వాటి జోలికి పోను. అమ్మాయ్ ఇలాంటి సంఘటనలు ఎక్కడన్నా జరిగాయా?"

"మా వూళ్ళో అంతే అయింది. వయసులో ఉన్నవాడే సన్యాసం పుచ్చుకుని

జీవనగంగ

రాత్రిళ్ళు చాటుగా కొంతకి చేరుతూంటే వాడు. ఊళ్ళో భక్తిపరులకి ఈ రహస్యం తెలిసింది. సందులో పెట్టి వీపుసాపుచేసారు" అన్నాడు మధుసూదనం.

"ఓహో అదా! అయినా పాపం ఆ ముండావాడు సొంత కొంపకేగా పోయింది. ఇంకెవరి కొంపలోనూ దూరలేదుగా. జనానికి అదేం పోయేకాలం. అతగాణ్ణి పట్టుకుని అలా దండపూజ చేస్తారా?"

"ఆయనరాకవల్ల, స్పర్శవల్ల తమ పాపాలన్నీ క్షాళనం అయిపోయాయని వాళ్ళనుకుంటుంటే ఈయన ఇలాంటి వ్యామోహాలు పోలేదనీ తెలుస్తే ఉన్న పాపాలు పోలేను సరికదా కొత్తపాపం చుట్టుకుందని వాళ్ళబాధ."

"బాగుంది. పాపం ఆయన ఊరువిడిచి పారిపోయి వుంటాడనుకుంటాను."

క్షణం పోయింతర్వాత ఆయనే "ఇవాళ సుభద్రమ్మచేతి వంట రుచిచూస్తాం. అమృతంలాగ ఉందంటే నమ్మండి."

"మీ రలాగంటే మీ అబ్బాయి మామ్మగారు రాగానే చెబుతాడు. ఆవిడకు కోపం వస్తుంది. ఆవిడకంటే నేను బాగా చెయ్యగలనా ఏవిటి?" అంది సుభద్రమ్మ.

"ఒరే అబ్బాయ్! అక్కాయి మాటలు విన్నావుగా అమ్మతో చెప్పవు కొంపతీసి" అక్కుర్రాడు గోడవార కూర్చుని చదువుకుంటున్నాడు. ఈ తండ్రి మాటలకు నవ్వాడు.

"అతను చెప్పకపోతే నే చెబుతా" అంది సుభద్రమ్మ.

"రేపట్నుంచి కోటలు మనకు తప్పవు. కొత్త అప్పడప్పుడు ఏదైనా వచ్చినప్పుడు చేసి పెడుతూండమ్మా. పనులు నే తెచ్చుకుంటూ. క్రమం అనుకోకుండా కొత్త దయచెయ్య."

"అయ్యో! దానికేముంది. అలాగేలెండి"

"సరే అసలు విషయంలోకి వద్దాం. నేను ఒక ముఖ్యవిషయం అడగబోతున్నాను. కాస్త సావధానంగా వినండి. మీ తమ్ముడొకతను విశాఖలో మీ బావగారి దగ్గర ఉంటున్నాడు కదూ!"

మధుసూదనం అవునన్నట్టుగా తల వూపాడు.

"ఉద్యోగం?"

"సింధియాలో మెకానిక్‌గా వుంటున్నాడు."

"మరోలా అనుకోకండి. జీతం ఎంతొస్తుంది?"

"ఒక పచ్చనోటు."

"ఉద్యోగం పర్మనెంటేనా?"

"అసలు విషయం ఏదో తేల్చరాదూ పర్మనెంటే. పెళ్ళి కెదిగిన పిల్లలున్నారా".

"అదేలెండి. చెబుతాగా, అతనికి పెళ్ళి చెయ్యాలనుకుంటున్నారా?"

సుభద్రమ్మ ఫక్కుమని నవ్వేసింది. మధుసూదనం నవ్వు ఆపుకుంటూ "నేను బాధ్యత వహించి చెయ్యాలిసిందల్లా రాధమ్మపెళ్ళి ఒకటే. అతని వివాహం అతని ఇష్టం" అన్నాడు.

వరంధామయ్యగారు వెనక్కి తిరిగి "నేను హాస్యానికి అడగటంలేదమ్మాయ్! ఒచ్చిన చిక్కు నేను హాస్యానికన్నా, మామూలుగా అన్నా వినేవాళ్లు ఒకలాగే తీసుకుని నవ్వుతుంటారు. నువ్వు నవ్వితే ఇక్కడ వ్యవహారంలో పట్టుపోతుంది" అన్నారు.

"పోనీలెండి. నేను వెళ్ళిపోతాను" అని సుభద్రమ్మ వెనక్కి తిరగబోతుంటే "అచ్చే ఊరికే అన్నానమ్మా. వరుడి వదినగారిని నువ్వులేకుండా పెళ్ళిమాటలు ఎలా సాగుతాయి. నువ్వు కదలటానికి వీల్లేదు." అంటూ వారించారు.

సుభద్రమ్మ గుమ్మంవార కూర్చుంది. ఆమె చెవులు ఈ సంభాషణ వింటున్నా ఆమె చేతిలో అల్లిక సూదులు గబగబా అల్లుతూనే వున్నాయి.

"ఇంతకి వధువు ఎవరో చెప్పారు కాదు" అన్నాడు మధుసూదనం పిల్లవాణ్ణి ఒళ్లో కూర్చోబెట్టుకుంటూను.

"ఏదీ అసలు విషయం తెలుస్తేగా!"

"మీ విషయం రహస్యంగా ఉంచి మా గుట్టంతా లాగా లనుకుంటున్నారా?" అంది సుభద్రమ్మ.

"అవును చెప్పండి." అన్నాడు మధుసూదనం.

"ఎవరో కాదు. స్వయంగా నా మనమరాలు. పిల్ల అందంగా ఉంటుంది. చదీహా చేస్కుంటాయి."

"రాసి కనుక్కుంటాను"

"ఏమని రాస్తారు? పెళ్ళి చేసుకుంటావా లేదా అనా? అలా కాదు. ఒక సంబంధం చూశాను. చేసుకోవాలి అని రాయండి, మా వాళ్ళు కూడా విశాఖలోనే ఉన్నారు."

"వాడి పెళ్ళి విషయంలో నేను జోక్యం చేసుకోను సుమండీ, వివరాలన్నీ రాస్తాను. అభిప్రాయం తెలుపమంటాను. అంతే."

"కట్నం బాగానే ఇస్తారయ్యా బాబూ. ముసలివాణ్ణి నన్ను బాధపెట్టకు. మనసులో వున్నదేదో పైకి చెప్పండి. ఫర్వాలేదు" వరంధామయ్యగారు పూర్తిగా కాలిపోయిన చుట్టని విసిరి పారేస్తూ అన్నారు.

"నా మనసులో మీ రనుకునే పేచీ వుండదు. అసలు కారణం చెప్పనే చెప్పాను,



అతను మా కొత్త వర్ణీలో ఉన్నాడు. వారి ఉద్దేశాలేమిటో తెలుసుకోకుండా మనం తొందరపడటం ఎలా?"

"ఇదిగో మీరలా తప్పించుకుంటే లాభం లేదు. మీ మాటలు ఎవరూ నమ్మలేరు." మధుసూదనం వైపు తిరిగి "ఏమయ్యా నువ్వు నమ్ముతావా?" అన్నారు పరంధామయ్య గారు.

"నేను నమ్మను."

తాతగారు ఇంచుమించు కుర్చీలోంచి లేచినంత పనిచేసి హడావుడిగా నవ్వుతూ "శెభాష్! మంచి మాటన్నావు. ఇప్పుడు చెప్పవయ్యా అల్లుడా. ఏమంటావు?" అంటూ కుర్చీలో గొంతుకూర్చున్నారు.

"ఇది మరీ బాగుంది. మీ రిద్దరూ కలిసి నా మీద దాడిచేస్తే ఎలా?"

"ఈ అబద్ధాల ముసుగులో ఏం బాధలు పడుతున్నావో తల్లీ" అన్నారు స్వరం దీనంగా మార్చి.

మధుసూదనం విషయం మారుస్తూ "అది సరేగాని అద్దె బాపతు మీరింకా అయిదు రూపాయలు ఇవ్వాలి. జ్ఞాపకం వుందా?" అన్నాడు.

"ఇంకో ఇరవై రూపాయలు అప్పియ్యండి. అదీ ఇదీ కలిపి ఒక మారే ఇచ్చేస్తాను."

"అపాటి అర్థబలం ఉంటే అసలు ఆ ఊసే ఎత్తేవాణ్ణి కానుగా."

పరంధామయ్య గారు జేబులోంచి అయిదు రూపాయల నోటుతీసి మధుసూదనానికిస్తూ "స్నేహం చేస్తే మీలాంటి వాళ్ళతో చేయ్యాలి. డబ్బు దగ్గర మొహమాటం వుంచుకోడదండీ. మీరు డబ్బు దగ్గర ఆ మాత్రం ఖచ్చితం చూపిస్తారా లేదా అని పరీక్షిద్దామనే ఇన్నాళ్లు ఇవ్వకుండా ఆపాను."

"ఓస్! కోస్తున్నారే" అని ఆ డబ్బు అందుకున్నాడు మధుసూదనం.

"సరిగాని అలా పోదాం పదండి. కాస్త తిరిగి వద్దాం." అంటూ పరంధామయ్య గారు లేచి నిలబడ్డారు. ఆయన మధుసూదనం వైపు తిరిగి "అమ్మాయ్ ఇల్లు కొంచెం జాగ్రత్తగా చూస్తూ ఉండండి. ఇప్పుడే వచ్చేస్తాం. ఒరేయ్ అబ్బాయ్! నువ్వు కబుర్లు వినటం కాదు చదువుకోవాలి" అన్నారు, కుర్చీ మీద కండువా భుజంమీద వేసుకుంటూను.

వీధిలో నడుస్తూ "డబ్బు లేనిదే మనం ఒక్క పని చెయ్యలేం అనుకో. అంతేకాదు. మనిషికి గౌరవం" అన్నారు పరంధామయ్య గారు. ఈ మాటల్లో కొత్తదనమేమీ లేకపోయినా ఆయన చెప్పబోయే ఒక పెద్దవిషయానికి ఇది తొలి మెట్టు అని మధుసూదనం గ్రహించి "కాదు మరి. అందుకే డబ్బుతోనే వుంది ప్రపంచం అన్నారు పెద్దలు" అన్నాడు.

"కాబట్టి మనం డబ్బు సంపాదించాలి" అన్నారు దృఢమైన స్వరంతో పరంధామయ్య గారు.

జీవనగంగ

"తప్పకుండాను. అయితే ఎలా?"

"సంపాదించటం చాలా తేలిక. అయితే బుద్ధి ఉండాలి"

మధుసూదనం ఆశ్చర్యంగా ఆతృతగా ఆయనముఖంలోకి చూశాడు.

"కష్టపడి సంపాదించటంకల్ల. ఆమాట ఉత్తిది. చదరంగం ఆడేటట్టు ఎత్తులు వేస్తే కటికని కలిసిరావాలి. అంతేగాని పిడాంతాలు చెప్పుకుంటే లాభంలేదు."— ఆయనరోడ్డు కిరువైపులా ఉన్న ఎత్తయిన మేడల్ని వేలెత్తి చూపిస్తూ "వీళ్ళంతా లక్షాధికారులు ఎలా అయ్యారనుకుంటున్నావు. కష్టపడే సంపాదించారా? మోసం చేసి సంపాదించారు. కొంపలుకూల్చి సంపాదించారు. అయితే ఏం యివాళ వాళ్ళు రాజులు. వాళ్ళు తల్చుకుంటే దేశం పరిస్థితే మారిపోతుంది. ఇలాంటివాళ్ళని మోసం చేసేందుకు మనం సిద్ధపడాలి. వీళ్ళలో కొన్ని బలహీనతలు వుంటాయి. అవి పట్టుకుని వీళ్ళదగ్గర వేలు గుంజవచ్చు."

పరంధామయ్యగారి మనసులో ఉన్న తెలివితో మధుసూదనానికి ఇప్పుడు బాగా అర్థం అయింది

"ఇప్పుడిలాంటి అవకాశాలు ఏమయినా ఉన్నాయా?" అన్నాడు మధుసూదనం కవ్వించే ధోరణిలో అమాయకత్వం నటిస్తూను.

"అవకాశాలు ఎప్పుడూ ఉంటాయి." పరంధామయ్యగారు గొంతు తగ్గించి "ఇప్పుడు మనం ఒకచోటుకు వెళుతున్నాం. అక్కడనీకన్నీ అర్థం అవుతాయి. నిన్న నే ఒక పాచికవేశాం. బహుశ, ఒక పక్షం రోజుల్లో మన చేతికింద ఒక అయిదువందల రూపాయిలు రావచ్చు. ఇది చిన్న వ్యవహారం అంతే. ఇంకో పథకాలు చాలా వున్నాయి. అవి అనుకున్నట్లు జరిగితే మనం లక్షాధికారులం కామా."

వీధులన్నీ కోలాహలంగా ఉన్నాయి. హోటల్ కిటికీల్లోంచి జనంటు బయటికి చూస్తున్నారు, కార్లల్లో రొడ్లుల్లోని పిల్లలు వెనకకి చూసేటట్టుగా చూస్తున్నారు. ఆ సంకుచితమైన ప్రపంచాన్నుంచి తొక్కుడు బయటపడి స్వేచ్ఛగా వెలికొచ్చి పడాలని వాళ్ళకి ఉంటుంది.

"ఆరోగ్యం మహాభాగ్యం" అని ఎప్పుడూ అనుకుంటూంటాను" అన్నాడు మధుసూదనం. "ఆ కిటికీలే లేకపోతే వాళ్ళేమయిపోతారు? వాళ్ళ హృదయాలు కుళ్ళిపోవూ?"

'పరంధామయ్యగారు అర్థంకాక అవునవును అన్నారు.

'అని తీ-పోతే మేడమీదట్లు. డాక్టరు గారి బూట్ల చప్పుడు. ఆయన చేతిలో రూలరూ. బాధపడే ముఖాలూ. నవ్వుతూనే శాశ్వతంగా నిద్రపోయే ముఖాలూ. దిగులుగా ఖాళీఅయిన బెడ్లు ఆక్రమించుకునే ముఖాలు. ఒకళ్ళమీద ఒకళ్ళకి కొంగతో కూడిన విపరీతమైన ప్రేమానుబంధాలూ విడిపోని కొన్ని మనోవికారాలు కలిగించే అవతలి ప్రపంచాన్ని చూపించే ఈ కిటికీలు స్పెషల్ గదుల్లో బాధపడే కలిమిగలవారికీ, నలుగురితో కలిసి బాధపడే వారికీ అందరికీ ఒకే అనుభూతిని కలుగజేస్తాయి. అదృష్టం వుండి రోగం దయతల్చి వదిలినవారు శెలవు తీసుకుని వెళ్ళిపోతారు. వారు ఒక్కసారి బయటపడగానే అంతా మర్చిపోతారు. కాని కిటికీలలో నిలబడి నవ్వు చూపు కోసం ఎదురుచూసే సమాధులు అనుకుంటారు. 'అతను యింకా మరిచిపోయాడు' అని... అందరికళ్ళూ చెమ్మగిల్లుతాయి. ఎందుకో. ఎవరూ స్పష్టంగా చెప్పలేరు. బాలాజీ జాల క్రింద వాళ్ళు అప్పుడు ఆస్పత్రిలో ఉండడం జరిగింది. ఒకవాడు మంచంమీంచి క్రిందికి దిగటంలో అఫీసుని కిటికీ తలుపు నడుంమీద బలంగా కొట్టుకుంది. ప్రాణం జిల్లార్చుకుపోయి ఆ బాధలో పెద్ద కేక వేసి కోపంగా కిటికీ విసిరికొట్టాను. పెద్ద చప్పుడయింది. నర్సు వచ్చి కిటికీ మూసి నడుం రాసి వెళ్ళిపోయింది. రోజంతా నేను ఆ కిటికీని తెరవ కుండా చేస్తూనే ఉన్నాను. సాయంత్రం అయింది. అంతవరకూ నడుం రాసుకుంటూనే ఉన్నా. మంచంమీద అటూ ఇటూ దొర్లాను. బయట ఏదో ఊరేగింపు జరుగుతోంది. తోటివాళ్ళంతా కిటికీల్లోంచి బయటికి చూస్తున్నారు. ఆనందిస్తున్నారు. నర్సు ఇంతలోకి వచ్చి మూసి నవ్వుతూ వెళ్ళిపోయింది. నేను చప్పున వెళ్ళి నా మూసి వున్న కిటికీని తెరిచాను. నా పక్కనున్న వాళ్ళంతా ఒక్కసారి నావైపు తిరిగి పెద్దగా నవ్వేశారు. వాళ్ళల్లో ఒకాయన 'ఈ పాడుకిటికీ తీసేస్తేనా బాగుండును.' అని అనుకుంటున్నారు కదా మళ్ళీ దాని కెందుకు తెరిచారు! నిన్నటి రోజంతా మీ బెడ్డు మార్చమన్నారు కూడాను. మళ్ళీ ఆ కిటికీతో మీకేం పనొచ్చింది' అంటూ ఎత్తిపొడిచారు. నేను సిగ్గుపడ్డాను. కిటికీ పూర్తిగా తెరిచి బయటికి చూస్తూ కొంత కాలం ఆనందంగా గడిపాను. ఆ మర్నాడు నర్సువచ్చి 'మీ బెడ్ మార్చదామనుకుంటున్నా' అంది, ఎందుకో అర్థం అయింది. "క్షమించండి. ఆ కిటికీకి దూరంగా ఉండలేను." అన్నాను. ఆమె నవ్వింది. 'ఆయన వాళ్ళందరికీ దూరం అయి రోగంతో బాధపడుతున్నాను. ఈ కిటికీ కూడా దూరం కాలేను' అన్నాను."

పరంధామయ్యగారు అంతా విని నిట్టూర్చి 'గొప్ప అనుభవం' అన్నారు.

హాస్పిటల్ దాటిపోయేవరకూ మధుసూదనం వెనక్కి వెనక్కి చూస్తూనే వున్నాడు.

మెయిన్ రోడ్డులోంచి సందులోకి ప్రవేశించారు. సందు చాలా కత్తిర చిత్రంగా ఉంది. సందులు కలిసి తూము కాలవలు సాక్షి వీధిలోకి పారుతున్నాయి. పక్కలు చెత్త పెట్టెల్లోని చెత్తనంతా కలిసి నరకల పడేసున్నాయి. అవన్నీ పరంధామయ్యగారు అలవాటుగా దాటిపోతున్నా మధుసూదనం ఒళ్ళు గగుర్పొడుస్తూంది అసహ్యంతో. కాని ప్రతి అణువూ చూసి చూసి వెస్తున్నాడు.

ఒక చిన్న ద్వారంముందు పరంధామయ్యగారు ఆగిపోయారు. తలుపు తట్టటంతో అంతవరకూ లోపల్నుంచి వినవచ్చే నవ్వులు ఆగిపోయి తలుపు తెరుచుకుంది. మొటిమలతో నిండిపడి మోటుదేరిన ఒక ముఖం బయటికి తొంగిచూసింది 'ఎవరో మీరా. రండి! రండి ... మీకోసమే ఎదురు చూస్తున్నాం'

పరంధామయ్యగారు చొరవగా లోపలికి వెళ్ళిపోయి గుమ్మదగ్గర నిలబడి సంకోచిస్తున్న మధుసూదనాన్ని 'రాండి. భయం లేదు' అన్నారు. మధుసూదనం లోపలికి వెళ్ళి ఆయనతోపాటే ఒక కుర్చీలో ఆసీనుడయ్యాడు. అక్కడ ఇంకో ఇద్దరు వ్యక్తులు ఒక టేబిలుముందు కూర్చుని వున్నారు. పరంధామయ్యగారు మధుసూదనాన్ని పరిచయంచేసి "ఏం సుబ్బారావుగారూ ఎంతవరకు వచ్చింది వ్యవహారం?" అన్నారు.

సుబ్బారావుగారు చుట్ట బయటికి తీసి కిటికీలోంచి తుపుక్కుమని బయటికి ఉమ్మేసి "మనం అనుకోవటం కాకపోవటమూ అంటూ ఉండదు" అన్నాడు. ఆయన మీసాలు నూనెల్లాగా వున్నాయి. మధుసూదనం ఆయనవైపే విచిత్రంగా చూస్తున్నాడు.

"అంటే పూర్తిగా సానుకూలపడిందా, ఇంకా ఆలోచనస్థాయిలోనే ఉందా?"

"ఇది మరీ బాగుంది పంతులుగారూ. మొన్న అనుకున్నామో లేదో అప్పుడే డబ్బు వచ్చి మన చేతిలో పడుతుందా. ఇంకా ఆలోచనల స్థాయిలోనే వుందాయె."

"అయితే తక్షణ కర్తవ్యం ఏమిటో వినిపించండి" అన్నారు పరంధామయ్యగారు ఉత్సాహంగా ముందుకు వంగి.

"ఇప్పుడు మనం నలుగురం కలిసి వీరరాఘవంగారింటికి వెళ్ళాలి. ఆయనతో స్కూలుకి మీ పేరు పెట్టాలని అనుకుంటున్నాం అని చెప్పాలి. ఆయన్ని మన వాక్చాతుర్యంతో ఆనందసాగరంలో ముంచి తేల్చాలి. వీరరాఘవంగారు అందు నిమిత్తం




పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ పరిస్థితులను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్గ్రహము లేనియెడల వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూర్తి పైన పంపబడును. మేము పంపిన ఫలితము మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.



★ ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ-2

Sole Agents for Circars and Rayalaseema
M/S ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్
పో. బా. నెం. 116—విజయవాడ-1. NVKRs



సుఖజీవిత సేవ

భారతి "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మెల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, క్షయరోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహాది నివారిణి మాత్రలు, లేహ్యము.

డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
6/22, మేల్ మాయిల్ (P. O.) (N. A. Dt.) S. India.

జీవనగంగ

మనకి [illegible] కవిరాజు ఇన్నాళ్ళి. ఇప్పుడు [illegible] లో మనకి తెలిసిన ప్రముఖుల్ని [illegible]. కమిటీలో అందువల్ల నుంచి పలుకుబడి ఉంది. ఆయన చెప్పింది వాళ్లు కాదనరు. అయినా ఒక విద్యార్థికి [illegible] పని పేరు మార్చి [illegible] పేరు పెట్టాలి. ఆయన ఒప్పుకోంటారు అంతా అయినా [illegible]. ఆ రెండు [illegible] మనం [illegible] అయినందుకు సంతోషిస్తాం."

అక్కడున్న అతిథులిద్దరూ "శభాష్!" అన్నారు.

పరంధామయ్యగారింటో కొంతమంది గుమిగూడి నవ్వుకుంటూ "ఎప్పుడు బయలుదేరుతున్నారు?" అన్నారు.

"మంగళవారం మధ్యాహ్నం... పెళ్లి [illegible] తెలుసు కొంటున్నారా. [illegible] ఇంగ్లీషు [illegible] ఏముంటుందీ—"

ఒక పదినిమిషాల తర్వాత "ఇవాళ సాయంత్రం రేపు దివ్యంగా ఉంటుంది" అన్నారు [illegible].

"అయితే రేపు వెళ్తాం."

[illegible] "రేపు [illegible] కలిపాడంటే" అన్నారు.

"[illegible] ఏమిటో [illegible]. నా [illegible] సామాన్యంగా [illegible] సంతోషిస్తారు. మా [illegible] పెద్ద [illegible] కొంపతీస్తే" అన్నాడు [illegible].

"అదికాదయ్యా, నీదంతా అనుమానం. ఇంట్లో వ్యవహారాలు" అన్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"ఇంట్లో వ్యవహారాలు [illegible] చూసుకుంటే చాలు. నువ్వు ఇది చూడాలి" అన్నాడు పరంధామయ్యగారు.

"[illegible] మా [illegible]. ఇంట్లో [illegible] అయినా ఆ [illegible] వ్యవహారంలో [illegible] పాటూలు [illegible]. ఆ [illegible] అమాయకులు" అన్నాడు. ఇంత వరకు [illegible] మాట్లాడకుండా [illegible] పక్క బీడీలు కాలుస్తున్న [illegible]

"అయితే రేపు ప్రయాణం చేస్తాం. ఇక [illegible] లేదుగా"

పరంధామయ్యగారు లేచి "సరేనా, [illegible] అంతా ఇక్కడ సమావేశం అవుదాం" అన్నారు. [illegible] మాటలన్నీ వింటూ మౌనంగా కూర్చున్నాడు. పరంధామయ్యగారి చినకొడు

అతనూ లేచి ఇవతలికి వచ్చేశాడు. మిగతా ముగ్గురూ వీధిలోకి వచ్చి సాగనంపారు."

"ఆ టేబిల్ మీద చీట్లపేక కనిపించింది?" అన్నాడు మధుసూదనం అనుమానంగా.

"అప్పుడప్పుడు ఆడుతుంటూంటారు."

"మీ రేదో సామాన్యులనుకున్నాను. చాలా పెద్ద వ్యవహారాలే ఉన్నాయి."

"ఆ కాకపోతే కష్టపడి ఏమాత్రం సంపాదిస్తాం?"

రాత్రి సుభద్రమ్మతో ఇదంతా చెబితే ఆమె పకపకబడి నవ్వి నెమ్మదిగా "అరవై ఏళ్ళు దాటుతున్నాయి. ఇంతవరకూ ఇలాంటి వ్యవహారాలతో ఏపాటి వెనకేసుకోగలిగారు. ఇకముందూ అంతే. కేవలం దురాశ" అంది.

అచ్చం సుభద్రమ్మ చెప్పినట్టే అయింది. ఆ మొన్నాడు సాయంత్రం పరంధామయ్య గారు చాలా విచారంగా వచ్చారు ఇంటికి.

వరండాలో మధుసూదనం, సుభద్రమ్మ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

మధుసూదనాన్ని చూడగానే ఆయన "ఆశలావు పీకసన్నం. లోకం తెలియని పసవాళ్ళంతా చేరితే పనులయిపోతాయా?" అన్నారాయన చొక్కా గుండీలు విప్పుకుని గుండెమీద కండువాతో విసురుకుంటూను.

కుర్రవాడు లోపల్నుంచి కుర్చీ తెచ్చి బయట వేసాడు.

"ఏమయింది మీ వ్యవహారం" అన్నాడు మధుసూదనం.

సుభద్రమ్మ అల్లికమీంచి దృష్టి పరంధామయ్యగారివైపు మళ్ళించింది.

పరంధామయ్యగారు ఉస్సురంటూ వచ్చి కుర్చీలో కూలబడి" ఆ వెధవ ఎవడూ. వరాహంగాడు లేడూ. వాడి పేరు స్కూలుకి పెట్టేస్తున్నారట మమ్మల్ని చూసి 'ఇక మీరు చేసేదేమిటి. అంతా అయిపోయింది. నా పేరు స్కూలుకి పెట్టబోతున్నారు' అన్నారు."

"అప్పుడు మీ రేం చేశారు"

సుభద్రమ్మ మందలిస్తూ "ఏమిటండీ ఆ ప్రశ్న?" అంది.

"ఏం చేస్తాం. వెర్రిముఖాలు వేసుకుని బయటికివచ్చాం"

"నేను సరిగ్గా ఊహించినట్టే అయింది." అన్నాడు మధుసూదనం.

"ఎలా?" అన్నారు పరంధామయ్యగారు బాధగా.

"వెయ్యిరూపాయల లంచంతో స్కూలు మీద తన పేరు పెట్టిస్తున్నప్పుడు మీరు కూడా వేలు ఇచ్చుకోవటం దేనికి. ఆ వెయ్యి రూపాయలు ఆయనే గోపాలంగారికిస్తే సరయిపోవటంలా"

"అబ్బే. అయితే పలుకుబడి వుండొద్దూ. డబ్బిస్తేగానే అయిపోతుందా?"

"అయిపోయిందిగా. ఇక అయేదేమిటి?"

"ఆ పోతేపోయింది" అని తేలిగ్గా తప్పించేసి" ఇలా లెఖ్ఖా ఓడిపోతూంటాం. గెలుస్తూంటాం. గెలిచినప్పుడు ఉబ్బిపోయి ఓడిపోయినప్పుడు నీరు కారిపోతే ఎలా?"

"అయితే ఇంకేదైనా లాభసాటి వ్యవహారం ఆలోచనలో ఉందా?"

"వ్యవహారాలు ఎప్పుడూ ఉంటాయి."

"పెద్దవారవుతున్నారు. మీ కెందుకండి ఈ వ్యవహారాలు. ఏదో ఇంత వస్తోంది. తింటున్నారు. లేదా డబ్బు కావాలంటారూ ఏదైనా పెద్ద ఉద్యోగం చూసుకోండి. సంపాదించుకోండి. అంతేగాని ఇలాంటి వ్యవహారాలు లాభంలేవండీ."

"అలాగంటే ఒప్పుకోను. కష్టపడి నువ్వేం సంపాదించావు?"

"పోనీ ఈ వ్యవహారాల్లో మీరేమాత్రం సంపాదించారు?"

"ఇంతవరకూ లేదనుకో. ఇకముందు తప్పకుండా కలిసొస్తుంది."

"ఇకముందు మాట దేముడెరుగు. ఇప్పటికి జీవితంలో ఆఖరి అధ్యాయంలో పడ్డారు. ఇంతవరకూ గడించిందిలేదు. ఇక ముందు మాట దేనికి. నేనంటారా పెద్ద అధికారి కావాలనే ఆశలు ఎప్పుడూ లేవు. అలా అననూలేను. కాని తెలివిగా వుంటే జీవితంలో కష్టపడకుండా ఇలా రోజులు వెళ్ళిపోతాయి, అదే నేను కోరుకునేది. అది చాలు."

"నువ్వింకా చిన్నవాడివి నాయనా నీకు డబ్బువిలువ తెలియదింకా."

సుభద్రమ్మ మధుసూదనాన్ని చూపులతో మందలించింది. మధుసూదనం తన ధోరణి అంతటితో కట్టిపెట్టి ఊరుకున్నాడు.

పరంధామయ్యగారు లోపలికి వెళ్ళిపోయారు.

(ఇంకా ఉంది)

చంచలాప్రియ

సహారంపూడి భాస్కరరావు

విలోల నీల నీరదాంచలాల గ్రాలు చంచలా!
కలా విలాసభాసితావనీతలా మహోజ్జ్వలా! విలో!
నటించి మింట పొంచి మించుకన్నియా చలించకే!
ఇటుల గ్రహించి చంచలించ డెందము గలంచకే! విలో!
కళావతీ! బతెన భవద్యుతిద్యుతీన సుందరీన!
విశ్వమై హ్లాదాశయ మ్మొదేనత్య మందెన! విలో!
నిమేషదర్శనీయ రూపవైభవా వియద్భవా!
కుమారమానసాధివాస దీప్తమానసోద్భవా! విలో!

తొలిరోజు ప్రదర్శనం కాగానే స్టుడియోలో తారకు అభిమానుల వద్దనుండి పుష్ప గుచ్ఛాలు వచ్చాయి.

నిర్మాత ఉత్సాహంగా చూపించాడు.

"ఛీ పదకొండేనా దగా... మోసం" అని కోపంతో కేకలు వేసింది తార.

"అదేమిటండీ పదకొండు గుచ్ఛాలంటే మాటలా?" అన్నాడు నిర్మాత.

"పోనయ్యా ఆలుచ్ఛా పన్నెండింటికి డబ్బుతీసుకున్నాడు నాదగ్గిర" అంది తార.

ఎప్పుడూ ఇంతే

ఇసుకపల్లి
లక్ష్మీనరసింహశాస్త్రి



నాకు జయరాం మాట జ్ఞాపకం వచ్చినప్పుడల్లా. అతని పెళ్ళిమాటే ఆలోచనకు వస్తుంది. మేము కాలేజీలో చదువుకునే రోజుల్లో, రాజకీయాలతో పాటు సాంఘిక సమస్యల మీద కూడా విపరీతంగా చర్చించుకునే వాళ్ళం. తెలిసీ తెలియని రోజుల్లో ఎవరికి వారే గొప్ప. నిజానికి అజ్ఞానంలోనే విపరీతమైన ఆనందం వుందనుకుంటాను. మగవాళ్ళు, పెళ్ళిళ్ళు, వీటిని గురించి తర్జనభర్జన జరిగేది. మగవాళ్ళు పెళ్ళెప్పుడు చేసుకోవాలి అనే ప్రశ్న మీద చాలా చమత్కారంగా వాగ్వివాదము జరుగుతూ వుండేది. మగవాళ్లకు పెళ్లి తొందరేమిటోయ్ అని మా జయరాం చాలా తేలికగా అనేసేవాడు. అప్పట్లో అతనికి వచ్చిన సంబంధాన్ని ఆ సిద్ధాంతంమీద, ఖాతరు చెయ్యలేదు. తర్వాత తర్వాత అతను అనుకున్నవి ఏవీ జరగలేదు. ఇంకా ఇప్పటికీ పెళ్లి కాలేదు. తలోరకంగా తలోకమాట అంటున్నారుకూడా, అతను తీవ్రంగా బాధ పడుతూ వుంటాడు. ఏ క్షణానో, ఇంకా పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అతనికి అనిపించి వుంటుంది.

ఇట్లాగే ఆలోచించుకుంటూ కన్ను మూసినట్టున్నాను. కలకూడా వచ్చేసింది. జయరాం సాక్షాత్తు కనిపించాడు. ఏమిటో మాట్లాడుతున్నాడు. అతని పెళ్లి అవుతున్నట్టు. నేనుకూడా అక్కడికి వెళ్లినట్టు. ఆ దృశ్యం నా కంటికి కనిపించేటప్పటికి, ఎవరో కొట్టిలేపినట్టు హఠాత్తుగా మెలకువ వచ్చింది. కళ్ళు తెరిచేటప్పటికి జయరాం ఎక్కడున్నాడు! ఏమిటో మనస్సు బాగా ఆరాటపడింది. వెంటనే అతని దగ్గరకు వెళ్లాలనిపించింది. ఆ ఆలోచనలోనే వుండిపోయాను. ఇవ్వాళే ఎట్లాగైనా వెళ్ళితీరాలనే గట్టి పట్టుదలగా వుంది. ఏ బండికి వెళ్దామా అని మథనపడుతున్నాను. ఇంతలోకి పోస్టుమన్ కవరు తెచ్చి ఇచ్చాడు. ఆత్రంగా దానివైపుకు చూశాను. కళ్ళు చెదిరిపోయినాయి. కనురెప్పలు టపటప కొట్టుకున్నాయి. కళ్లు బాగా విప్పుకుని చూశాను. ఇంతకీ ఏమిటా కవరు! జయరాం పెళ్ళి శుభలేఖ! నా ఆనందానికి అంతేలేదు. అతణ్ణి ఏం చెయ్యడానికి తోచలేదు. అమాంతం వెళ్ళి జయరాం దగ్గర వాలదామనిపించింది. జయరాం పెళ్ళి జయరాం పెళ్ళి అని గుణించుకుంటున్నాను. ఇంకా ప్రయాణానికి ఆలోచనేముంది!

రైలు దిగంగానే జయరాం అమాంతం వచ్చి నన్ను గట్టిగా కౌగలించుకున్నాడు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. మేమిద్దరం ఒకరికొకరు ఎన్నో విషయాలు చెప్పుకోదలచిన వాళ్ళం, ఒకరినొకరు చూసేటప్పటికి మూగవాళ్ళమయిపోయినాము. పెళ్లి సందడిలో అతనితో తీరికగా మాట్లాడినట్టే అనిపించలేదు. పెళ్లికూతురివైపుకు చూస్తుంటే, అతను నావైపుకు చూసి, అదోవిధంగా మొహం తిప్పాడు. నాకేమి అర్థం కాలేదు. అయితే అతని మొహంలో ఏదో అసంతృప్తి

వున్నట్టుమాత్రం గ్రహించగలిగాను. ఆ అమ్మాయివైపే ఒకటి రెండు సార్లు చూశాను నేను అంత సులభంగా అర్థం చేసుకోలేకపోయాను. పెళ్లి పందిట్లోకి నలుగురూ వచ్చాక జగన్నాథం ఒక్కొక్కర్నే పరిచయం చేస్తున్నాడు. వీరు చంద్రశేఖరం గారు, ఎం. ఏ. ఫిలాసఫీ ప్యాసయ్యారు. అని ఇంకా పూర్తి చెయ్యకముందే, చంద్రశేఖరమా అని మనస్సులో గుణించుకున్నాను. ఎక్కడో బాగా చూసినట్టు గుర్తుగ వుంది. కాని ఫలానా అని పోల్చుకోలేకపోయాను. నేను ఒక్క క్షణం చంద్రశేఖరంవైపు ఆశ్చర్యంగా చూడటం గ్రహించి. మా స్నేహితుడు ఏమిటి నీకు తెలుసా అన్నాడు. చప్పున నాకు జ్ఞాపకం వచ్చింది. చంద్రానివి కాదుటోయ్ నువ్వు అన్నాను. అతనికి చప్పున స్ఫురించినట్లు లేదు. ఎన్నాళ్లకు ఎన్నాళ్ళకు అంటూ దగ్గరకు వచ్చాడు.

నేనూ చంద్రం, మాట్లాడుతున్నంతసేపు, వాల్తేరు ఆంధ్ర యూనివర్సిటీ మాకళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. మాతో చదువుకున్న వాళ్ళల్లో ఎవరు ఎక్కడున్నది, ఏంపని చేస్తోంది వివరాలు చెపుతున్నాడు. ఉండి ఉండి జగన్నాథం విషయం నీకు తెలుసా అన్నాడు. నాకు తెలీదని చెప్పటానికి కూడా కొంత ఆలోచించాను. ఓహో చాలా పెద్దకథ వుందిలే తర్వాత చెపుతాను అన్నాడు. అయినాయా మీకబుర్లు అంటూ జగన్నాథం మా దగ్గరికి చేరాడు. కాలేజీ విష-యాలు అంటే కడ! ఎంత చెప్పినా తరగవు అన్నాడు చంద్రం. కాస్తంత ఫలహారం చేశాము. మళ్ళీ చంద్రం, నా దగ్గరకే వచ్చేశాడు. కాలేజీ విషయాల్లోంచి, అంతరంగిక విషయాల్లోకి వచ్చాడు. నా సంగతి అడిగాడు. చెప్పేశాను. నేనుకూడా అతనిసంగతి


సరదాకు, నా మనస్తత్వానికి తగిందేమో కానీ, నీ దగ్గర నిజం దాచటం ఎందుకు అంటూ నా మొహంలోకి చూశాడు. నేను ఏమీ మాట్లాడలేను. మళ్ళీ నా మొహంలోకి ఆదోరకంగా చూశాడు.

కాలేజీ రోజుల్లో వుండే తీవ్రత, నీకు

అడగాలని అతని ఉద్దేశం కాబోలు. పిల్లల పెళ్ళిళ్ళు నా తగలేదనల్లేవుంది అన్నాను.

శంలే ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు, ఇప్పుడే ఇంటికి వెళ్లినట్లున్నాగా అన్నాడు అటూ ఇటూ చూసి.

మనం కూడా కాసేపు ఇంటికి వెళ్లొద్దాం రా అన్నాడు. జగన్నాథం దగ్గర శెలవు తీసుకుని బయలుదేరాం చంద్రం ఇంటికి. తన భార్య చదువుకున్నదా అంటే చదువుకున్నది అని, అనటానికి వీల్లేదుట. అసలు బొత్తిగా చదువుకోలేదా అంటే ఆ మాట అనటానికి వీల్లేదుట. ఇట్లా మధ్యస్థంగా వుండటం వల్లనే చాలా చిక్కులు వుంటాయి. ఆమె నా





ఎప్పుడూ ఇంతే

నీ చమత్కారపు మాటలుమాత్రం మారి నాయా అన్నాడు. మేమిద్దరం చంద్రం ఇంటికి బయలుదేరాము. అతను ఒక్క క్షణం నిలబడి పోయాడు. అతని దృష్టితోపాటు నాదృష్టి కూడా చప్పున అటువైపుకు తిరిగింది. బిందె పట్టుకుని ఓ యువతి చరచర, దొడ్డిగుమ్మం వైపుకు నడిచిపోతోంది. బహుశా చంద్రం భార్యేమో అనుకున్నాను. ఇద్దరం వాకిట్లోనే నిలబడివున్నాం. దభాలున తలుపు ఘడీమని వేసినట్లు చప్పుడు వినిపించింది.

తలుపు నెట్టి లోపలకు అడుగుపెట్టాను. ఆమె గబగబ వెళ్ళిపోతోంది లోపలికి. చంద్రం ఒక్క నిమిషం నిబ్బరంగా అటు వైపుకు చూసి, చప్పున ఒకుర్చీ లాగి నాకు చూపించాడు కూర్చోమని.

ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్టున్నావు అన్నాను ఏం సమాధానం చెప్తాడో అన్నట్టుగా.

'ఆ! ఏంలేదు...' అంటూ తన మనస్సును అటువైపునుంచి లాక్కోడానికి ప్రయత్నం చేశాడు.

ఇంతలోకే ఒకమ్మాయి చెంబుతో నీళ్లు తీసుకువచ్చి, నాముందు పెట్టింది. చప్పున ఆఅమ్మాయివంక చూశాను. క్షణంలో నా కళ్లు నిలిచిపోయినాయి. అట్లాగే చూస్తున్నాను. బాగా పరిచయస్తురాలి వాలకం. ఈఅమ్మాయిని ఎక్కడో చూశాను, ఎంత ఆలోచించినా నాకు గుర్తురావటంలేదు. నాస్మృతులు చకచక గతంలోకి చొచ్చుకు పోతున్నాయి. ఎంతో వెనక్కు వెళ్లాను. అమరేశ్వరి అను నా నాలుకమీదనుంచి ఆ అక్షరాలు దొర్లి క్రిందపడ్డాయి.

2

నిజంగా అమరేశ్వరి!... ఆ అమ్మాయి ఇంకా ఇటాగే వుండిపోయిందా! ఎంతో ఆశ్చర్యం వేసింది. ఆ అమ్మాయి నన్ను చూసి నవ్వింది. నాకూ నవ్వొచ్చింది.

"ఏమిటా నవ్వు... ముందర నమస్కారం చెయ్యి అని గదమాయించాడు చంద్రం.

ఆ అమ్మాయిని చూస్తున్నంతసేపు నా చిన్నతనంలో అమరేశ్వరి నాకళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. అచ్చగా అమరేశ్వరిలాగానే వుంది.

ఇది మా పెద్దమ్మాయి భువనేశ్వరి అన్నాడు చంద్రం, ఆ అమ్మాయిని చూపిస్తూ నాతో.

ఈ ఏడే కాలేజీలో ప్రవేశపెట్టాను అన్నాడు.

ఆ అమ్మాయి నా వంక సగర్వంగా చూసింది.

ఆ చూపుల్లో అమరేశ్వరి కళ్ళు సాక్షాత్కరించినాయి. ఇంకొంచెం కళ్ళు విప్పి చూస్తుంటే విశ్వం కనిపించాడు.

చిన్నప్పుడు విశ్వం, అమరేశ్వరి, నేను కలిసి తిరుగుతూ వుండేవాళ్ళం. ఏమిటే మగవాళ్ళతో ఆటలు అంటూ ఆ అమ్మాయి తల్లి కోపపడుతూ వుండేది. ఏమైనాగానీ, నేనంటేసరి, ఆ అమ్మాయి పక్కింటం ఇంట్లో కలిసేది కాదు. అల్లాంటి దినాలు, తెల వారుఝామున తోటి ఆడపిల్లలతో ఉయ్యాలలూగవే అని పంపిస్తే, వాళ్ళందర్నీ కాదని మా దగ్గరకు వచ్చి గుజ్జనగూళ్ళు మాతో గలీజు ఆడేది. పరుగుపోటాల్లో మాతో సమానంగా వచ్చేది. చెర్పటే ఆటలో కొట్టుకొంటుంటే మా విశ్వం గడిదాటవాయే వాడు కాదు. మా మగవాళ్ళకంటె మీ ఆడవాళ్ళే బాగా ఆడతారే అని ఎగతాళికి ఎవరైనా అంటే ఆ అమ్మాయి ఉడుకోపం వచ్చేది. మగవాళ్ళేమిటి! ఆడవాళ్ళేమిటి! ఎవరికి ఆటవస్తే, వాళ్ళే ఆడతారు అని మొహం చిట్లించుకునేది.

మేమిద్దరం ఒకనాడు గన్నేరు చెట్టు క్రింద కూర్చుని కబురు చెప్పుకుంటున్నాం, ఆ పూలను విప్పరిస్తూ.

ఆ ఊళ్ళో ఎవరివాళ్ళు, ఎవరి అమ్మాయిలు మంచివాళ్ళు. వాళ్ళు వాళ్ళవాళ్ళ పిల్లలను ఏమేమి చేస్తున్నారా అని తర్కించుకుంటున్నాం. ఊళ్ళో వాళ్ళ విషయం మాట్లాడుకున్న తర్వాత, తన విషయం చెప్పటం మొదలుపెట్టింది. మా నాన్న చాలా మంచివాడు. నేను ఎక్కడికి వెళ్ళినా, ఏం చేసినా, ఏమీ అనడు. నాకు ఏది కావాలంటే అది కొనిపెడతాడు. మా అమ్మ ఎప్పుడూ నన్ను ఏదో ఒకటి అంటూనే వుంటుంది. నన్ను ఎక్కడికీ వెళ్ళనీదు, ఏమీ చదువుకోనీదు. ఎప్పుడైనా బుద్ధిపుడితే సరోజిని ఇంటికి వెళ్ళి కాసేపు ఆడుకురా అని పంపిస్తుంది. ఆ అమ్మాయిని చూస్తుంటే నాకు ఒళ్ళు మండుకొస్తుంది. ఒక్క ఆట రాదు, గబగబ నడవడం కూడా నడవలేదు. కాంత సరేసరి. నేను వెళ్ళినప్పటినుంచి ఏమిటో ఏమిటో చెపుతుంది. ఆడపిల్లలట బజార్ల వెంబడి తిరిగి గంతులు వెయ్యకూడదని వాళ్ళమ్మ చెప్పిందట. అదేమో నాతో చెపుతుంది. ఎందుకు మీ స్నేహితురాళ్ళంతా అంతే! ఎక్కడికి కదలిరారు ఎప్పుడూ ఇంట్లోనే వుండిపోవాలంటారు. అసలు ఈ ఆడవాళ్ళంతా అంతే! నాకు వాళ్ళతో ఆడుకో బుద్ధిపుట్టదు... చెపుతూ చెపుతూ చప్పున ఆపేసి నా కళ్ళల్లోకి చూసింది.

నువ్వు విశ్వానికి చెప్పకుండా ఉంటే నీకోమాట చెపుతాను అన్నది

నువ్వు చెప్పనంటే నేను చెపుతానేమిటి అన్నాను బింకంగా.

'ఆ! ఏంలేదు విశ్వంతో ఆడుకోవద్దని మా అమ్మ అన్నది. వాడు ఒట్టి పోకిరివాడు అన్నది; పోకిరివాడంటే ఏమిటి...?' నవ్వుతూ నా వంక చూసింది.

నాకూ తెలీదు అన్నాను.

'అంతేనా! అయితే మా అమ్మనే అడుగుతానే' అన్నది పెదిమ విరుస్తూ.

నేను ఏమీ మాట్లాడలేదు.

అప్పటికి అమరేశ్వరికి పదేళ్ళు వచ్చేవి అనుకుంటా. ఆ అమ్మాయిని చూస్తుంటే నా కేమిటోగా అనిపించేది. విశ్వం అప్పుడప్పుడు నా చెయ్యిగిల్లి, అమరేశ్వరిని చూపిస్తూ కొంటెగా నవ్వేవాడు. చప్పున అటువైపు ముఖం మార్చి తిలకించుకునే వాడ్ని. ఆ అమ్మాయికూడా కొంటెగా నవ్వినప్పుడు నవ్వేది. ఒక్కొక్కప్పుడేమో, ఏమిటా నవ్వటం అడుగుతుండేది. చెప్పకపోతే నేను వెళ్ళిపోతానంటూ కోపంగా చూసేది.

ఒకనాటి సాయంత్రం అయిదు దాటింది ఆ అమ్మాయి వాళ్ళింటి గుమ్మం పక్కన చాటుగా నిలబడి పొంచి చూస్తున్నాం, విశ్వం, నేనూను. ఆనాడు గుళ్ళోకి వెళ్ళి, మేము ముగ్గురం దేవుని ఎదుట కొన్ని ప్రమాణాలు చేద్దామనుకున్నాము. ఎంతసేపటికి అమరేశ్వరి ఇంటినుంచి రానేరాదు.

పాపం వాళ్ళమ్మ చివాట్లు పెడుతోంది. ఆ అమ్మాయి వెక్కి వెక్కి ఏడుస్తోంది

'ఏమిటే నీకెన్నిసార్లు చెప్పినా ఆ మగవాళ్ళతో ఆటలేమిటంట! ఇరుగు పొరుగున ఎంతమంది ఆడపిల్లలు లేరు. వాళ్ళెవ్వరైనా మగపిల్లలతో కలిసి ఆడుకుంటుండగా నువ్వు

నాటక రంగ నుండి సినిమా లోకి ఫేషన్ అయిన నటుడొకడిని ఒక విలేఖరి ఇంటర్వ్యూ చేస్తూ, "సినిమాలో ఎదుట ప్రేక్షకులు ఎవరూ ఉండరు గదా మరి మీరు నటించడం కొంచెం కొత్తగా వెల్తిగా లేదా" అని అడిగాడు.

"అదానికేముంది స్టేజిమీద కూడా బాగా అలవాటే. మొన్నటి షేక్స్పియరు నాటకం కూడా" అన్నాడు నటుడు.

చూశావా అంట! నీకేమిటంగా చెపుతే అర్థమవుతుందో నాకు తెలీకుండా వుంది. అందం ఎంతరసంతో నీ చూపు చూసినకొద్దీ నీకే తెలుస్తుంది... ఇంకా ఇంకా ఏమేమో అంటోంది.

'నేనేం చేశానేమిటి! నన్ను ఊరికే తిట్టిపోస్తావు నాన్నగారాని చెపుతాను అంటూ అమరేశ్వరి కంటి తడిపెడుతూనే వున్నది.

'నాన్నగారొస్తే, నన్ను చంపి పాతరేస్తారా! గాని వారిదగ్గరే తేల్చుకుంటాను. అని హుంకరిస్తోంది.

అమ్మా అంటూ బావురుమంది.

పిచ్చిపిల్ల నీకు తెలీదమ్మా! ఇన్నాళ్ళ రీతి వేరు ఇకనుంచైనా నా మాటలు విని నువ్వు మగవాళ్ళతో ఆటలు మానెయ్యి ఎవరైనా చూస్తే ఏమనుకుంటారో తెలుసా! ఒట్టి గడుగ్గాయిపిల్ల అంటారు...అని బ్రతిమాలుతోంది.

ఆ సాయంత్రం అమరేశ్వరి రానూ లేదు, మేము ప్రమాణాలు చెయ్యనూ లేదు. మర్నాడు ఇంటిగుమ్మం కదలినట్టు లేదు. ఇంట్లోనే వెక్కి వెక్కి ఏడుస్తూ కూర్చుందిట.

నా ఎదుట కూర్చుని ఏడుస్తుంటే ఏం ప్రయోజనం కాని, నీ ఇష్టం వచ్చినట్టే చెయ్యమ్మా అని వాళ్ళమ్మ అన్నంపెట్టి పంపించిందిట

మా ఇద్దరి ఎదుట కూర్చుని, మోకాళ్ళమీద తల ఆనిచ్చి కళ్ళు పైకెత్తి, కనుపాపలు తిప్పుతూ నా వంక చూసి ఒక ప్రశ్న అడగనా అన్నది అమరేశ్వరి.

అడుగు అన్నాం.

సమాధానం చెపుతారా మరి అన్నది ఆలోచనగా ఆగి.

తెలుస్తే చెపుతాము.

గడుగ్గాయంటే ఏమిటని అడిగింది.

మేమిద్దరం ఒకరి మొహం ఒకరు చూసుకుని బుర్రలు ఎగరేశాం.

గడుగ్గాయంటే ఏముంది! ఒట్టి అల్లరి కోరన్నమాట.

'కాదు...'

కాకపోతే మరేమిటో నువ్వు చెప్పు,

ఏమో నాకసలు తెలీదు. మీరే చెప్పాలి. నాకు తెలిస్తే మిమ్మల్ని అడుగుతానేమిటి! అన్నది నవ్వుతూ.

మేము ఇంతకంటె చెప్పలేమని ఒప్పుకున్నాం

మా అమ్మ నన్ను గడుగ్గాయి అన్నది అంటూ నవ్వింది, గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది.

నేనూ, విశ్వం చాలాసేపటిదాక కూర్చొని, అమరేశ్వరిని గురించి, ఇంకా ఇతర ఆడపిల్లలను గురించి బాగా చర్చించుకుని, ఒకరి అజ్ఞానానికి ఒకరు సంతృప్తి పడ్డాము.

ఒకనాడు గుళ్ళో విశ్వం, నేనూ కూర్చుని

ఎప్పుడూ ఇంతే

వున్నాం. వెనకాతలే అనురేశ్వరి వచ్చి, మా ఇద్దర్నీ అమాంతం ఉలిక్కిపడేటట్లు చేసింది. వెనక్కి తిరిగి చూశాను. నా కళ్ళు అట్లాగే నిలిచిపోయినాయి. విశ్వం ఆశ్చర్యంగా చూశాడు. ఈ సారి అనురేశ్వరికి నిజంగా సిగ్గు వేసినట్లుంది. తలవంచుకుని చేతులు రెండూ కట్టుకుని మాట్లాడకుండా వెళ్ళిపోయింది. నిజంగా అనురేశ్వరిలో మార్పు వచ్చింది. పెద్దదవుతోంది అనుకున్నాం. మా కళ్ళు ఝల్లుమన్నది. ఎవరిదోవన వారు ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయినాము.

3

మర్నాడు ఉదయం ఎనిమిది గంటలకు మామూలుగా నేను, బజారునుంచి తిరిగివస్తుంటే వాళ్ళ గుమ్మంలో నిలబడి. నావైపు చూస్తూ, ఇప్పుడు నవ్వు నన్ను చూసి అన్నది అనురేశ్వరి.

నేను విశ్చేష్టుణ్ణయిపోయాను. అట్లాగే ఆ అమ్మాయివంక చూస్తూ నిలబడ్డాను. నీలిరంగు పరికిణీ కట్టుకుంది. పసుపుపచ్చ జాకెట్టు తొడుక్కుంది. తెల్లటి మల్లు పమిట వేసుకుంది. అనురేశ్వరి ఒక్క రోజులో ఎంతో పెరిగినట్లనిపించింది. ఆ అమ్మాయివైపు చూడటానికి భయపడ్డాను. చరచర విశ్వం ఇంటికి వెళ్ళాను.

ఒరేయ్ విశ్వం. అనురేశ్వరి పెద్దదయిపోయింది. చాలా పెద్దదయిపోయింది. మనం గుర్తుపట్టేటట్టులేదు. ఒక్క రోజులో పెద్దదయిపోయిందిరా అంటూ ఆశ్చర్యంగా అతనివైపు చూశాను.

ఏమిటోయ్ నువ్వనేది నాకేమీ అర్థం కావటం లేదన్నాడు. నీ కళ్ళతో చూస్తే, నీకే అర్థమవుతుంది అన్నాను.

ఆ సాయంత్రం మా కంటే ముందుగానే గుడిమండపంమీద కూర్చునివుంది. మమ్మల్ని కొంచెం దూరంనుంచే చూసి నవ్వటం మొదలు పెట్టింది.

ఇవ్వాళ్టినుంచి మిమ్మల్ని చూసి నవ్వుతాను. అంటూ పకపక నవ్వటం మొదలెట్టింది.

విశ్వం బిత్తరపోయాడు.

ఏం! నేను ఇవ్వాళ కొత్తగా వున్నాను కాదు అంటోంది పమిట సవరించుకుంటూ.

నాలో నాకు ఆలోచనలు వస్తున్నాయి. అదివరకుమాదిరిగా అనురేశ్వరితో కబుర్లు చెప్పటానికి వీలుండటంలేదు. అంతసేపు మనదగ్గర కూర్చోనూ కూర్చోదు. ఆ అమ్మాయి కూర్చున్నా మనం కూర్చోలేము. నేను మానాన్ని, ఆ అమ్మాయి అనది. నాలో ఏమిటో గుణించుకుంటున్నాను.

కోతికొమ్మచ్చులు ఆడటం మానేశాం. చెరపటి జరిగిపోయింది. గోలీలు పగిలిపోయినాయి. ఇప్పుడు ఆ అమ్మాయితో మాట్లాడాలంటే మాటలు తడుముకోవాలని వస్తోంది. ఏం మాట్లాడాలో అర్థం కావటం లేదు. ఒళ్ళు జలదరిస్తోంది. నిటానిలువుగా ఆ అమ్మాయిని చూడాలంటే ఎంతో బెరుకుగా వుంది. అసలు ఆ అమ్మాయి రావటం కూడా క్రమక్రమంగా తగ్గిపోయింది. ఈ మధ్య మేము కలిసికూడా చాలా రోజులయినట్లనిపించింది.

ఆనాడు గుడి ధ్వజస్తంభం దిమ్మెమీద కూర్చుని ఆకాశదీపం చూస్తున్నాను. గాలికి ఆకాశదీపం అటూ ఇటూ కదులుతోంది. పైకి అంత ఎత్తు చూస్తుంటే అప్పటికి భూమంతా కదిలిపోతున్నట్లనిపించింది— కళ్ళు తిరిగినట్లయినాయి. చప్పున కళ్ళు దించుకుని విశ్వం వైపుకు తిరిగాను. విశ్వం అని రెండుసార్లు పిలిచాను. ఏమీ మాట్లాడలేదు.

ఏమిటి అట్లా వున్నావు అన్నాను.

మా అమ్మ, ఇవ్వాళ అనురేశ్వరి ఇంటికి పేరంటానికని వెళ్ళింది అన్నాడు ముక్తసరిగా.


అవును మా అమ్మ వెళ్ళింది అన్నాను.

అనురేశ్వరి ఈమధ్య కనిపించటం మానేసింది. ఊళ్ళో వుందా! ఏ ఊరైనా వెళ్ళిందా అన్నాడు.

ఊళ్ళోనే ఉన్నట్టు విన్నాను అన్నాను.

ఓహో విన్నావే! అంటూ నవ్వుతూ లేచాడు, ఇంటికి వెళదాంలే అంటూ.

నా మనస్సులో మేము అనురేశ్వరిని



చిత్రం: ఎం. రామస్వామి, ఏలూరు.

గురించి ఆలోచించుకుంటూ తలోదోవన వెళ్ళిపోయాము.

శనివారం, అనురేశ్వరి గుళ్ళోకి వస్తుందని తెలిసి. మేము ముందుగానే అక్కడికి వెళ్ళాము. మా ఇద్దర్నీ చూసి విశ్చేష్టురాలయిపోయింది. చప్పున రెండు చేతుల్తో కళ్ళు మూసుకుంది. మమ్మల్ని చూడటానికి సిగ్గుపడ్డట్లనిపించింది. ఆ అమ్మాయిని చూస్తుంటే, నా ఊహలు, నా ఆలోచనలు తమాషాగా మెలికలు తిరగటం మొదలు పెట్టినాయి.

మొదటినుంచి ఆడపిల్లలతో చనువుగా తిరగటం అలవాటు లేకపోవటం. ఇప్పుడే మొదటిసారిగా మాదగ్గరకువచ్చి మాట్లాడటంగా కబురు చెప్పటానికే నా ఒత్తిళ్ళు ఎక్కువయిపోయినాయి. ఈ ఇరకాటంలో పడి, చాలా బాధపడుతున్నట్లు ఆ అమ్మాయిని చూస్తుంటేనే తెలుస్తోంది.

ఓ నాడు నిశ్చయంగా తెగబడి వచ్చి నా దగ్గర కూర్చుంది. కళ్ళు మాటిమాటికి తుడుచుకుంటోంది. కళ్ళు చూడబోతే బాగా ఎర్రబడ్డాయి. మొహం కందిపోయింది. కొంచెంగా ఆయాసపడుతోంది.

నాకేమీ అర్థంకాలేదు, ఇంతఇదిగా ఎందుకు వుందా అని ఆలోచనలో పడ్డాను.

'నిన్ను వదిలిపెట్టి వుండలేను' అంటూ బావురుమని ఏడ్చింది.

నాకేం తోచలేదు. ఎటూ ఓదార్చాలో అర్థం కావటం లేదు. ఆడపిల్ల వయస్సులో వున్నది. ఇలాంటి అనుభవం ఇదే మొదటి సారి.

'అనురేశ్వరీ! ఏమిటి?' అన్నాను చింతగా.

నా రెండు చేతులు పట్టుకుంది.

'మేము ఈ ఊరునుంచి వెళ్ళిపోతున్నాం. ఇక్కడ మా నాన్న ఉద్యోగం అయిపోయిందట...' తడబడుతూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

నాకు గుండె ఆగినంతపనయింది. నువ్వు ఈ ఊరునుంచి వెళ్ళిపోతున్నావా! అంటూ ఆశ్చర్యంగా మనస్సులోనే అనుకున్నాను.

అనురేశ్వరి, రెండు చేతుల్లో మొహం కప్పుకుని వెక్కివెక్కి ఏడుస్తూ, గబగబ వెళ్ళిపోయింది. ఎంత పిలిచినా పలకలేదు.

సాయంత్రం మూడు ఆరుగంటలకు రెండుబళ్ళు వచ్చి నిలబడ్డాయి. సామాను ఒకబండిలో ఎక్కిస్తున్నారు. రెండో బండిలో అనురేశ్వరి తల్లిదండ్రులు కూర్చున్నారు. ఆ అమ్మాయి ఏడుస్తూనే వుంది. బళ్ళు రైలుస్టేషను చేరాయి. ప్లాటుఫారంమీదకి వచ్చి తత్తరపాటుగా అటూ ఇటూ కలయచూస్తోంది అనురేశ్వరి. నేను ఆ

(46-వ పేజీ చూడండి)



హరివంశము

హారీత శివశర్మ

అభిషేక పర్వం - 6

అంతర్హితే భగవతి
సహసైవ వ్రజాంగనాః
అతప్యం స్తమచక్షాణాః
కరిణ్య ఇవ యూథపమ్ ॥

గత్యాను రాగస్మిత
విభ్రమేక్షితైః
మనోరమాలాప
విహారవిభ్రమైః
ఆక్షిప్తచిత్తాః
ప్రమదా రమాపతేః
స్తాస్తా విచేష్టా
జగృహు స్తదాత్మికాః ॥

—భాగవతం,

"సఖే! ఈ కృష్ణుడు తిరిగి కన్పిస్తాడం టావా? సుందరీ! ఈ కితవుడు నన్ను మోసం చేసిపోయినాడు గదే! ఎప్పుడు ఇంకా ఎక్కడ కన్పిస్తాడు? సఖీ! నీకు దయ వుంటుంది. నాకు వాడు కన్పించేట్లు చేయ గదవే! అంటూ ఒక గోపిక గద్గద కంఠియై సఖిని ప్రార్థించింది. మరి ఒక యువతి అంత కన్నా దీనంగా "చెలీ! చూశావా! ఈ గోపిక కృష్ణుడు తనవాడే అయినట్లు మాట్లాడు తుంది. ఇంతకుముందేగదా, ఆ కృష్ణుడు నాతో ఆడుకున్నాడు. అతడేమో పిల్లన గ్రోవి పట్టుకొని, పశువుల వెనుక పోతూవుంటే, నేనేమో, గాఢవ్యామోహితనై అతని వెంబడి పోయినాను. అప్పుడు రేగినదుమ్ములు ఇంకా నా ఒంటిని అంటివుని పోలేదు. మరి ఈ సఖి ఇది ఇట్లా అంటుంది. నా ప్రియుణ్ణి ఇది నాకు కాకుండా చేద్దామని చూస్తున్నది కదే" అంటూ ప్రణయవిలాపం చేసింది. ఇంకో గోపిక గల్లున నవ్వి "చెలీ! ఈ విచిత్రం చూశావా! ఆ కృష్ణుడు, నేనూ ఇక్కడే ఇంతకు ముందు నాగుడుమూతలు ఆడుకున్నాము. నేను అలసిపోగా, కృష్ణుడు, నన్ను తన అంకదేశంలో కూర్చోబెట్టుకొని, తన ఉత్తరీయంతో చెమట ఆర్చినాడు. అలసట తీరిన తర్వాత నా తలముడి సరిచేసి, అలరులు కోసితెచ్చి అలంకరించినాడు. కోకిల మాటలుగా మందమధుర స్వరాలాపనం చేసి నన్ను అలరించినాడు. ఇప్పుడు వీరి మాటలు వింటున్నావు కదే! నేను వీరిని ఏమనాలి?" అన్నది. అని తిరిగి గల్లున నవ్వింది. మరొక యువతి దాని నవ్వుకు అడ్డం వచ్చి, కంపిత గద్గదకంఠంతో "ఓహోహో! అటూగా! ఇటు చూడు. శ్రీకృష్ణ కరజతుల్య కుచద్వయాఘాతములు ఇవి. శ్రీకృష్ణ గాఢాగ్ర దంతక్షత ఓష్ఠబింబాలు ఇవి. శ్రీ గోవింద నూతనాంకిత దశ ధ్వస్తాలకా భోగ ఖర్వర సీమంతం ఇది. ముకుందరతి మాధుర్య శ్రీలు నా శరీర సర్వస్వంలో వేణువులు ఊదుతున్నాయి. చెలీ! ఈ కృష్ణుడు ఎటువంటి వాడంటావు? విను న్నా ముంచినావే నా! వీరి మాటలను నమ్మకుమా! నమ్మకే ఈ కృష్ణుణ్ణి వరిమ గుమ్ముడయి పోతున్నావే! ఏమి చేయమంటావు?" అంటూ వెక్కివెక్కి ఏడ్పులకి దిగింది. ఇంకో గోపిక అంత కన్నా దీనంగా విలపిస్తూ ఇట్లా ప్రలాపాలు పోయింది. "చెలీ! నువ్వు వీరిమాటలు నమ్మకు. నా చెక్కిళ్లంతంక చూస్తే నీకే తెలుస్తుంది. ఆ కితవుని తోడి పెనగులాటలో సిగలో పూవులుదండిగా తొలగిపోయినాయి. ఈ కుంతి





హరివంశము

కాలికి చూడు, ఎట్లా చూర్ణము లయిపోయాయో! కింజల్క రంజితంగా రాలిన ఈ బర్హావతంసాన్ని చూడు; నా పరిత్రస్తమైన ఈ మృణాల కంకణం చూడు; కుచబంధ గళితమైన ఈ అలఘుముక్తా వల్లరులను చూడు; నితంబ భ్రష్టమైన ఈ మేఖలను చూడు; ఇట్లా ఇన్ని ఇన్ని సాక్ష్యాలు ఉండగా, వీరు ఇట్లా కృష్ణుడు తమతో వున్నట్లు చెప్పుకుంటారేమే! సుందరీ! నా దేహము వానియందు వియోగంతో దందడి చెందుతూ, వేడి యెక్కి, వాడి పోతున్నది కదే! నీలే! ఏదీ! నీ మృణాల హస్తంతో నా గుండెను నిమరవే! నా శిరస్సును ఊనవే! కొంచెం చల్లగా ఉంటుందేమోను." ఆ మాటలు విని ఇంకొకరు కోపకషాయిత నేత్రయై, "చాలు! చాలు! మీ మాటలూ మీరూనూ! ఆ నా ప్రియుడు నిన్నొకతె నా దగ్గరకు దూతికగా పంపించినాడు! నీ చేతనే కదే అంగజ సంధికార్యం నడిపించినాడు! నీలే! అప్పుడు నువ్వు దీనిముఖం చూడలేదు. సాక్షాత్తూ తుమ్మెల్లో ప్రొద్దుకూకినట్లు వుంది. అప్పుడు అది ఇట్లా మాట్లాడిందా! ఇట్లా తల వెంట్రుకలు విరబోసికొని గణాచారి వేషం వేసిందా! ఇది చూస్తూ వుండగా వాడు, ఆ కృష్ణుడు, నన్ను ఎలయించి, ఈ యమున ఒడ్డుకే గదే తెచ్చినాడు" అంటూ ఇంకా ఏమో చెప్పబోతూ వుండగా, ఇంకో గోపిక అవును! "అవును! నిన్ను ఎలయించి తెచ్చి నట్టడవిలో వదలి పెట్టి వదలి, నా వెంట పడినాడు. అప్పుడు నువ్వు గొల్లున ఏడ్చినావు. ఆ కృష్ణుడు గలుమని నవ్వినాడు. నేను కొంచెం బింకం పోయినాను. వాడు నన్ను అమాంతం ఎత్తుకొని స్కంధంమీద వహించి ఆ మల్లెపొద మాటుకు పరుగు పెట్టినాడు. నువ్వు మా వెంటనే వచ్చినావు. నిన్ను శిఖరమున ఇరికించి, నన్ను మధురంగా, అధరాన్ని విచ్చి, ముచ్చటతో ఇచ్చ వచ్చినట్లు చుంబించినాడు కదే!" అంటూ వికటహాసం చేసింది.

ఇట్లా గోపికలు ఉన్మాదజాడ్యలై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. శ్రీకృష్ణానురాగవ్యథితలై, విభ్రమేక్షణలై, మనోరమాలాపవిహార విభ్రమ భ్రమితలయి, ప్రమదలయి, క్షిప్తచిత్తలయి, శ్రీకృష్ణదేవుడు ఏమయినాడా, ఏ దారిని పోయినాడా, అని విచిత్ర వేదనాభారముతో, నానావిధ విచేష్టలకు పాల్పడుతున్నారు. ఇంతలో శ్రీకృష్ణుణ్ణి నిందిస్తారు. ఇంతలో "కృష్ణా! ఏమయి పోయినావు" అని ఘోరముగా విలపిస్తారు. ఇంతలో అనిమిత్తంగా నవ్వుతారు. ఇంతలో అసంబద్ధమైన ప్రలాపాలకు దిగుతారు. ఇంతలో ఉపశమిస్తారు. ఇంతలో కూర్చుంటారు. ఇంతలో లేస్తారు. ఇంతలో పరుగులు పెడతారు. ఇంతలో తమలో తాము ఏదో గానంచేస్తారు. ఇంతలో తమలో ఏదో గొణుక్కుంటారు. ఇదిగో కృష్ణుడు ఇక్కడ నడిచినాడు. ఈ పాదములు అంకితములై ఉన్నచోట్ల ధూళిగూడా శిరోధార్యమే అవుతున్నది—అనుకుంటూ ధూళిజంతో అంగరాగకల్పనకు దిగుతారు. కృష్ణుడు ఏమైపోయినాడు; అతడు కన్పించటంలేదు; ఈ సౌందర్యం మాకు దేనికి,—అంటూ శరీరాన్ని నిందించుకుంటారు. శరీర సౌందర్యాన్ని అభిశంసించుకుంటారు. ఇవిగో శ్రీకృష్ణనిర్మాల్యములు; ఇవి ఎంత పుణ్యం చేసికొన్నవోగదా! శ్రీకృష్ణుని శరీర స్పర్శవలన కలిగిన సౌఖ్యం ఈ నిర్మాల్యాలకు ఇంకా తగ్గలేదు—అనుకొంటూ సమీపక్షితినిపతిత తృణకుసుమాంకురాలను, శిరస్సునందు, కంఠమునందు, స్తనములమధ్యమున ధరిస్తారు. ఇష్టజన వియోగవిధురాసు ధికశోకాభిభూతలై, అచేతనలై, అనవసిత చేష్టానుకరణ జాడ్యలై, నష్టమనస్కలై, నిష్ఠురమైన కష్టాన్ని పొందుతూ శ్రీకృష్ణమన్మథబాధా నికృష్టి చేత అనిష్టచిత్తలై, శ్రీకృష్ణగతిస్మిత ప్రేక్షణ భాషణ ప్రతిరూఢమూర్తులై, కృష్ణుణ్ణిపోలి విహారము, కృష్ణుణ్ణి పోలి విలాసము, కృష్ణుణ్ణి పోలి క్రీడనము, కృష్ణుణ్ణిపోలి విధమును నలుపుతున్నారు. "నీవే! కృష్ణుడంటే ఎవరో అనుకొంటున్నావు! నేనే కృష్ణుణ్ణి" అంటూ ఒకరితో ఒకరు, చెప్పుకొంటున్నారు. ఒకరికి ఒకరు నివేదించుకుంటున్నారు. నీకు ఇది అంతా విభ్రమాన్ని కలిగించింది. నీల అప్పుడు ఒక విచిత్రమైన పనిని చేసింది. అదికూడా వారిని పోలి ఉన్మాదాన్ని నటిస్తూ, ఇష్టనాశం చేత బాధపడుతున్నట్లు నాట్యంచేత ప్రకటిస్తూ, చిత్తవిభ్రాంతిని పొందినట్లు హస్తవిన్యాస, పదవిన్యాస, శరీరవిన్యాసములచేత నిరూపణం చేస్తూ, అంతర్వ్యక్తతరంగా పాణిద్వంద్వాన్ని బంధించి, శ్లిష్టాంగుష్ఠద్వయంగా ముకుళహస్తాన్ని పట్టి, వియోగాఖ్యమైన చలితాన్ని పదవిన్యాసరేఖలో ప్రకటించి, అంతలో ఒక్క చేతితో హంసాస్యాన్ని పట్టి, అంతలో దాన్ని ముకుళహస్తంగా మార్చి, దేవుడాదిక నిరూపణంచేసి, మరో పాణితో శిఖరహస్తం పట్టి, విల్లువాడగను తున్న లక్ష్యాన్ని ప్రకటించి, అంతలో దాన్ని కర్తరీహస్తంగా మార్చి, దారికన్పించనిరీతిగా ఉత్సాహాన్ని నిరూపించి, శిరస్థానాధోభాగంలో మయూరహస్తాన్ని పట్టి, అంతలో బాష్పపూరాన్ని ప్రకటించి అనిమిషదృష్టియై, నాట్యంచేసి కూర్చున్నదై, దీర్ఘనిశ్వసితాన్ని చేసి, ధ్యానాన్ని నటించి అంతలో పెద్దపెట్టున ఏడుస్తున్నది పోలె రోదనంచేస్తు ఉన్మాదనాట్యమంద్యంగా కాళ్ళ అందియలు ఘల్లుఘల్లుమనటంతో, చేతుల కంకణములు ఝణంఝణలుగా గోపికల దృష్టి తనవైపునకు తిరుగునట్లు చేసుకొన్నది. దాని ఆ అవస్థను చూచి, నిజమనుకొని గోపికలు, "ఇదేమి నీలీ! ఇట్లా అయిపోయినావు?" అంటూ దానిని ఓదార్చారు. అంతలో "నీలే! నీవు కూడా మావలెనే ఈ కృష్ణుణ్ణి గూర్చి తాపం చెందుతున్నావు. రా! ఇదిగో వనం. ఈ వన[illegible] వల్లి ఏడిపించటానికి ఆ కృష్ణుడు అందులో దాగుకొని వుంటాడు. చెట్టు చెట్టును అడుగుదాము, కొమ్మ కొమ్మను అడుగుదాము ప్రతిలతను ప్రార్థిద్దాము ఎక్కడికి పోతాడు ఈ కృష్ణుడు! రా! మేము ఈ కృష్ణుణ్ణి వెదికి పట్టుకుంటాము కదా!" అని దాన్ని అనునయించారు. తాను ఎంత చేసినా వారిలో ఉన్మాదం తగ్గలేదు. కాని ఇది గ్రుడ్డిలో మెల్లగా వుంది. "సఖులారా! అట్లాగే వెదుకుదాము, పదండి" అంటూ నీల వారిని అనుసరించింది.

"హే గోవిందా! నువ్వు ఎక్కడికిపోయినావు? ఏ చెట్టులో దాక్కున్నావు? లేకపోతే ఆకాశంలోకి ఎగిరిపోయినావా? నువ్వు సర్వభూతములలోను ఉండేవాడివి. బహిరంతర వ్యాప్తుడివి. నువ్వు ఎక్కడవున్నావు? హే వనస్పతులారా! మీరు చెప్పరయ్యా! కృష్ణుడు ఎక్కడవున్నాడు?" అంటూ ఉన్మత్తులై వనం వనం తిరిగినారు. ఒక వనంనుంచి ఇంకో వనం చేరుతూ చెట్టు చెట్టును ప్రశ్నిస్తూ పరిభ్రమించారు. ఓ అశ్వత్థమా! ఓ ప్లక్షమా! ఓ న్యగ్రోధమా! ఈ కృష్ణుడు నీకేమైనా మీకు కనబడ్డాడా! వాడు వట్టి ఉక్కువుడు. మమ్మల్ని కనుమోసి ఏడిపిస్తున్నాడు. ప్రేమాపాంగావలోకన విలాసాలతో ఆ పాటచ్చరుడు మా హృదయాలను దొంగిలి, పారిపోయివచ్చినాడు. ఓ కురవకమా! మాయందు నీకు దయలేదా? ఓ అశోకమా! మా శోకాన్ని నీవు హరించలేవా? ఆ కృష్ణుడు చిన్నప్పుడు నవనీతచోరుడని పేరు పడినాడు ఇప్పుడు వ్రజస్త్రీ హృదయ హైయంగవీనములను దొంగిలించుచు

వచ్చినాడు. మీకు కనిపించినాడా? ఓ పున్నాగవృక్షము లారా! ఆ కృష్ణుడు, పున్నాగవందితుడు, మీకు కన్పించే ఉంటాడు. మాకు చెప్పరానంటున్నారా. మీరు కూడా వానికి పోలె కతినమైన హృదయాలు కలవాళ్లు. అందుకే ఇట్లా స్థావర జన్మలైనారు. ఓ తిలకవృక్షమా! నువ్వన్నా చెప్పు. తిలక నిటలుడైన ఆ కృష్ణుడు ఏమైనాడు? ఈ కురవకాదివృక్షాలు పుష్పసంభరితములై, బహూపకారకములై, ఒప్పు మిగులుతున్నాయి. నీలే! వీటిని అడిగి చూద్దాము. అంబరి గర్వాలను హరించే నవ్వు కలవాడు, శ్రీకృష్ణుడు, ఇట్లా వచ్చాడు; మీకు కన్పించాడా? ఓ నాగపున్నాగచంపకములారా! మీరైనా చెప్పండి! ఆ మానినీ మన్మథుడు ఇట్లా వచ్చినాడేమో; మీకు ఎవరికీ మాయందు దయ లేదులాగె వుంది. నీలే! ఈ తులసి కల్యాణి, గోవిందచరణప్రియ. ఈ తులసీ అళితవుడు అతిప్రియుడు శ్రీకృష్ణుని మన్ననకు పాత్రమైన ఓ తులసీ! నీవు ఆ కృష్ణుణ్ణి చూచినావా? వాడు నీదగ్గరకు రాలేదా? ఆ గోవిందుని చొప్పు ఎమిటో ఎరిగించి మాకు అందింపగదవే! గుణాతిరేకంచేత సంభ్రమభావాన్ని వహించి ఈ మల్లికలు, ఈ జాతి యూథికలు, ఈ మాలతులు తలలూపుతూ మనల్ని రమ్మని పిలుస్తున్నట్లు ఉన్నాయి. వీటిని అడిగి చూద్దాము. ఓ మల్లియలారా! మా ప్రియుడు నల్లనివాడు; అందగాళ్లలో అందగాడు; పద్మనయనమ్ములవాడు; మకరందాన్ని బోని కృపారసాన్ని పైన చిల్లుతూ వుండేవాడు; ఎప్పుడూ నవ్వు రాజిల్లుతూ వుండే ముఖం కలవాడు; వాడు ఇప్పుడు చెల్వల మానధనములను దుల్చి పారిపోయివచ్చినాడు. వాడు మీ మాటున దాగలేదు కదా? దాగితే చెప్పండి. హేమాలతీ! మల్లికే! జాతియూథికే! కరస్పర్శమాత్రంచేతనే, ప్రీతిని జనింపజేసినవాడు. వాణ్ణి మీరు చూశారా! అయ్యో! నీలే! వాడు ఇక్కడకూడా లేడే! ఈ చూతములూ, ఈ ఆమ్రములూ, పరార్థభావికములు. పరులకు మేలు చేయడంకోసమే జన్మ ఎత్తినవి. ఇవి సర్వప్రాణి సంతర్పకాలు. వీటిని అడిగి చూద్దాము. ఓ చూతమా! ఓ ప్రియాళూ! ఓ పనసా! ఓ కోవిదారమా! ఓ జంబీరమా! ఓ బిల్వమా! ఓ బకుళమా! ఆమ్రమా! కదంబమా! నీపమా! ఓ ఇంకా అన్యములైన, పదార్థదివికములైన వృక్షములారా! యమునా కూలంలో తీర్థవాసులను పోలిన మీరు. శూన్యచేతనుడు, రహితాత్ముడూ అయిన, శ్రీకృష్ణ మన్మథుని, పారిపోయిన మార్గాన్ని గూర్చి చెప్పగలరా!


అదె నందనందనుడంతర్హితుండయ్యె
పాటలీ తరులార! పట్టరమ్మ!
హేలావతుల కృష్ణ! ఏల బాసితివని
యైలేయ లతలార! అడుగరమ్మ!
వనజాక్షు డిచటికివచ్చి దాగడుకదా!
చూతమంజరులార! చూడరమ్మ!
మానినీ మదనుతో మా రాక యెరిగించి
మాధవీ లతలార! మనుపరమ్మ!
జాతి నతులబాయ నీతియే హరికని
జాతులార! దిశలఁజాటరమ్మ!
కదళులార! పోయి కదలించి శిఖిపింఛ
జూటుదెచ్చి కరుణ జూపరమ్మ!!

అమ్మా ధరిత్రీ! నీవు ఏమి తపస్సు చేసుకున్నావు. కేశవాంఘ్రి స్పర్శోత్సవంచేత ఉత్పులకిత అంగరుహవై ప్రకాశిస్తున్నావు. నీకు ఈ ఉత్సవం ఎట్లా కల్గింది? శ్రీకృష్ణుని అంఘ్రి సంభవం గదా ఇది. ఇప్పుడు ఈ అంఘ్రిసంస్పర్శ ఏతదేకమాత్రంగా ఉన్నదే! అందుచేత ఇంత ఉత్సవాన్ని పొందుతున్నావా! కాదు. కాదు. ఈ కృష్ణుడు ఉరుక్రముడై, త్రివిక్రమావతారంలో తన పాదంచేత నిన్ను సర్వము ఆక్రమించుకున్నాడు. అంతేనా! అహో! కాదు. కాదు! అంతకుపూర్వం ఈకితవుడు, వరాహవపువు, నిన్ను పరిరంభంలో పట్టుకున్నాడు. అందుకే నువ్వు ఇట్లా ఉత్పులకిత అంగరుహవై ప్రకాశిస్తున్నావు. కిటియై కౌగిట చేర్చడము. వటుడై కరిల్లి కొలవడము. ఇప్పుడు కృష్ణుడై ఇక్కడ పదచిహ్నములను యిడటము — ఓహో! నువ్వు ఏమి పుణ్యం చేసుకున్నావమ్మా! ధరిత్రీ! ఏమి తపము చేసుకున్నావమ్మా! నీలే! ఈ హరిణం అటు చూపులు ప్రసారిస్తున్నది. ఇది కృష్ణుణ్ణి చూచి వుంటుంది. లేకపోతే అట్లా ఎందుకు చూస్తుందంటావు! హే ఏణపత్నీ! సుందరమైన ముఖము కలవాడు, సుందరమైన బాహువులు కలవాడు. సుందరమైన నవ్వులు కలవాడు, నీకు కన్పించినాడా? కాంతయొక్క అంగసంగతి చేతనే లక్షణాలన్నీ తనయందు కలవాడు, నీముందునుంచి వెళ్ళినాడా? కాంతాంగ సంగము కుచకుంకుమ రంజితమైన కుందకుసుమస్రజం మెడలో గలవాడు, వాడు, నీకు కన్పించినట్లే వున్నాడు. నీ చూపులలో ఆ సంతోషం కన్పిస్తున్నది. ఇక్కడ హారికంధర దామగంధం అడరుతున్నది. నీవు ఆ కృష్ణుణ్ణి చూచినట్లు తెలుస్తున్నావు. ఆ కృష్ణుని జాడ నీవు మాకు చెప్పరాదా!

ఆ మాటలు విని ఆ హరిణపత్ని ఒక్కసారి వారికంక వితిరి చూపులు చూచి, తత్తరిల్లి, ఉన్మాద స్త్రీ చిత్తాన్ని పోలి, పరుగు పెట్టింది. గోపికలు మదోన్మాద చిత్తలై ఆ వనంలో పరిభ్రమించారు. ఫలభారావనతములైన తరువులను చూచి, ప్రియాసహితుడైన శ్రీకృష్ణునకు అవి ప్రణామం చేస్తున్నట్లు భావించి, విహ్వలచేతస్కలై, తన్మనస్కలై, ఇట్లా వాపోయారు: తన బాహువులను ఒక్క సుందరి భుజములమీద చేర్చి, చేత పద్మం పుచ్చుకొన్నవాడై, ఆ కృష్ణుడు, ఈ మార్గంగా సంచరించాడు. రామానుజుడైన వాడు తులసీమాలలు ధరించి వున్నాడు. పద్మపత్రామోదము, తులసీగంధము, ముక్కులకు ఎక్కి ఈ తుమ్మెదలు, అతని వెంట చరించినవి. ఆ కృష్ణుడు ఇంతకుముందు ఇక్కడనుంచి కదలిపోయినాడు. అందుకే ఇక్కడి చెట్లు ఇట్లా నతశిఖరంగా ప్రణామం చేస్తున్నవి, చేస్తున్నట్లే వుండిపోయినాయి. ఆ కృష్ణుని ప్రణయావలోకనసామర్థ్యం ఎవ్వరిని సుగుణను చేయదు! నీలే! ఈ మాలతిని చూచావా? అది ఆ వనస్పతిని గట్టిగా కౌగలించుకొని వదిలిపెట్టడం లేదు. ఇది ఆ కృష్ణుణ్ణి తప్పకుండా చూసేవుంటుంది. దాని పుణ్యం పుచ్చింది. అసలు ఆ కృష్ణుడు కూడా దీన్ని అట్లా అంటీ అంటనట్లు ముట్టుకొని వుంటాడు. స్వపతిసంగమంవల దీనికి ఇంతటి చొక్కు కల్గడం సహజం కాదుగదా! ఓ మాలతీ! నీ భాగ్యమే భాగ్యము! ఆ కృష్ణుడు నిన్ను తగిలినాడు. వానిచేత నఖక్షతాన్ని పొందిన దానివిపోలె, అందుకే ఇట్లా నీవు పుల్పులకవై మైమరచి ప్రవర్తిస్తున్నావు నీలే! ఇప్పుడు ఏమిచేద్దాము? ఈ ఉక్కివుడు కన్పించడే? ఏమైనాడు? అందులో కొందరు పభావ్య స్వపిత చిత్తలై విహ్వల రోదనం చేశారు. నీలకు వారిపై విక్కటమైన జాలికల్గుతున్నది. స్వామి ఎందుకు ఇట్లావీరిని అల్లరిపెడుతున్నాడు? దానికి అర్థంకావడంలేదు. ముందు చిక్కినట్లు తోచినవాడు, అంతలో చిక్కకుండా పోయినాడు. ఇప్పుడు ఏమిచేయడము? ఎట్లా వీరిని ఓదార్చడము?

అంతకంతకు గోపికల స్థితి పరమ దయనీయంగా రూపుపొందుతున్నది. వారిలో ఉన్మాదం విచిత్రమైన పద్ధతులలో ప్రకోపం చెందుతోంది. ఇంతవరకు ఇట్లాచెట్లుచెట్టును, పుట్టపుట్టను అడుగుతూ, ప్రశ్నిస్తూ, అరిస్తూ వచ్చిన గోపికలు ఇప్పుడు మరీ అతి పిచిత్తలై, కృష్ణాన్వేషణకాతరలై, అతివిహ్వలలై, ఆ ఉన్మత్తస్థితిలో, తదాత్మభావాన్ని భజించి, కృష్ణానుకరణ, కృష్ణలీలానుకరణ దిగ్ధమనస్కలై, చలిస్తున్నారు. చరిస్తున్నారు. పూతనయై ఒక్క

(43-వ పేజీ చూడండి)



అద్దంలోని బొమ్మ

శ్రీవిరించి*

సన్నజాజిపూలు తలలో పెట్టుకుని సన్నగా కూనిరాగం తీసుకుంటూ ఒకచోట కూలబడింది కమల. ఇంతలో వంటింట్లోంచి అమ్మ కేక వేసింది. పరుగెత్తుకుంటూ ఒక క్షణంలో వంటింటి గుమ్మం దగ్గర నిలబడింది.

'ఏమిటే అల్లా నించున్నావ్? అవతల పిన్నిగారు పిలుస్తున్నారు, వినపట్టంలా?' అంది అమ్మ.

'ఎవరూ? పిన్నిగారా? వినపళ్ళే అమ్మా! వెళ్ళినా సుందు—' అంటూనే కమల పక్క వాటాలోకి పరుగు తీసింది.

"పిన్నిగారూ, పిలిచారా?" అంది.

రాధమ్మగారు జడ వేసుకుంటూంది. 'అవునే, ఏమీ తోచక, యేం చేస్తున్నావో చూద్దామని పిలిచాను. కూచో—' అంది. కమల కూచుంది.

'నేనూ ఇప్పుడే జడ వేసుకున్నాను పిన్నిగారూ! ఇంట్లో నే కూచుని యేం చేద్దామా అని ఆలోచిస్తున్నాను. ఇంతలో మీరు పిలుస్తున్నారని అమ్మ చెప్పింది. వంటయిందా పిన్నిగారూ'!

'ఆ. అయింది. ఇంక చీకటి పడడమే తరువాయి. మీ బాబాయిగారు రావడంతోటే యింత తినడం, నిద్దరోవడం' అంది రాధమ్మగారు. కమల మెల్లిగా నవ్వింది.

'అవునుగాని కమలా' మొన్న వచ్చిన సుందరరావు సంబంధం యేమయిందే...' కమల సిగ్గుగా తల వొంచింది. 'ఏమోండి, పిన్నిగారూ. నాకు తెలీదు' అంది.

'ఏం నంగనాచివే, కట్నందగ్గరే ఇంకా మాటలు నడుస్తున్నాయని మీ అమ్మగారు చెప్పార్లే' అంది రాధమ్మగారు, జడ వేసుకోవడం పూర్తి చేసుకుంటూ.

'మరి తెలిసే అడుగుతారేం?' పెంకెగా, కొంటెగా అంది కమల.

'అబ్బాయి నీకు నచ్చాడే కమలా!'

'మీరటా మాట్లాడితే నే వెళ్ళిపోతా బాబూ' అంటూ కమల లేచింది.

'ఒసి నీ సిగ్గు సంగతరగ! కూర్చోవే— యేం వేషాలు వేస్తావు గాని—' అని రాధమ్మ పిన్నిగారు కమల భుజం పట్టుకు కూర్చోబెట్టారు.

'మరి మీ రట్లాంటి మాటలంటే'—

'ఏమన్నానే, మరి చోద్యం. పోనీలే నీ కంత ఇష్టం లేకపోతే అలాగే మానివేస్తాను. నీ మొగుణ్ని గురించి నాకెందుకు గోల!'

కమల యేం మాటాడలేదు.

రాధమ్మగారే మళ్ళీ 'ఏమే! నీకు డాక్టర్ కావాలా? లీడర్ కావాలా? లాయరా?' అంది.

కమల ముందు జవాబు చెప్పకూడదనుకుంది. కాని కొంటెతనం చూపుదామని 'యాక్టర్ కావాలి!' అంది.

'అది సరిగా! మగవాళ్ళందరూ యాక్టర్లే!' అంది రాధమ్మ— కమల బుగ్గ పొడుస్తూ.

'లేకపోతే యేమిటి పిన్నిగారూ! మీరు కూడా!'

'అయితే పిల్లవాడు అంత ఎఱ్ఱగా లేడు కదా—'

—కమల ఈసారి చెప్పకుండానే పరుగెత్తుకు పోదామనుకుంది. ఈ సంగతి ముందుగానే గ్రహించిన రాధమ్మగారు మటుకు ఆ ప్రయత్నం సాగనీయలేదు.

'పోనీలే— మొగుణ్ణిగురించి నీలో నీవే ఆలోచించుకో. నాకు చెప్పక్కర్లేదులే' అంది—ఆమె.

కమల మరింత సిగ్గుతో ముఖం క్రిందికి దించుకుంది. ఒక్కసారి కళ్ళుమూసుకుని అంతర్గతంగా చూచుకుంది. మొన్న పెళ్ళిచూపులకు వచ్చిన సుందరరావు కళ్ళల్లో మెదిలాడు.

కమల ఆశ్చర్యపోయి కళ్ళు తెరిచి చూచింది. రాధమ్మపిన్నిగారు జడ వేసుకోవడం పూర్తిచేసి రిబ్బన్ చుట్టుకుంటోంది. తనవేపే చూస్తోంది. లోతుగా చూస్తున్న ఆమె కళ్ళలోకి చూస్తుంటే యెందుకో కమలకు భయం వేసింది.

'ఏమిటి పిన్నిగారూ అట్లా చూస్తున్నారు?' అంది.

ఆమెగారు మెత్తగా నవ్వింది. 'నీ చేష్టలు చూస్తుంటే నవ్వుగాక మరేం వస్తుంది?'

కమలకు అర్థం కాలేదు. తనేం అనుచితంగా ప్రవర్తించలేదే!—అనుకుంది.

ఏం మాటాడాలో తెలీకుండా పోయింది. ఇంతలో పిన్నిగారే మళ్ళీ 'కమలా, నిజంగా చెప్పు—' అంది.

'ఏమిటండీ' అంది కమల బిక్కపడ్డట్టు.

'నీకు డాక్టర్నే చేసుకుందామని ఉందా?'

—సుందరరావు యం. బి. బి. యస్. ఫైనలియర్ చదువుతున్నాడు. అమ్మాయి ఈ కుర్రవాడంటేనే కాస్త తల వూపుతున్నట్లు వున్నదని కమల అమ్మగారు ఆమెతో చెప్పారు.

'పిన్నిగారూ! మీరు పెళ్ళికొడుకు మాట్లాటం మానెయ్యకపోతే నేను మీతో మాట్లాడ్డం మానేస్తాను' అంది కమల కాస్త సీరియస్ గా ముఖం పెట్టి.

రాధమ్మ పిన్నిగారు నవ్వింది. నవ్వుతూనే 'ఎన్నాళ్ళు మానేస్తావులే. ఆ మూడుముళ్ళూ పడేవరకేగా! తరవాత ఎవరికోసం మాటాడిస్తావు!' అంది.

పిన్నిగారు పెళ్ళిప్రస్తావన మానెయ్యదని కమలకు బోధ అయింది. తక్షణమే అక్కణ్ణించి లేచిపోదామనుకుంది. 'కాని అట్లా లేచిపోతే యేమన్నా బాగుంటుందా? పిన్నిగారు యేమన్నా అనుకోరూ?' అనుకుంది. అయితే కూర్చున్నకొద్దీ ఆమె పెళ్ళికొడుకు మాటే అడుగుతారు. అప్పుడింకేం చేసేటు? ఆమెగార్ని కాస్త యీ దారి తప్పించి మాట్లాడిస్తే?

ఆమాట ప్రస్తావం కోసం ఎంతో కాలంగా వేచివున్నట్టు 'పిన్నిగారూ, పిన్నిగారూ. మొన్న సినిమాకు వెళ్ళాం మాచారూ. అందులో ఇద్దరు కొత్త యాక్టరున్నారండీ' అంది. 'కొంపదీసి నువ్వా యాక్టర్ని గాని ప్రేమించలేదు గద!' అంది పిన్నిగారు.



మళ్ళీ కథ మొదటికి వచ్చింది — అనుకుంది కమల. 'ఛీ! ఆపేయాక్టరండీ!' అంది విసుగ్గా.

'ఆ యాక్టరు వుండగా కమలా! వాళ్ళు యాక్టరెస్ లా అయిపోతారు' అంది పిన్నిగారు; కొంపొజిషన్ పుస్తకాలు దిద్దే ధోరణిలో.


ఏమయితే యేంలాభం, కమల ఎత్తు పారనీలేదు. మళ్ళీ సంభాషణ పెళ్ళిళ్ళ వైపు ప్రేమ వైపు వెళ్ళింది.

'ఇంటో అమ్మ పిలుస్తూన్నట్టుందండీ ఎందుకో కనుక్కు వస్తాను' అంది కమల. పిన్నిగారు తలవూపింది. కమల ఒక్క ఉరుకులో యింటో వచ్చిపడింది. అమ్మయ్య ఇవాల్టికి గండం గడిచింది. అనుకుంది. కాని యీ గండం యింకా యెన్నాళ్ళు గడవాలో — పిన్నిగారు చెప్పినట్లు ఆ మూడుముళ్ళూ పడేదాకా యిది తనకు దినదిన గండమే యేలా వుంది.

ఆ మూడుముళ్ళూ ఎంత తొందరగా పడతాయి — అనుకుంది కమల డాక్టరు సుందర్రావు — అబ్బ, ఆ పేరు వినగానే యెంత విశాలంగా వుండే నవ్వులో మంగళసూత్రం కట్టేసిస్తే యింత పక్కాటి పిన్నిగారు తనతో వేళాకోళాలు వెకవెక్కాలు చెయ్యటానికి వీల్లేదు. అప్పుడే తను డాక్టర్ సుందర్రావు అనేసుకుంటూంది మనస్సులో ఇంకా ఆ అబ్బాయి (?) ఫైనల్ ఇయ్యర్ చదువుతున్నాడు! ఇంకా పరీక్షకి వాళ్ళు కూర్చోలేదు. పరీక్ష కూర్చోవాలి పేపర్లన్నీ బాగా రాయాలి. ఫస్టుక్లాసులో ప్యాసు కావాలి. అప్పుడు తన వూళ్ళో ఆపరేటూళ్ళో నేనా? ప్రాక్టీసు పెడితే తన్ను జనమంతా డాక్టర్ సుందర్రావుగారి భార్య అంటారు! అబ్బ! తలుచుకుంటేనే యింత మధురంగా వుంది రేపు - రేపు - పిన్నిగారు చెప్పినట్లు, ఆ మూడుముళ్ళూ పడితే తను డాక్టర్ సుందర్రావు భార్య అయితే యింకెంత హాయిగా ఆనందంగా వుంటుంది తనకి! ఓహో మనస్సు యెక్కడో గాలిలో తేలిపోతున్నట్లుంది. ఆనందంలో కమల ఒకసారి కళ్ళుమూసుకుని ఆ స్వర్గసౌఖ్యం అనుభవించింది. కళ్ళు యిలా రెప్పలు వాల్చిందో లేదో ఆ సుందర్రావు ప్రతిమ అచ్చుగుద్దినట్లు కనిపించింది వెడల్పాటి నుదురు, ఉంగరాల జుత్తు, కోటేరు ముక్కు సన్నగడ్డం, అచ్చంగా అందంగా సుకుమారంగా వుంది. కళ్ళల్లో చిలిపితనం, చలాకీతనం తొంగి చూస్తున్నాయి. అబ్బ! ఎన్ని సార్లు తల్చుకున్నా తను వోరకంటితో రెండుసార్లు దొంగతనంగా చూసినరూపమే కనిపిస్తోంది సుందర్రావు నిజంగా సుందరుడే! ఇంతవరకూ చూసిన పెళ్ళికొడుకులందరూ ఒకెత్తు ఇతనో ఎత్తు అనిపించింది. మొట్టమొదటిసారి చూసినప్పుడే. ఆ విషయం, రెండోసారి చూసినప్పుడు ధ్రువపడిపోయింది కూడా! అందుకనే సుందర్రావంటే తనకు ఉత్సాహం హుషారు ఏర్పడ్డాయి. మనిషిలో చలాకీతనం, హుషారు చూచి, అంతేగాని వాళ్ళ ఆస్తి, అతని ఎం. బి. బి. ఎస్. చూచి కాదు. అవన్నీ తనకేం అవుతై?

పిన్నిగారు తన్ను వుడికించటానికి చూస్తోంది. తను సుందర్రావంటే ఇష్టపడ్డటు అమ్మ చెప్పిందట! అమ్మకసలు తను చెప్పిందా? అమ్మే గ్రహించింది! అంతే, చూపులు అయిపోయిన తర్వాత 'ఏమే ఏమంటావు?' అంది తనని లోపలికి తీసుకువెళ్ళి. ప్రతిసారీ యిది మామూలే. తను గిరుక్కున తల వెనక్కి తిప్పుకుని తన గదిలోకి వెళ్ళి ముసుగు బిగించుకొని పడుకోవడం మామూలే. కాని యీ




POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC

పోరి, యిలా చేయగలిగిందా? ఎలా చేస్తుంది ఆ విగ్రహమే తన కళ్ళలో, కనుపాపలో ప్రపంచంగా మెరుస్తూ వుంటే! మెల్లిగా వ్వి యింకొ నవ్వు పూర్తి కాకుండానే, అమ్మ వొళ్ళో వాలిపోయి ముఖాన్ని కనుపులో దాచుకుంది. ఎందుకలా చేసింది తను? ఏమో తనకే తెలుసు? అయినా యిప్పుడెట్లా తెలుస్తుంది? అప్పుడే యీ ప్రశ్న వేసుకుంటే బాగా తెలిసేదేమో! తెలిస్తేనేం, లేకపోతేనేం-జరిగిందది! పిచ్చిపిల్లా, నల్లని గదిలో కూచో' అంది అమ్మ వెనుకనే కాఫీ గ్లాసు పట్టుకొచ్చి చేతికిచ్చి. తను నాన్నగారి దగ్గిరకి వెళ్ళింది. నాన్నగారితో తనకు కొద్దిగా వినబడేటు 'అమ్మాయికేమో నచ్చినట్టే వుంది!' అని చెప్పింది. ఇది వరకంతా యేం అనేది? 'ఏమో! దానికి నచ్చినట్టు లేదు అయినా వాళ్ళకే ఆ అబ్బాయి అదో రకంగా కనిపించాడూ!' అనేది కదూ!

అప్పుడే అనుకుంది తను యీ సంబంధం తనకి తప్పకుండా నిశ్చయం చేస్తారని!

చూచుకోడం అయింది. ఊరికి వెళ్ళి రెండు సంగతీ ఉత్తరం వ్రాస్తామన్నారు.

ఊరికి అనటమేనా? మూడో నాటికల్లా వ్రాయనే వ్రాశారు. 'పిల్ల నచ్చింది. కట్నం కానుకలవిషయం మాట్లాడుకోవడానికి రాగలరు' అంటూ ఉత్తరం రానే వచ్చింది.

'ఆ! నచ్చకేం చేస్తుంది. రత్నంలాటి పిల్ల-' అంది పిన్నిగారు తనబుగ్గలు నిమురుతూ! ఏమిటో అమె రాగా తనను చిన్నపిల్లలా లాలిస్తుంది, అనిపించింది. అప్పుడు బుగ్గలు ఎగబాకాయి. సిగ్గు ముంచుకొచ్చింది. తను తన గదిలోకి పరుగెత్తి అద్దంలో ముఖం చూసుకోనిపక్క మీద వాలిపోయింది.

ఎలాగైతేనేం పిన్నిగారి దగ్గర్నుంచి తప్పించుకువచ్చి తన ఆలోచనల్లో కూరుకుపోయింది కమల. అద్దంముందు కూచుంది. అద్దంలో తన బొమ్మ కన్పిస్తోంది కొత్త. గట్టిగా చూస్తే ఆ సుందర్రావు బొమ్మ కనిపించసాగింది. మరి కొంచెం నిదానించిచూస్తే రెండూ కనిపించాయి. ఏమిటో చిత్రం! కమలకు సంతోషం. ఆనందం, అన్నీ వెల్లువగా వచ్చినాయి. ఉక్కిరిబిక్కిరి అయిపోతోంది.

అబ్బ! అందరూ తనవైపు కొంటెగా చూస్తుంటేమే! ఈ నాలుగు రోజులూ కొంచెం ఎటూ వెళ్ళకుండా తన గదిలోనే తల దాచుకుని కూర్చుంటే, ఆ తరవాత ఇంక తన్ని గురించి ఎవరికీ పట్టదు. తను శ్రీమతి సుందర్రావు అయినాక తన్నెవరూ ఉడికించలేరు. ముఖ్యంగా రాధమ్మ పిన్నిగారు.

కమల యిలా ఆలోచనా పరంపరలో వూగిసలాడుతోనే వుంది.

రాధమ్మ పిన్నిగారు 'ఏమండీ వదినగారూ ఏం చేస్తున్నారు' అంటూ లోపలికి వచ్చింది.

'రా తల్లీ!' రండి, రండి, కూర్చోండి' అంటోంది.

కమలకు తన గదిలోనుంచి వాళ్ళ మాటలన్నీ వినబడుతూనే వున్నై.

'అయితే వొదినగారూ! అమ్మాయి పెళ్ళి విషయం ఏం తేల్చారు? వాళ్ళేమన్నా దిగి వచ్చారా లేదా?' అంది పిన్నిగారు.

'లాంఛనాలన్నీ తగ్గించుకుంటాంగాని, కట్నం పదివేలకు తక్కువైతే లాభం లేదన్నారట వదినా!'

'మరి మీరేమన్నారు?'

'ఆయనగారు ఎంత ఎం. బి. బి. యస్. అయితేమాత్రం, పదివేలకట్నం గారవాలంటే తమాత్రం మా కెక్కడుందివదినా? పిల్ల నచ్చడం ప్రధానం అని ముందు అన్నారు గదా అని చూపులకి తీసుకువచ్చాం—'

'అయితే ఆ సంబంధం వొదులుకున్నట్టేనా?'

'అబ్బాయికి పిల్ల నచ్చిందట' అందుకని కట్నం కూడా అడిగినప్రకారమే యిచ్చేయమని అంటున్నారు!'

'పిల్ల నచ్చినప్పుడు, కట్నం విషయం యింత పట్టింపెందుకమ్మా వాళ్ళకి?'

'అచ్చం మేమూ పిల్లవాడి ప్రమేయంటే! కట్నం కానుకలన్నీ తండ్రిగారి ప్రమేయం! ఇద్దరిలో ఎవరిమాటకి విలువెక్కువంటారు?'

'నచ్చినసంబంధం నాలుగ్గాళ్ళకు వొదులుకుంటారా? -అయినా మీరెంత తగ్గమని చెప్పారు?'

'ఏకేమో అయిదు వేలకు పైసరాగినమ్మకూ చేతగానని ముందునుంచి పాటపాడుతున్నాను గదా వదినా! అంతకంటె యింకేంలేదు.'

'అయితే నిశ్చయంలాంటి సంబంధం వొదులుకుంటారా వదినగారూ!'

'అంతకంటే దారేమిటివదినా! పిల్లకి పిల్లవాడు నచ్చాడు. పిల్లవాడికి పిల్ల నచ్చింది. కానుమతే కట్నం అంత ఇవ్వ యత్రా నచ్చలేదు!'

'పాపం కమల యీ అబ్బాయంటే బాగా పడిందని చెప్పారుగా! ఏంబాధపడుతుందో'

'కలిసరాని దానికి బాధపడి మాటుకు ప్రయోజనం ఏమిటి వదినా! అయినా కన్నెపిల్ల దానికేం తెలుసు? అంతకంటె అందగాళ్ళని చూపిస్తే మరింత మురిసిపోతుంది! వాళ్ళ నాన్నగారు అప్పుడే మరో రెండు మూడు సంబంధాలు వాకబు చేస్తున్నారు' అంది కమల తల్లి.

కమల భగభగంగా కళ్ళు మూసుకుంది. చిత్రం! సుందర్రావు బొమ్మ కనబడ్డేదు. ఎవరి బొమ్మా కనబడలేదు. అంతా ఖాళీగావుంది నల్లగా ఎప్పటిలాగే వుంది. అనుమానం తీసి కళ్ళు తెరచి అద్దంలో చూచుకుంది. అక్కడా అంతే తనబొమ్మ కనిపించలేదు. మరింక కన్నీళ్ళేడు. ★

ప్రతిమ

భాస నాటక కథ

సప్తమ

రావణ సంహారానంతరం శ్రీరాముడు తిరిగి మునిజనారణ్యాన్ని చేరినాడు. ఆ మునివాస జనులు రామచంద్రుడు చేరగానే సంతోషాతిరేకమంతా సంతుష్టాంగి రించులె జయఘోషము చేసినారు- 'మహా భూవరా! సర్వజీవుల సర్వత్ర శాంతి సౌఖ్యాలు కలిగేటట్లు చేయ్యగుండలం నిర్విఘ్నంగా ఏలుకోవయ్యా' అని ఆశీర్వదించినారు. ఈ మునిజనారణ్యానికి పుష్పకంలో శ్రీరామచంద్రుడు రాగానే తాపసాంగనలు ఎదురేగి దివ్వెలొసగినారు. రావణాసి క్రూరద మర్పనుండి వెలువడిన మైథిలినిజూచి తాపసాంగనలు తలకొక విధంగా కుశల ప్రశ్నలు వేసినారు. 'కోమలా!' అని కొందరు 'బిడ్డా!' అని పెద్దలు 'సఖీ!' అని పరివారు. వయసుకు తగినట్లు మైథిలితో ముచ్చటలాడినారు. ఒక వృద్ధతాపసి ఇట్లన్నాడు "అమ్మా వైదేహీ! నిన్నొంటిగా చూడజాలను. మహానుభావుడైన శ్రీరామచంద్రుని పాదసేవ జేరి శర్వాణి ఎల్లకాలంకోకవలె ఈ మునిజనావాసానికి నీవు వనమహోత్సవం చేయవలెను సుమా."

సీతారాములు పూర్వనివాసస్థానమైన జనస్థానం అంతా కలయతిరిగినారు. పడ్డలతో పెంచిన వృక్షములను చూచినారు. భూమికి జానెడైనా వున్న మొక్కలు ఇప్పుడు మహావృక్షాలై తలవంపకత్తి మూసిపోసినవి. శ్రీరాముడు అటనొక తటాకము చూపినాడు. 'మైథిలీ! ఈ చెరువు ఒడ్డునే కదా నాడు నాయనగారి శ్రాద్ధ తర్పణానికి కాంచనపార్శ్వ మృగము కొనవచ్చినది' అన్నాడు. సీత భీతహరిణివలె గజగజ వణకిపోయినది. నాటి రావణుని రంకెను తలచి వణకిపోయినది! రాముడామెను అక్కున జేర్చుకొని "మైథిలీ! ఇది గతము భయమెందుకు?" అని అనునయించినాడు. ఇంతలో లోకపావనగౌరవముగా దిశలు, తెలవారినవి. కంధరాశులకు ఎండ కందిపోయినవి. శంఖనాదములతో తప్పెట మోతలతో ఆకాశంలో ఆనవ్యం మారుతూ అయోధ్య అయినోంది. ఇప్పుడు భరతుడు మహాసైన్యభారంతోను మునుగన్నులతోను తరలి వచ్చినాడు. రాముడెందుకు మిక్కిలి సంతోషించినాడు. అమ్మలు ముగ్గురికి రాముడు సీతా సహితుడై అభివాదము చేసినాడు. అమ్మలు ముగురు దీవించినారు. సీతాదేవిని దీర్ఘసుమంగలివి కమ్మని దీవించినారు. అంతట భరతుని రాముడు గాఢాలింగనము చేసికొన్నాడు 'నాయనా భరతా! నీవు దీర్ఘాయుష్మంతుడవై చిరకాలము వర్ధిల్లాలి. నన్ను గట్టిగా కౌగలించుకో దగ్గరకు రానీయవా?' అన్నాడు.

భరతుడు అన్నగారికి అభివాదము చేసి 'ఆర్యా! అనుగ్రహితుడను. ఈ శుభసమయమున నే రాజ్యభారం నీవు పరిగ్రహించుమని కోరినాడు. 'భరతా! ఆ దేమట య్యా?' అన్నాడు రాముడు కైకేయి దేవి రాముని తల మూర్కొని 'నాయనా ఇది చిరవాంఛితమే కదా' అన్నది. అంతట వసిష్ఠ వామదేవులతో అభిషేకము పురస్కరించుకొని శత్రుఘ్నుడు తరలి వచ్చినాడు. తిరిగి కైకేయి శ్రీరాముని చెంత కేగి 'నాయనా! నీవిప్పుడు ఆలస్యం చేయరాదు. అభిషేకము అంగీకరించు' అన్నది. శ్రీరాముడు ఆ మాటను శిరసావహించినాడు.

ఆజనస్థానంలోనే శ్రీరామ పట్టాభిషేక సంరంభము ప్రారంభమైనది. అఖిల మునిజనావాసం ఆనందనిలయమై సర్వత్ర విజయ ఘోషం వర్ధిల్లింది. జయహో! జయభద్రముఖ! జయశర్వ! జయరావణాంతక! అని వందిమాగధులు స్తోత్రము చేసినారు. మునిగణములు ఈ ముహూర్తమును తిలకించినారు. కైకేయి సంతోషాతిరేకంతో పొంగిపోయినది. పట్టాభిషిక్తుడైన రాముడు ఇప్పుడే జేజేల కోలాహలంలో మునిగిపోయినాడు. అంగి దశరథుడు "నాయనా! నీ సంకల్పబలాన ఇప్పటికి నాకీ రాజ్యప్రాప్తి కల్గింది. స్వర్గలోకంలో నుండి అయినా నిన్ను ఇప్పుడు ఆశీర్వదించుచు. ఊరంగంలో వుండు విను. సర్వశక్తిలో సర్వలోకములను ఏలే కోడానికి నేను ప్రయత్నిస్తాను" అని ఎలుగెత్తి ఆశీర్వదించినాడు. రాజ్యభారమును పరిగ్రహించిన శ్రీరామచంద్రుని వైభవానికి భరతుడు ఆనందభరితుడైనాడు. ధన్యచరితుడనని తలచినాడు. శత్రుఘ్నుడు నిజాభరితుడైనావని పొంగిపోయినాడు. అన్నగారి దివ్యమంగళ విగ్రహం దర్శించి 'ఆహా! రామచంద్రుడు కోతి వంటి నమానుని అందాలు పోహాలించుకొంటున్నాడు. మా కులభద్రతం వెలిగింది. వ్యాపించి శరీరంతో ఆయన సందర్శనం అపూర్వంగా ఉంది.' అనుకొన్నాడు. కైకేయి రామునితో 'నాయనా! ఈ మహోత్సవం అయోధ్యలో కూడా నేను చూడగోరుతున్నాను. ఇప్పటికే నేను నావాలాలసనైనాను' అని అనుకొన్నది.

తలచిన మాత్రాన అప్పుడు రావణ విమానమయిన పుష్పకము మింటినుండి దిగి వచ్చినది. శ్రీరామచంద్రుడు సబంధుమిత్ర పరివారముగా జనస్థానమును విడిచి అయోధ్యకు పయనమైనాడు. విభీషణ సుగ్రీవ నీలమైంద జాంబవద్ధనుమత్ప్రముఖులు శ్రీరామచంద్రుని వెట్లు అన్వయించినారు. 'ఈ వైభవంతో మా అదృష్టము. ఈ శుభోత్సవంలో మేము తరించినాము'.

పదునాలుగేండ్ల తరువాత శ్రీరాముడు పునః అయోధ్యా ప్రవేశము చేసినాడు. ఇప్పుడు అయోధ్య అయోధ్యవలె ఉన్నది. పటహాది వాద్యాలతో మారుమ్రోగుతూ, జనాలతో కోలాహలంగా ఉన్న అయోధ్య విజయసహితమైన మంగళ ఘడియకు సంసిద్ధమై యున్నది. శ్రీరామపట్టాభిషేకము మహావైభవముతో అయోధ్యలో జరిగినది.

ఇంతటి కోలాహలంలోనూ తొణుకులేని మహాత్ముని సద్భావంగా ఉన్న అంతఃపురంలో కైకేయి అంతరంగంలో ఆనందదీపం నిరంతరంగా నిశ్చలంగా వెలిగింది. ఆ వెలుగు ఆమె కన్నులలో ప్రతిబింబించింది. అది ఎన్న భరతుని మానస క్షేత్రానికి ఇహపరదాయకము మధురము అయిన రామాయణగాన ఆహ్వానము వినిపించింది.

ఇప్పుడు దేవతలు పుష్పవృష్టి కురిపించినారు. అందరి కన్నులలో ఆనందగంగ నిండిపోయినది. అఖిల భువనభవనం ఆనందనిలయమై పోయినది. ★

(ప్రతిమ ముగిసెను.)

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

8-6-60 మంగళవారం మొదలు 14-6-60 బుధవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రతి చిన్న విషయము సమస్యగా తయారవుతుంది. మీ ప్రయత్నాలకు తోటివారి ప్రోత్సాహం అంతగా కనుపించదు. తలకు మించిన బాధ్యతలవల్ల ఆందోళన కలుగుతుంది. క్రమపడి మీ మాటను నెరవేర్చుకుంటారు. వృత్తికి సంబంధించిన పనులలో ఇతరులతో పోటీ వస్తుంది. మొత్తంమీద ఏదో విధంగా జయం సాధించగలుగుతారు. శుభవార్తలు తెలుస్తవి. ధర్మకార్యాలు నెరవేరుతవి. అప్పులు చేయుతగిన సమయం కాదు. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. వృత్తి సంబంధమైన కార్యకలాపాలలో మీకు విశ్వాసం కలిగి ప్రయత్నం విరమించుకునే సమయంలో అనుకూలత కనిపిస్తుంది. 8, 9 తేదీలలో సుఖలోపం, కారణంలేని ఆందోళన.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ శక్తిమీద మీరు నమ్మకముంచాలరు. ప్రక్కవారి సహాయంతో అవకాశాన్ని వినియోగించుకోగలుగుతారు. ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన కాలం. బంధువర్గంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు సులభంగా నెరవేరుతవి. విలువగల వస్తువులకోసం సందర్భాలలో మీరు మోసపోయే అవకాశాలున్నవి. విరోధులు కొందరు మీమీద అపవాదులు ప్రచారం చేస్తున్నారని విషయం తెలుస్తుంది. ఈ వారం మొదటి భాగంలో మీ ఆరోగ్యాన్ని గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. ఇతరుల కార్యభారం క్రమక్రమంగా తొలగించుకోగలుగుతారు. 10, 11 తేదీలలో అకస్మాత్తుగా కలహాలు, వస్తునష్టము, శుభవార్తలు.

* * *

మిథునం:

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మనస్సులో ఎంత ఆదుర్దా ఉన్నా పైకి తెలియకుండా బుద్ధిబలంతో మీ అంతస్తును కాపాడుకుంటారు. ధనలోపంవల్ల ప్రయత్నాలు నిలచిపోయేటట్లు తోస్తుంది. భగవంతునిదయవల్ల తలపెట్టిన పనులు సక్రమంగా జరిగి సంఘంలో గౌరవం దక్కుతుంది. కొన్ని సమయాలలో మీతో ఉండేవారితో చిన్న చిన్న విషయాలలో కలహాలు వస్తవి. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. అధికారులవల్ల జరగవలసిన పనులలో ఆలస్యము, అసంతృప్తి కనుపించగల అవకాశాలున్నవి. వృత్తివ్యాపారాలలో సంతృప్తికరంగా ఉంటుంది. తూర్పు దక్షిణ దిక్కులనుంచి శుభలాభవార్తలు తెలుస్తవి. 9, 10 తేదీలలో సంతోషవార్తలు. ప్రయత్నలోపంవల్ల కార్యసిద్ధి. గొప్పవారితో మైత్రి.

గ్రహస్థితి

వృషభంలో సూర్య, శుక్రులు; మిథునంలో బుధుడు, సింహంలో రాహువు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు; మీన మేషాలలో అంగారకుడు, వృశ్చిక ధనుర్మకర కుంభాలలో చంద్రుడు

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 వ పా., పుష్యమి, ఆశ్లేష)

ఏ పని ఎందుకు చేస్తారో ముందు నిర్ణయము అనేది ఉండదు. దైవికంగా బంధుమిత్రుల సహాయంతో పనులు జరుగుతూ ఉండటంవల్ల ఫలితం సంతృప్తికరంగా పొందగలుగుతారు. కుటుంబంలో స్వల్ప విషయాలలో మాటపట్టింపులు వస్తవి. అనుకున్న ప్రయాణాలు నిలుపుకోవలసి వస్తుంది. బాహ్య ఆడంబరం పెరుగుతుంది. ఈ పరిస్థితియందున్నటువంటి వారి సహాయం లభిస్తుంది. స్నేహితుల నిమిత్తం మీ ముఖ్య కార్యకలాపాలను విరమించుకోవలసిన అవసరం కలుగుతుంది. వ్యవహారరంగంలో మీ ఊహలు కార్యరూపంలోకి వస్తవి. ధనసంబంధమైన లావాదేవీలలో నిర్లక్ష్యం లేకుండా ఉండటం అవసరం. 13, 14 లలో ఆదుర్దా కలిగే వార్తలు, సంబంధంలేని కార్యభారం.

* * *

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

* * *

వృత్తి ఉద్యోగాలలో ఉత్తమమైన అవకాశం వచ్చేటట్లు కనుపించినా ప్రతిబంధకాలు కూడా ఉన్నవనే విషయం మరచిపోవద్దు. ఈ సమయంలో మీరు యథార్థాన్ని, న్యాయాన్ని నిలబెట్టటానికి పూనుకుంటారు. అయితే తోటివారి తప్పు చెప్పటము అవసరం అవుతుంది. పోటీ అధికంగా ఉంటుంది. సాధ్యమైనంతవరకు భారమైన పనులకు పూనుకోకుండా ఉండటము మంచిది. ఆదాయం మామూలుగా ఉంటుంది. కుటుంబంలో సుఖసౌఖ్యాలు లభిస్తవి. మీ రహస్యాలు బయటకిపోవటంవల్ల కలహాలు వచ్చే సూచనలున్నవి. పుణ్యకార్యాలు అనుకూలిస్తవి. దుర్గాస్తోత్ర పారాయణంవల్ల మనోధైర్యము, వ్యవహార విజయము, 12, 13 లలో నీచులతో కలహాలు, దండుగఖర్చులు, అధైర్యము.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

శ్రమపడినందుకు సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. వృత్తివ్యాపారాలలో మీ యోచనలు ఫలిస్తవి. సంఘంలో ప్రాధాన్యం లభిస్తుంది. తరచు ఉష్ణ సంబంధమైన అనారోగ్య సూచనలు కనిపిస్తుంటవి. మీ ఆదాయానికి అంతరాయం వచ్చేటట్లు తోచినా దైవబలంవల్ల సకాలంలో ఫలితం చేతికివస్తుంది. సంతానమువల్ల సుఖసంతోషాలు లభిస్తవి. ముందుముందు విశేషంగా లాభించే పనుల నిమిత్తం ధనం ఖర్చుచేయవలసివస్తుంది. ఈ సమయంలో పదిమందికి సంబంధించిన పనులలో మీరు శ్రమపడినా తోటివారిని సంతృప్తిపరచలేకపోతారు. 8, 9 తేదీలలో నౌకరులు మొదలైనవారితో కలహాలు, ముఖ్యమైన వస్తువులు పోగొట్టుకోవటం.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మీరు ఉత్సాహంగా ఉన్న సమయంలో అన్ని ప్రయత్నాలు కలిసి వస్తున్నట్లే కనిపిస్తు ఉంటవి. తీరా కార్యరంగంలో దిగిన తరువాత సహాయం చేసినట్లు కనుపించిన పెద్దమనుష్యులు తప్పుకొంటారు. తోటి వారిమాటలకు ఉద్రేకపడటం మంచిది కాదు. సంఘంలో గౌరవం లభిస్తుంది. శ్రమకుతగిన ఆదాయం పొందగలుగుతారు. ఇంతకు ముందు మిమ్మల్ని విశేషంగా గౌరవించిన మనుష్యులు ఒకరిద్దరు కలహాలకు దిగవచ్చు. క్రొత్తమార్గాలలో ధనాదాయ ప్రయత్నాలు అనుకూలిస్తవి. వారం రెండవభాగంలో అకస్మాత్తుగా పిల్లలకు అనారోగ్యం చేస్తుంది. ఈ సమయంలో బంధువులవద్ద నుంచి ఒకప్రక్క అదుర్దా కలిగేవార్తలు, ఒకప్రక్క సంతోషవార్తలు కూడా తెలుస్తవి. 13, 14 లలో ఉత్తరదిక్కు నుంచి ధనాదాయం, వ్యవహారం అనుకూలత.

వృశ్చికం:

(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

ప్రతివిషయంలోను చిన్న చిన్న పేచీలు వస్తుండటంవల్ల కంటిముందు కనిపిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొనటానికి కూడా బుద్ధిపుట్టదు. ఆత్మీయులే ఈ సమయంలో మిమ్మల్ని చికాకుపరుస్తు ఉంటారు. గౌరవము నిమిత్తం, సత్కార్యాల నిమిత్తం విశేషంగా ధనం ఖర్చు అవుతుంది. బంధువులవద్దనుంచి కష్టవార్తలు తెలుస్తవి. సాధ్యమైనంతవరకు ప్రయాణాలు నిలుపుకొనటం మంచిది. మీరు శ్రమపడుతూ ఉంటే తమాషా చూడటంకోసం మిమ్మల్ని ఉద్రేకపరచే సలహాలను చెప్పేవారు దగ్గర చేరతారు. జాగ్రత్తగా ఉండండి. ఇతరులవద్దనుంచి రావలసినధనం సకాలంలో వస్తుందనుకోవద్దు. 12, 13 లలో క్రొత్తప్రయత్నాలు, మిత్రలాభం, గౌరవం.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా 1)

ఎదటివారిని సంతృప్తిపరచి వారివల్ల సహాయము, గౌరవము పొందగలుగుతారు. అనేక వ్యవహారాలలో మీ మాట సులభంగా చలామణి అవుతుంది. ఆదాయం పెరుగుతుంది. క్రొత్త విషయాలను గురించి మీ బుద్ధి చురుకుగా పనిచేయవలసిన సమయం. ఇతరులవద్ద నుంచి మీరు ఎదురు చూస్తున్న ధనం సకాలంలో వస్తుంది. పండితులతో మైత్రి లభిస్తుంది. కుటుంబంలో ఖర్చులు అధికంగా ఉన్నా, సంతృప్తి, సుఖము లభిస్తవి. కోర్టు కచేరీలలో విజయం సాధించగలుగుతారు. ఫలితంమాత్రం విశేషంగా ఉంటుందని అనుకోవద్దు. 12, 13 లలో శుభకార్యాలు, వృత్తిలో అభివృద్ధి.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా.
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఏ పని చేస్తున్నా మనస్సు ఇతర విషయాలను గురించి యోచిస్తు ఉండటంవల్ల పొరపాట్లు జరుగగల అవకాశాలున్నవి. అందుకు తగినట్లు శ్రమకు తగిన ఫలితం కనుపించక పోవటంవల్ల చికాకు కలుగుతుంది. అధికారులతో పేచీలు రాకుండా సర్దుబాటు చేసుకోగలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా ఉండదు. ప్రయాణం చేయవలసి వస్తుందని అనుకుంటారు. ఇతర కారణాలవల్ల నిలుపుకోవలసివస్తుంది. మీ ఆలోచనలు, సలహాలు మీ స్నేహితులు బాగా ఉపయోగించుకోగలుగుతారు. వారాంతంలో ధనాదాయం బాగుంటుంది. పశ్చిమ, ఉత్తర దిక్కులనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి 10, 11 లలో సంచారం అధికం, శుభవార్తలు, ఖర్చులు.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూ. భాద్ర 1. 2. 3.)

ముఖ్య కార్యకలాపాలలో ఉత్సాహవంతమైన సమయం. క్రమకరంగా ఉన్నా చురుకుదనంతో ముందుకు పోగలుగుతారు. ఇంతకు ముందు ఉంటున్న కలహాలు, పోటీలు క్రమంగా తొలగిపోతవి. పాతవారిని ఆదరాభిమానాలు. సహాయము దక్కగా లభిస్తవి. సంఘంలో మీ హోదా పెరుగుతుంది. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. మీరు క్రొత్తవారితో ప్రసంగించే సమయంలో అవతలివారి మనస్సుకు బాధకలుగకుండా చూచుకొనటం అవసరం. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాసే సందర్భాలలో అకస్మాత్తుగా పొరపాట్లు జరిగే అవకాశాలున్నవి. 8, 9 తేదులలో వృథా శ్రమ, నీచులతో కలహాలు.

మీనం

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

క్రమక్రమంగా మనస్సుకు, దేహానికి కూడా విశ్రాంతి లభిస్తుంది. మీపనులకు ఇంతకుముందున్నటువంటి ప్రతిబంధకాలు పూర్తిగా తొలగకపోయినా మార్గం కొంతవరకు సుముఖంగా ఉంటుంది. ధనాదాయం క్రమక్రమంగా పెరుగుతుంది. బంధువులు సహాయంచేస్తారు. కుటుంబంలో శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి డబ్బు అప్పు తీయటం పుచ్చుకోవటంవంటి సందర్భాలలో ముందు ముందు కలహాలకు దారితీయకుండా చూచుకోండి. ఇతరుల కలహాలలో జోక్యం కలిగించుకోవలసి వస్తుంది. వారాంతంలో విలువగల వస్తువులు కొంటారు. 11, 12 తేదీలలో గౌరవం నిమిత్తం శ్రమ, బంధువులవల్ల అపవాదులు.



వనితాలోకం

ఆనవాయితీలు

మన దైనందినజీవితంలో ఆనవాయితీలకు మంచి ప్రాబల్యం లభిస్తోంది. ఒక విధంగా దానికి కారకులం మనమే అని చెప్పాలి. ఆనవాయితీ అనే మాటవల్ల వెంటనే స్ఫురించే దేమిటంటే అది ఈనాడు సృష్టింపబడినది కాదని దానికి కొంత గతచరిత్ర ఉంటుందని బోధపడుతుంది. మన కుటుంబాలలోని పూర్వీకులు కొన్నిటి నాచరించాలని మరి కొన్నిటిని కూడదని నిబంధన లుంచి శాసించి మరి వెళ్లారు. వారుంచిన నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి, వాళ్లు ఏర్పరచిన ఆనవాయితీలను తప్పించే ధైర్యసాహసాలు మనలో చాలా మందికి లేవనే చెప్పాలి. మన ప్రాచీనులు కొన్ని నమ్మకాలవల్లనో, స్వానుభవంవల్లనో కొన్ని పనులు ఆయా కుటుంబాలలో జరగకూడదని శాసించి మరీ వెళ్ళిపోతారు. ఉదాహరణకు కొన్ని కుటుంబాలలో నెలతప్పిన ఆడపడుచులకు పుట్టింట్లో సీమంతంవంటి శుభకార్యాలు చేసే ఆనవాయితీ ఉండదు. అలాంటి వెందుకు లేదని అవతలివాళ్లు ప్రశ్నిస్తే వాళ్ళిచ్చే సమాధానము వాళ్ల కుటుంబాలలో ఏనాడు అలాంటి శుభకార్యాలు అచ్చుబాటు కాలేదని. అలాగే మరికొన్ని కుటుంబాలలో పండగలకు అల్లుళ్ళను ఆహ్వానించేందుకు ఈ ఆనవాయితీలే అడ్డుతగుల్తాయి. మా ఎదురింటి కమలమ్మగారింట్లో పరిస్థితి అల్లుళ్ళనాసలే పిలిచి పండుగ చేయడం అచ్చుబాటు కాదట. కాని అవతలవాళ్ళకిలాంటి ఆనవాయితీలు [illegible]గా వుంటాయి. ఇంతా ఎగెయ్యడానికి ఒక సాకుకాని మరేమికాదు అనుకొనేవాళ్ళుంటారు. వాళ్ళ ఆనవాయితీని వాళ్లు [illegible]గా పాటించటంలోనే ఆ పిల్ల అత్తవారు ఆగ్రహించడం ఇదారేండ్లు ఆ అమ్మాయిని సరిగా చూడకపోవడం నానా బాధలు పెట్టడం జరిగింది. 'పబ్బం ఖర్చవుతుందని మీకు పండుగ లచ్చిరావు' అని నానా మాటలా తేవారు ఆ కసికొద్దీ వాళ్లు మా కోడళ్ళకు శ్రావణమంగళవారాలు అచ్చిరావని దబాయించేరు. నిజానికి ఆ కోడలుకి తప్ప తక్కిన కోడళ్ళందరికీ నోచించారని వినికిడి.

ఆనవాయితీలను ప్రతిఘటించే ధైర్యస్థైర్యాలు ఇప్పటివారిలో ఉన్నా, ఇంట్లో ఉన్న ఏ ముసలిబామ్మో లేక మేనత్తో పనేమిటా వద్దని వారిస్తుంది ఐదుతరాల క్రిందట అలా ఎదిరించి చెయ్యటంవల్ల జరిగిన అనర్థాలను దృష్టాంతాలతో సహా ఏకరువుపెట్టి హడలగొడుతుంది. కాని ఆనవాయితీలమూలంగా పచ్చని కాపురాల్లో చిచ్చురగుల్తోంది. మొండిగా ఇంకా ఆనవాయితీలంటూ పట్టుకు కూచుంటే కొన్ని సందర్భాలలో కొంపలంటుకుంటాయి. ఎప్పుడో ఎవరికో ఏదో జరిగేయని ఆ ఆనవాయితీలను అక్షరాలా పాటిస్తుంటే ఇప్పటి తరంవాళ్లు చాలా చిక్కులకు లోనుకావలసి వస్తుంది. అయ్యో వారి కానవాయితీ లేదు లేకపోతే వారా పని ఆచరించేవారని అవతలివాళ్లు సహృదయంతో అర్థంచేసుకుంటే ఎట్టి ఇబ్బంది ఉండదు. లేకపోతే ఇచ్చిపుచ్చుకొన్నవాళ్ళమధ్య కలతలకు కావేషాలకు ఇవి కారణం అవుతాయి.

మా బంధువుల కుటుంబంలో ఒకళ్ళ ఇంటలో దీపావళికి అల్లుళ్ళను పిలిచే ఆనవాయితీ లేదు. ఎందుకు లేదు అని ప్రశ్నిస్తే ఏడుతరాల క్రిందట దీపావళికి అల్లుళ్ళను తీసుకొస్తే వాళ్ళయిళ్ళన్నీ పరశురామప్రీతి కావడం జరిగిందట. అంతే అప్పటినుంచి వరసగా కుటుంబాల్లో ఆ ఆనవాయితీ ఏర్పడింది. అప్పుడంటే వారు అగ్రహారాల్లో తాటాకు ఇళ్ళల్లో వుండేవారు ఏదో కర్మం కాలి అల్లుళ్ళొచ్చిన వేళావిశేషంలో నే కొంపలంటుకోవడం జరిగింది. కాని మూడు నాలుగుతరాల క్రిందటే చదువుకని ఉద్యోగాలకని అగ్రహారాలన్నీ విడిచిపెట్టి ఆయా కుటుంబాలవాళ్ళంతా పట్నాలకు తరలివచ్చేరు పట్నాలలో పెంకుటిళ్ళలో వుంటూ కూడా అలాంటి ఆనవాయితీని పాటించడంలో అర్థంలేదు. ఇలాంటి అర్థంలేని ఆనవాయితీలను అమలుచేసి అత్తవారిపైన అల్లుళ్ళకు తీరని ఆగ్రహం కలుగక మానదు. దీనికోసమని ఆ జన్మాంతం వారిరువురిమధ్య ద్వేషాలు, కక్షలు రేగుతునే వుంటాయి. దానికి అంతు అంటూ వుండదు.

ఆనవాయితీలు రకరకాలుగా వుంటాయి. మా బంధువు ఒకాయనకు ఏడుగురు అమ్మాయిలు. వాళ్ళింట్లో ఆనవాయితీ ఏమిటంటే అమ్మాయి నెలతప్పిందంటే ఏదో

(42-వ పేజీ చూడండి)

సరళ సలహా!

వేసవిలో పెళ్లిళ్లు ఎక్కువ జరుగుతాయి.

జంటలు జంటలుగా ఇంటింటా జీవితలతలు మారాకు తొడిగి పెనవేసుకుపోతాయి

అప్పుడు వేసవి అయినా వసంతంలా ఉంటుంది. సంయోగం మరి వసంతమే!

కాని సంయోగంలోని దినాలన్నీ క్షణాలుగా కరిగిపోగానే జీవికకు సంబంధించిన ఎడబాటు (తాత్కాలికంగానే అయినా) కలుగగానే అప్పటికి ఆషాఢం వచ్చినా తొలకరి జల్లు కురిసినా వేసవి లాగానే ఉంటుంది ఆ తపనకు అంతూ పొంతూ ఉండవు ఒకళ్ళను గురించి ఒకళ్లు ఎంతెంతో అనుకుంటారు. అనలేకపోతారు. పరస్పరం అక్కర ఎక్కువవుతుంది.

ఎడబాటును ఎదగనివ్వకండి. దీనికి పరిష్కారం తెచ్చేది ఎడబాటే. తిర్వాత ఏకం కావడానికి ఎడబాటు ఎవరికైనా అవసరమే!

తాంబూల చర్వణం

"తమలము సేయని నోరును,
రమణుల...మీద రాయని పేనగా,
కమలములు లేని కొలనును,
హిమధాముడు లేని రాత్రి-హీనము
సుమతీ!"

కాలం మారి, 'హిమధాముడు' కాస్తా 'గంధకధాముడు'గా ప్రచారానికొచ్చిన ఈ రోజుల్లో, 'తమలము సేసిన నోరును' హీనంగా చూస్తున్నాం. 'తెల్లని మీ పండ్లను మరింత తెల్లగా దినమంతయూ ఉంచును' అనే ప్రకటనల్ని చూసి, పైన్నను జీర్ణం చేసుకున్న 'అతిశుభ్రతాపరాయణులు' కొందరు తాంబూలం వేసుకుంటే నోరు చెడిపోతుందని సెలవిస్తున్నారు!

తాంబూలమంటే అవ్యాజమైన రోతగింపుకు ఒక చిన్న కారణం: ఏమిటంటే, అతిగా - విపరీతంగా తాంబూలాన్ని ప్రేమించేవాళ్ళ తీరు! గారబట్టిన పండ్లు; పొగాకు ప్లాకు ఉంచుకున్న బుగ్గలు; మాట్లాడేప్పుడు, నిల్వచేసి ఉంచిన ఉమ్మి వెలుపలకి ప్రవహించకుండా ఉండడానికై చేసే యాక్షన్సు; తమలపాకు దగ్గరా లభించనప్పుడు వాళ్లు పడే శ్రమ, దీనత, యాతనలు; పొదుపుగా(?) పలుమార్లు సగం ఆకు నక్కి- నమిలేవాళ్ళ అవస్థ; బొడ్లో, కొప్పులో దాచుకుని, ఆ చెమటకు తోర నలిగిన ఆకుల్ని నములడం — ఈ సర్వ సభ్యండూ చూస్తుంటే నిజంగా ఎంత సంయమనపరులకైనా కొంత అసహ్యం కలగక మానదు!

కొందరికి, ఎప్పుడైనా వేసుకుందామని ఆశపుడుతుంది గాని వేసుకుంటే పడను: ఒళ్లు తిప్పుతుంది; కడుపులో మంట; వాంతి వస్తుంది - ఇదీ గోడక పాపం! అంతటితో వాళ్లకి కొకవిధమైన జంకు తాంబూలమంటే!! అప్పుడు ఓ పావు లోట్టి చన్నీళ్లు తాగేస్తే, ఏమీ చెయ్యదు. భోజనాలు గాని అల్పాహారాలు గాని అయింతర్వాత తాంబూలం వేసుకోవడం కొందరికి అలవాటే గాని, వాళ్ళూ అవసరమని అంగడి బీడాలు నోట్లో వేసుకుని, దాని హాయి ఇంతేలెమ్మని సరిపెట్టుకుంటారు! మరికొందరు మత్స్య శ్యామంత భుక్కులు 'కవరు' పోవడానికని వారానికొకటి రెండుసార్లు మందులా వాడుతుంటారు.

ఏ సంవత్సరానికొకటో రెండో - శుభకార్యాల్లో, ఆచారం కోసమని, బలవంతం

బండి నాగరాజు

మీద - సేవించే మనకు, తాంబూల చర్వణంలో ఉన్న హాయి తెలియదు గాని, ముసిరిగి - మితంగా - సేవించే అనుభవజ్ఞులు అంటుంటారు ఈనాటికీ. 'తములము సేయని నోరు హీనము' అని!

'తాంబూలం కటు తిక్త ముష్ణ మధురం
క్షారం కషాయాన్వితం,
వాతఘ్నం క్రిమినాశనం కఫహరం
కామాగ్ని సందీపనమ్,
స్త్రీ సంభోగ విభూషణం రుచికరం
శోకస్య విచ్ఛేదనం,
తాంబూలస్య ప్రియే! త్రయోదశ గుణాః
స్వర్గేఽపి తే దుర్లభాః!'

[తాంబూలం కారం, చేదు, వేడి, తీపి, ఉప్పు, వగరు-వీటితో కలసి ఉంటుంది. వాత రోగాన్ని పోగొడుతుంది. పండ్లలో ఉండే క్రిముల్ని నాశనం చేస్తుంది. కఫాన్ని హరిస్తుంది. శరీరములో వేడిని దీపింపచేస్తుంది. స్త్రీల యొక్క సంభావణలకు భూషణంలాంటిది (లేదా, స్త్రీలతో సంభాషించేప్పట్ల భూషణంలాంటిది). రుచికరమైనది. శోకానికి విరుగుడు. ఓ తాంబూలప్రియురాలా! ఈ పదమూడుగుణాలూ, స్వర్గంలోనైనా లభించడం కష్టం!!]

'తాంబూలమంటే ఇష్టపడేవాళ్ళకు ఒక మాట! -' అంటూ ప్రారంభిస్తున్నాడు, అనుభవమూర్తి క్షేత్రకేతుయోగి: 'ప్రియంగా, ఒప్పిగ్గా, నాజూగ్గా - ఒకకళగా - తాంబూల చర్వణం చేసేవాళ్ళకు తెలుస్తుంది అందులో రుచి! కారం, చేదు వగైరా కలసి రుచిగా ఉంటుంది. కేవలం రుచికరమే గాదు, కొన్ని రోగాలకు మందు! ఉష్ణాన్నిచ్చి ఆకలి పుట్టిస్తుంది, మురుకువాసన్ని పోగొడుతుంది! వగలా శుద్ధి చేస్తుంది — నోటిని అందంగా ఉంచుతుంది! బాధలు పోగొట్టి 'రిలీఫ్' ఇస్తుంది!! ఇలాంటి గుణాలెన్నో కలసి ఉన్న 'టానిక్కు' స్వర్గంలోనైనా లభించడం లేదు!?' అని.

మళ్ళీ సారభూతంగా ఇంకోమాట అంటున్నాడు:


'నిర్మలం నేత్రరోగఘ్నం
కామాగ్ని దీపనం భవేత్
ముఖరోగ వినశ్యంతి
సర్వక్రిమి వినాశనమ్'

[తాంబూలం, నోటని నిర్మలంగా ఉంచుతుంది; కంటిజబ్బు పోగొడుతుంది; విషయ వాంఛను వృద్ధిచేస్తుంది. నోటిరోగాల్ని నాశనం చేస్తుంది; దుష్టక్రిముల్ని పారద్రోలుతుంది]

ఏమైనప్పటికి పిల్లలు తాంబూలం వేసుకోవడం మంచిది కాదన్నారు. మా అమ్మ. ఆమె తాంబూలం వేసుకునేటప్పుడు పిల్లలెవరైనా తమలపాకడిగితే 'అమ్మో! పెండ్లిగాని పిల్లకాయలు వక్కాకు వేసుకుంటే,

ఎప్పుడూ ఇంతే—35

శంకర్



తాంబూల చర్వణం

పేసులన్నీ ఎర్రగా పోతాయి! అన్నం తా పాడైపోతుంది!! వద్దమ్మా' అని బెదిరిస్తుంది. అసలు కారణం ఏమిటంటే, పై శ్లోకం రెండో చరణం చూడండి. బుద్ధి, వివిధ విషయాల మీదకి పరిగెత్తి మనకి కొంత దరికి సన్నగిల్లుతుంది! తాంబూలం అష్ట భోగాలలో ఒకటి; బ్రహ్మచర్యాశ్రమంలో ఉన్నవారు, భోగవిముఖులుగా ఉండాలి గనుక నిషిద్ధమన్నారు. మరి, పెద్దలకు పరిమితంగా హితమన్నారు!

తాంబూలం సేవించేవాళ్ళలో కూడా చాలామందికి తెలియవు—లాభాలు, క్రమ పద్ధతులు, ఆచారాలు వగైరా!

బీడాలకంటే మనమే చిలకలు చుట్టి సేవించడం మంచిది. ఆ బీడలు నిన్నటివి మొన్నటివి ఐతే లాభం ఉండదు. నిద్రచేసిన తమలపాకు మంచిది కాదు.

ఆకులు చాలా రకాలుగా ఉంటాయి: తెల్లవి, నల్లవి—అని. నల్లాకుల్లో 'కమ్మరాకు' అని మరింత మోటుగా మర్రి ఆకుల్లా ఉంటాయి. తమిళుల్లో చాలామందికి ఇదంటే ఎంతో ప్రీతి! తెల్లాకుల్లో కూడా చాలా నాజూగ్గా ఉండేవి ఉన్నాయి. అవి నెల్లూరుజిల్లా, కోటప్రాంతంలో ఎక్కువ. వాటిని 'లంకాకులు' అంటారు!—అత్యుత్తమ శ్రేణికి చెందినవి.

ఇలాగే వక్కలూ, సున్నమూ.

గోటువక్కలు, చూరవక్కలు, పచ్చి పోక, పొడి, దేశవరం, మద్రాసు మొదలైన ప్రాంతాల మేలిపోకలు—ఇట్లా రకరకాలుగా చెబుతారు.

సున్నంలో—రాతి సున్నం, గుల్ల సున్నం అనీ.

ఒక్కొక్క రకమైన ఆకు, వక్క, సున్నం—ఒక్కొక్క రకమైన రుచి! కమ్మరాకులు మరీ కారం; వికారం కలిగిస్తాయి. చూరవక్క ఒళ్ళు తిప్పుతుంది. కొందరికి ఇదే రుచి!!—ఒక్కొక్క అమ్మ చేతివంట ఒక్కొక్కరికి రుచిస్తుంది మరి!

సున్నంలో రాయి, వక్కలో చూర (చూరవక్క), ఆకులో గుడ్లు (ఆకుల వెనక సన్నని గుడ్లు అడుగుల్లోనే ఉంటాయి)—ఇవి మూడూ ఒక్కసారి కలిస్తే ఎలాంటి వారికైనా మరణం తథ్యం—అని చెబుతారు పెద్దలు!!

తాజా ఆకులు చక్కగా శుభ్రంచేసి, మొదళ్ళు, కొనలు, లావు ఈనెలు తీసి, మొదట ఒక ఆకు తునక నోట్లో వేసుకుని ఆ మీద వక్క నములాలిట! (వక్క వగరుగా ఉంటుంది. మొదట వక్క నోట్లో వేసుకుంటే ఆ వగరుకు గొంతుపట్టుకోవచ్చు ఆకు దానికి విరుగుడుగా ఉండి రక్షిస్తుంది!)

ఒక మంచి పెద్దవక్కకు, తెల్లాకులు మూడూ సెజాలోవి ఐదు, ఆనపగింజంత సున్నం వేసుకోవాలిట. ముత్తెపు గుల్ల సున్నం ఆ సంవత్సరంది శ్రేష్ఠం. ఇంకా పచ్చకర్పూరం (ఈ నిష్పత్తిలో ఐతే, సున్నంలో సగం), ఏలకులు (8, 4), లవంగాలు (8, 4), జాజికాయ (ఒకటిన్నర, రెండు)—వగైరా కలిపి సేవిస్తారు.

వక్క ఒకటి, సదా ఆరోగ్యమన్నారు; మూడు, సర్వదా యోగ్యమన్నారు; రెండు వాలకు పనికిరావట!—రెండు. ధనవాశన మన్నారు! 'సరే, వాలుగో!' అంటే, 'పనికి రావన్నాం; అంతే! పెద్దవాళ్లం, చెబుతున్నాం!' అన్నారు.

అట్లాగే ఆకుల విషయంలో కూడా: ఆకు మొదలు వ్యాధి కల్గిస్తుంది; ఆకు కొసకల్ల పాపం వస్తుంది (పాపం సంగతి యేలా ఉన్నా, ఆకు కొరకడం కొసనుంచే ప్రారంభం!) లావు ఈనెలు బుద్ధిని పోగొడతాయి; సున్నపాకు ఆయువును హరిస్తుంది—అన్నారు.

సున్నం తెచ్చుకున్న ఆకును వదిలే [illegible] గాని ఉపయోగించకూడదు. సున్నం, ఆకులో ఉంచుకోవాలేగాని మంచం పట్టెలమీద, గోడలమీద ఉంచుకో కూడదు. సున్నం, సంవత్సరం సంవత్సరం మార్చి, కొత్తది తెచ్చుకోవాలి. జాగ్రత్తగా శుభ్రమైన ముంతలో ఉంచాలి.

తాంబూలంలోకి సున్నం, గొప్ప విలువైన వస్తువు; ఆకు కామోద్దీపన వస్తువు; వక్క ప్రత్యేకంగా మంచిదికాదు. ఉత్తి వక్క నమలడం చాలామందికి అలవాటు. అందుకే కాబోలు, తల్లి పుత్రుడికి తాంబూలం పెడితే సున్నం ఎక్కువగా ఉంచుతుందట; ప్రేయసి ఆకు లెక్కువ యిస్తుందట; శత్రువులైతే వక్క యెక్కువ యిస్తారట!—పెద్దలు అంటారు.

తాంబూలం అందరికీ ఏకవిధంగా రాదు! పోటినిబట్టి ఉంటుంది. వాళు, తాంబూల సామగ్రి నిష్పత్తిని మార్చి చూడాలి. పొద్దున, మధ్యాహ్నం, సాయంత్రం—మూడుపూటలా మూడు విధాల లక్షణం చెప్పారు తాంబూలానికి. క్రమంగా వక్క, సున్నం, ఆకులు ఆయా పూటల అవి ఎక్కువ ఉపయోగించాలని.

వక్కాకు వేసుకుంటే వచ్చే రంగునుబట్టి మనస్సు ఎలాంటిదో చెప్పవచ్చునంటారు! 'అప్పుడే ఎంత ఎర్రగా వచ్చిందో చూడవే, మా అమ్మాజీ చాలా మంచిది!' అని బుగ్గలంతా కరాబుచేస్తుంది ఓ మామ్మ!! ఇలాంటి అవందాలకు సాంసారికజీవితాల్లో అవధులుండవనుకోండి! ప్రేయసీప్రియులకు తాంబూలంవిలువ ఎలాంటిదో అనుభవంలో తప్ప, కేవలం ఇలాంటి వ్యాసాలవల్ల ఏం తెలుస్తుంది?

'మొంటట మడుపునొక్క—
మోవి చేనందియ వని
ఇంగో వీడె మొలకున్నా
వింక నెలాగో? (క్షేత్రయ్య)

అని వేదనపడుతుంది. వేడుతుంది ప్రియురాలు మువ్వగోపాలుణ్ణికూర్చి! మహాభక్తులు

ఆనవాయితీలు

(40-వ పేజీ తిరువాయి)

తెలకేవచ్చి ఆపైన పురుడోసుకున్నాక వారాలపాల అయింతర్వాత వెదోకెంది వెళ్ళటమే. ఈ ఆనవాయితీ ఆ ఏడుగురి అమ్మాయిలకు కాన్పులకు వచ్చినపుడల్లా అమలు జరగాల్సిందే. ఈ పదిమాసాలు ఆ పిల్ల భర్తకిరస్తా పరసా లేకపోతే చెయ్యికాల్చుకోవలసిందే. లేదా హోటలు మెతుకు లేగతి. అలాంటి ఆనవాయితీ అవతలవాళ్ళ కెంత బాధాకరంగా వుంటుందో అనే ఆలోచన వారి కుండేదు. ఆ కుటుంబంలో ఏడుగురి అమ్మాయిలకు పెళ్ళిళ్ళు అయేయి. ఏటికేడాది ఓళ్ళో ఇద్దఱో అమ్మాయిలు పురిటికోసమని వచ్చిఉంటూనే ఉంటారు. ఆయన నప్పుడే రిటైరై నాలుగేళ్ళయింది. ఐతే తెలంతరబడి పిల్లలతో సహా ఇంటి ఆనవాయితీలనుపాలించేందుకు కుంటూంటే ఇల్లు గుల్లవక ఏమౌతుంది? ముగ్గురు కొడుకులు మూడొందలార్జిస్తున్నా వారి ఖర్చుల కాగటంలేదు? ఎలా సరిపోతుంది. కొంప చూస్తే సత్రంలాగా ఉంటుందాయె మరి. తామూ డబ్బుఖర్చుకు తట్టుకోలేక బాధపడడం అవతలివాళ్ళ నిబ్బంది పెట్టటం జరుగుతోంది. మరి అంత బాధ సంభవించే దిలాంటి విషయాల్లో, కొంచెం సర్దిపెట్టుకొని మారుతున్న దేశకాలపరిస్థితులనుబట్టి మనం మారాలి. రోజులుచూస్తే మరీ గడ్డుగ తయారవుతున్నాయి. వేషభాషల్లో ఆచార వ్యవహారాల్లో రోజురోజుకి అనేకమార్పులు రావడం మనము గమనిస్తూనే వున్నాము. కాలప్రవాహంలో వచ్చిన మార్పులతో పాటు మన దృక్పథంలో కూడా పరిణామం రావాలి. మనలో మార్పులేనివాడు రానివాడు మనమేదో అభ్యున్నతిని సాధించామనుకుంటే అది కేవలం భ్రమే అవుతుంది తప్ప మరేం కాదు. ★

హరివంశము

(31-వ పేజీ తరువాయి)

పాంతి దరిగింపగా, నేను కృష్ణుణ్ణి అని ఒక కాంత దాని దిమ్మ బోలు [illegible] లతున్నది. బాలుడైన భామపాలకోసం పుక్కలుపట్టి ఏడుస్తూ ఉంటే, నేను శకటుణ్ణి అంటూ ఒక్క భామ దానిదగ్గరకు వచ్చింది. కృష్ణుడు అయిన భామ శకటుడు అయిన భామను పాదతాడనంతో శిక్షించింది. ఒక ఇద్దరు పడతులు తాము రామకృష్ణులము అంటూ, తక్కిన భామలు తమ్ము గోపగోపకన్యకలుగా భావించుకోగా, అంతా ఆ అడవులలో తిరుగుతూగా, ఒక్క భామ తాను కృష్ణుడై వేణువు ఊదింది. మరి ఒక్కరుక ఆడింది. మరి ఒక్కర్తు వారిని మెచ్చుకున్నది. ఇంకొకరుక భయపడింది. మరి ఒక్కరుక, ఇంకొకరును భుజములమీద ఎక్కించుకొని, శృంగార విలాస మాధుర్యాలను ఒలకబోసింది. ఇటా వారు తదాత్మ్యకల పరిక్రమిస్తున్నారు. అంతలో ఒకరు “వర్షం! వర్షం!” అంటూ భయకంపితయై గోలచేసింది. ఇంతలో ఒకరుక తన ఉత్తరీయాన్ని ఎత్తిపట్టుకొని, “నా [illegible] వర్షభయం [illegible] విచారింతుమా” అంటూ కృష్ణుడై గోవర్ధనాన్ని అభినయించింది. అంతలో వారికి ఆ పరిసరప్రాంతమే యమునాప్రవాహము కన్పించింది. అందులో కాళీయుడు ఉన్నాడు. ఒక్క గోపిక నేను కాళీయుణ్ణి అన్నది. మరో గోపిక నేను కృష్ణుణ్ణి అన్నది. అని కాళీయుడైన గోపిక శిరస్సున తనపాదాన్ని పెట్టి, “[illegible]!” అంటూ శిక్షించింది. “అట్లాగే! నేను దండితుణ్ణయి పోయాను. తొలగిపోతున్నాను” అంటూ కాళీయుడైన లేమ వినమిత శిరస్కంగా ప్రత్యుత్తరం ఇచ్చింది. ఇటా గోపికలు శ్రీకృష్ణలీలా సంగతి [illegible] స్తున్నారు. ఈ కృష్ణుడు వెన్నదొంగ. గోపికల ఇండ్లలో వెన్న దొంగిలించి అంటూ ఉన్నారా! ఒసే! నేను కృష్ణుణ్ణి. గోకులం అంతా ఒక్క కొలిక్కి తెస్తాను. అంటూ ఒక్క గోపిక [illegible] మరికొందరు గోపికలు — అట్లాగా! ఏది యశోదమ్మ! దానితో చెప్పి నీపని పడతాము ఉండు! — అంటూ జంకిన చూపులతో ఆ కృష్ణుణ్ణి బెదిరించగా, అంతలో ఒక గోపిక యశోద అయింది. “ఏమే! యశోద! నీ యీ కృష్ణుడు మావద్దకు వచ్చి మమ్మల్ని నీడ నానాబాధలు పెడుతున్నాడు. వీణ్ణి నీవు శిక్షించాలి. లేదూ, మేము ఏమయ్యామో, గోడయ్యామో. మాకు కోప తప్పదు — అంటూ చెప్తున్నారు. యశోద అయిన గోపిక, కృష్ణుడు అయిన గోపికను పట్టుకొని, — ఇప్పుడు ఎక్కడికి పోతావు నిన్ను [illegible] టక్కు ఈ త్రాటితో కట్టేస్తున్నాను — అంటూ కోలు అయిన గోపికను తన ఉత్తరీయాన్ని త్రాడుచేసికట్టె. కృష్ణుడు అయిన గోపికను దానితో బంధించింది. ఇద్దరు గోపికలు మద్దిచెట్లు కాగా, కృష్ణుడు అయిన గోపిక, యమళార్జున భంజనం చేసింది.

ఇట్లా తదాత్మ్యచిత్తలై గోపికలు అడవిలో తిరిగి వనస్పతులను, వనలతలను, పుష్పాలను కృష్ణుని జాడను గురించి ప్రశ్నించారు. బృందావనంలోని తరువులను, లతలను, శ్రీకృష్ణుణ్ణి గురించి చెప్ప గలరేమోనని బతిమాలారు. దుర్గమమైన విపిన మార్గాలలో విహ్వలలై, కాతరలై, ఉన్మత్తలై, చరించారు. నీల వారివెంటనే. వారితో పాటే, ఆ వనంలో భ్రమిస్తున్నది. [illegible] దాన్ని పలుకరిస్తారు. “నీలా! ఈ కృష్ణుడు పరమధూర్తుడుకదా!” అంటారు. అర్థగర్భమైన ఆలోకముతో, అర్ధస్ఫురితములతో, గంభీరవిలాసమనోహరమైన గతివిభ్రమంతో, అతులోన్మత్తమైన స్మృతితో మన అందరి మనస్సులను కలిగించి, ఈ కృష్ణుడు ఇప్పుడు ఏమైపోయినాడు? అంటారు. అని నీలను “నీలా! నీవు చెప్పు, నీకు ఈ కృష్ణుడు ఏమైపోయినాడో?” అని ప్రశ్నిస్తారు. “నీలా! ఈ కృష్ణుడు సర్వాంగసుందరుడు. [illegible] విస్మితాకారుడు. సమగ్రవీర్యుడు. ప్రేమమయ పురుషుడు. మమ్మల్ని ఇటు ఎందుకు బాధపెడుతున్నాడంటావు?” అని నిగ్గదీస్తారు. “నీలా! శ్రీకృష్ణుని ఈ రూపం మధురమైనది. శ్రీకృష్ణుని ముఖపద్మం మధురమైంది. శ్రీకృష్ణుని మాటలు మధురమైనవి. శ్రీకృష్ణుని చూపులు మధురమైనవి. శ్రీకృష్ణుని నవ్వులు మధురమైనవి. మాధుర్యమే మూర్తికట్టినవాడు ఈ కృష్ణుడు! వాడు ఇప్పుడు ఏమైనాడు? ఎందుకు ఇట్లా బాధపెడుతున్నాడు?” అంటూ దాన్ని ప్రశ్నిస్తారు. “నీలా! ఆ లావణ్యనిధి మనకు దొరుకుతాడంటావా? ఆ అఖిల జగదాశ్చర్యనిలయుడు మనకు లభిస్తాడంటావా? అమృతానికి సాటిమైనవాడు, మృగదృశలైన వ్రజాంగనల సుకృతపరిపాకం రూపమైనవాడు, ఏమైనాడంటావు? నీలా! నీకు తెలుస్తుంది. నీకు తెలుసుంది.” అంటూ పరిపరిగా విలపిస్తారు.

నీలకు ఏమీ బోధపడం లేదు. వీరిలో ఈ ఉన్మాదం దానికి ఒకరకంగా నచ్చుతున్నది. వారి ఈ వన అటనం దానికి ఒక తమాషాగా ఉంటున్నది. వారి మాటలు వింటూ, సాధ్యమైనంతవరకు ఓదారుస్తూ, [illegible] ధోముఖియై, [illegible], వారితో

కూడా తమ పద్యములకు ‘విడెము లొసగి’ నారు!! ‘రమణీ ప్రియ దూతిక తెచ్చియిచ్చు కప్పురపు విడెము’ దగ్గరా ఉంటేగాని తారక కృతులు రచించడం పడదన్నాడొక ముక్కోకలు దీరిన మహాకవి, ఆంధ్రభోజుడంతటివాడే! ఈ వాడు, ‘మాకు ఏమీ వద్దు’ అనేవాళ్లూ ఉన్నారనుకోండి? అది వాళ్ళవాళ్ళ రాసిక్యం. అంతే! తాంబూలాన్నిగూర్చి. సాహిత్యం ఒక్కసారి — ఓకగా — చూసినా, ఎన్నో విషయాలు తెలుస్తాయి.

తాంబూలంలో హాయి, ఆరోగ్యం, అందం ఉన్నా అంతా ఐతే ప్రమాదమే! పొగాకు కూడా జోడించేవాళ్ళకు సున్నితమైన తాంబూలాల్లోని రుచిభేదం తెలియదు — అన్నీ ఒక్కలాగే ఉంటాయి. వాళ్ళనోళ్లలో ఉప్పూ, పులుపూ [illegible] కోకిపిలా ఉంటాయి!

తాంబూలాలు ఇచ్చి పుచ్చుకోవడం, కాబోయే భార్యాభర్తల — తదితర బంధువుల సమ్మతిని సూచిస్తుంది. అది మంగళప్రదమైన వస్తువు. స్త్రీపురుషులు పరస్పరం తాంబూలం ఇచ్చిపుచ్చుకున్నా తమ అభిప్రాయాన్ని ప్రకటించినట్లే! మరికొంత పరపురుషులకు తాంబూలం ఇవ్వకూడదంటారు — అన్యథా భావించడానికి అవకాశం ఉంటుందేమోనని ఇంకా ఎన్నో చిన్న విశేషాలు, వినరాని ఆయా ప్రాంతాల్లో పెద్దవాళ్లు రకరకాలుగా చెబుతుంటారు.

పేరంటాలు, పెళ్లిళ్లు ఉత్సవాలు వగైరాల్లో తాంబూలప్రాముఖ్యం ఈనాటికీ కొనసాగుతోనే ఉంది. ‘[illegible] తాంబూలం’ మాది ఒక సామెత ఉంది! ఆయా సందర్భాలలో, ఆచారవ్యవహారాల్లో దాని ప్రముఖతను ఇతోధికంగా వనితాలోకం గుర్తించి, తెలుసుకోవలసి ఉంది. ★



కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ
SUNLIGHT SOAP
ఆ బొమ్మకు చాలా మంచి బట్టలే కావాలి !
మీనా తన బొమ్మ కోసం తన దుస్తులే గాక, తన అక్కవి, అమ్మవి కూడా వాడి చూస్తుంటుంది. అవన్నీ చాలా కొద్ది సన్‌లైట్‌తో తెల్లగాను కాంతిగాను ఉతుకబడినవి.
ఆ బట్టలన్నిటినీ చూడండి, దుప్పట్లు, తువ్వాళ్లు ! చాలా బట్టలు అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుకబడినవి.
దాని అధిక నురగ అన్ని ఎక్కువ బట్టలను ఉతుకును మరియు బట్టలోని ప్రతి మురికి అణువునూ బాధకుండానే తొలగించి వేయును ! మీ బట్టలను ఉతుకు కొనుటకు సన్‌లైట్ వాడండి !
సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును
S/P.2-X52 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి తయారీ

హరివంశం

వస్తున్నది. వారినిచూసి, తాను, అనుతాపం చెందుతున్నది. అనుతాపం చెందుతూ, వారిని అంటి వస్తున్నది. వస్తూనూ నేల వంక చూస్తున్నది. ఆ చూపులలో ఒకచూపు హఠాత్తుగా ఒక పదాంక ముద్రపై నిలిచిపోయింది. ఆ పాదాంకం శ్రీకృష్ణదేవునిది. నీలకు శ్రీకృష్ణుని పాదములు కొట్టినపిండివలె అయిపోయినాయి. ఆ పాదములయందలి అందము, ఆ పదాంక ముద్రల సౌభాగ్యము దానికి తెలిసినట్లు మరి ఒకరికి తెలియదు. అది ఆ పదాంక ముద్రలలో అంభోజధ్వజ వజ్రాంకుశాది మహాలక్షణాలు కనిపెట్టింది. ఇప్పుడు ఆ శుభలక్షణాన్ని అర్పితములైవున్న పదాంకముద్రలు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఆ పదాంకముల చొప్పు అతిమనోహరంగా వుంది. నీలకు ప్రాణం లేచివచ్చినంతపనిఅయింది. ఇప్పుడు ఈ పదాంక ముద్రలను చూపి తిరిగి ఔదార్యవచ్చు, అనుకొని నీల గోపికలతో ఇట్లా అన్నది. "ఓ! సకియలారా! ఇట్లా చూడండి. ఈ పాద చిహ్నములు ఎవరివి?" గోపికలు చూచారు. ఆ పాదచిహ్నములు కృష్ణునివి. ఆ పాదచిహ్నములను చూడగా వారి తాపం ఉపశమించ లేదు. వారి ఉత్సాహం తగ్గలేదు. అది ఇప్పుడు కొత్తమార్గాలు పట్టింది. ఆ పదచిహ్నములను చూచి, వారు సరిదిపంగా, అర్థంగా విలపించారు: "నీలే! ఈ పాదాంకురులు చూచావా? జాగ్రత్తగా చూడు. ఈ భుజంగుడు మనల్ని విడిచిపెట్టి ఇక్కడ క్రొత్తముగుదలను మరగినాడు కదే! ఏనుగు, ఏనుగు మున్గుతో మదంతో విహరించినట్లు, అకిలవుడు, ఇక్కడ, నూతనప్రియునితో విహరించాడు. ఇక్కడ పాదాగ్రం మోపినట్లు మాత్రం కనిపిస్తున్న. అంటే ఏమిటో తెలుసునటే నీలా! ఇక్కడ ఆ సుందర సుందరుడు ఒక్క పూకొమ్మను వంచి ఒక కొమ్మరు పూలు కోసి ఇచ్చాడు. ఇక్కడచూడు! ఆ నూతనప్రియురాలు కన్పించనంతలేదు. దాన్ని చేసు ఎత్తుకొని లాలించినట్లు వున్నాడు ఇక్కడ. ఇక్కడ కూర్చున్నాడు చూశావా! ఇక్కడ తనప్రియురాలు సమ్ముల్లంచక నొత్తుట్టు వున్నాడు. అంతే. అంతే. ఇదిగో ఇక్కడ ఆ సంత చక్కనజాడ కన్పిస్తున్నది. దానికి అధరం అందిచ్చినట్లు వున్నాడు ఇక్కడ." అంటూ ఆ వనప్రాంతం అంతా తిరిగి క్రుమ్మరిలారు. ఒకచోట యమునా తీరప్రాంతంలో. తిరిగి ఆ పాదము జాడ కన్పించగా, గోపికలు నీలతో అన్నారు; "నీలే! శ్రీకృష్ణుడు దానితోగూడి జలక్రీడలు గూడా చేశాడు చూశావా? ఇక్కడ కాలు పారాలు సమంగావున్నాయి. ఒక్క ఎలనాగను తోసి, వదలిచినట్లు వున్నాడు. ఇక్కడ ఎవ్వరూకరయో లేమ అకిలవునికి మ్రొక్కింది. రమ్యంగా వున్నదిగదా, అరమణి మ్రొక్కిన చోట్లు! ఇక్కడ ఎవరికోయో వెంటపడగా, దానికి అందక పరించినాడు గదే! అడుగులో అడుగు కన్పిస్తున్నది. నీలే! ఈ పాదతలములు సామాన్యములైనవా? ఈ పాదరజం సామాన్యమైనదా? ఏమే మాట్లాడవు?"

నీల "ఆ పాదములు సామాన్యమైనవి కావు" అన్నది. "ఆ పాదరజం సామాన్యమైనది కాదు" అన్నది. "సకియలారా! ఈ పాదరజాన్ని దేవతలు శిరస్సున ధరిస్తున్నారు. గోవింద పదాబ్జ రేణువులు పుణ్యములయినవి గదా!

ధన్యా అహో, అమీహ్యాళ్యో
గోవిందాంఘ్ర్యబ్జ రేణవః
యాన్ బ్రహ్మేశో రమాదేవా
దధుర్మూర్ధ్న్యఘనుత్తయే''


అంటూ నీల పులకిత శరీర అయింది అయి నిమీలిత నేత్రయై, ధ్యాన స్థిమితమై గోపికలను పేరుపేరున సంబోధించి తిరిగి ఇట్లా అన్నది:

''ఈ చరణంబులే ఇందునిభానన
సనకాది మునియోగ సరణి నొప్పు
ఈ పాదతలములే యెలనాగ శ్రుతివధూ
సీమంత వీధుల చెన్ను మిగులు
ఈ పదాబ్జంబులే ఇభకులోత్తమయాన
పాలేటి రాచూలి పట్టుగొమ్మ
లీ సుందరాంఘ్రులే ఇందీవరేక్షణ
ముక్తి కాంతా మనోమోహనములు''

అంటూ నీల పారవశ్యం చెందింది. గోపికలు "అవును నీలే! అవును!" అంటూ ఆపాదములనుబట్టి శ్రీకృష్ణదేవుడు వెళ్ళిన క్రమాన్ని తిరిగారు. అతణ్ణి ఎరుగలేనివారై, దుఃఖించారు. తిరిగి ఆపాదముల చొప్పునుబట్టి శ్రీకృష్ణునికోసం వెదికారు. శ్రీకృష్ణుడు కన్పించక తిరిగివచ్చి "నీలే! ఈ కృష్ణుడు ఇంత వెదికినా కన్పించడు గదా! ఏమైనట్లు?" అని ప్రశ్నించారు. దానికి వారికి ఏమి ప్రత్యుత్తరం చెప్పాలో తెలియలేదు. తిరిగి వారితో వన అటవం వెదకసాగింది. ఆ అటవంలో వారికి కుచాదిని. అతిశయిత భావ్యరుహా, విస్రస్తకేశపాశ, క్రిందుగాలేవ మోహిత, దుఃఖిత, ఒక్కర్తు

హానాథ రమణ ప్రేష్ఠ
క్వాసి క్వాసి మహాభుజ
దాస్యాస్తే కృపణాయా మే
సఖే దర్శయ సన్నిధిం

అంటూ విలాపగద్గదస్వరంతో, దీనంగా విలపిస్తున్నది కన్పించింది. దానిని నీల ప్రశ్నించింది: "ఛీ! ఇది ఏమి? ఇట్లా విలపిస్తావు?" అది ఇట్లా సమాధానం చెప్పింది: "సఖీ! నన్ను ఏమి చేయమంటావు? మీ రందరు అక్కడ వుండగా నేను ఆ కృష్ణునితో ఇక్కడికి వచ్చాను. ఆ కృష్ణుడే నన్ను ఇక్కడికి తెచ్చాడు. మీ అందరిని గురించి ఏమేమో చెప్పినాడు. నేను అన్నీ నిజమే అనుకున్నాను. నాయందు మీయందుకంటె అధికమైన ప్రేమ చేస్తున్నాడనుకున్నాను నేను కృష్ణునివాడు. అయి, మీ అందరిని వదలి, నాతో వున్నాడనుకొని గర్వించి. "ఓ కమలాక్షా! నేను ఇక నడవలేను. నన్ను కొంచెం ఎత్తుకొని వెళ్ళరాదా?" అన్నాను. అంతే నమ్మా! నీలా! ఆ కితవుడు, అప్పటిదాకా, అంత ప్రేమ కనపరచినవాడు, అప్పుడు హఠాత్తుగా మాయమైపోయినాడు. నేను ఏమి చేశానని నన్ను ఇటా చేశాడు!" అంటూ గలగలా ఏడ్చింది. నీలకు దాన్ని చూడగా, తన్ను తాను చూచుకున్నట్లు, జాలి వేసింది. దానివంక చూస్తూ నిలబడిపోయింది. తక్కిన గోపికలు శ్రీకృష్ణునితో తమ పూర్వపు కృత్యాలను స్మరించుకుంటూ, శ్రోత్రాకం చొక్కాలో పడ్డారు. ఈ పాదరింటేలో ఇంకొక నాతో కృష్ణుడు ఆడుకున్నాడని ఒక్కర్తుక అంటే, ఇక్కడ నన్ను వాడు అతి గాఢంగా కౌగలించుకున్నాడని ఇంకొకర్తుక అంటున్నది. అట్లాగా! మీ మాటలూ, మీరూను! ఎప్పుడు కృష్ణుడు మీతో వున్నాడని మీరు ఇప్పుడు అంటున్నారో, అప్పుడు ఆ కృష్ణుడు నాతో కలిసి ఈ కొలను తటాన వున్నాడు. నా అధరాన్ని పానం చేస్తున్నాడు—అన్నది ఇంకొక గోపి. "అవును! అవును! కృష్ణుడు ఈ పూవుల అరుగుమీద నాతో కూడా కూర్చుండి, పూలదండ గ్రుచ్చి, నా తలలో అలంకరించాడు" అన్నది ఇంకొకర్తుక. ఇట్లా వారు చిన్ననప్పలు, తిరాలాపలు, తద్వి చేష్టలు తదాత్మ్యాలు, తద్గుణ గాన విభ్రమ విహ్వాలలు అయి, బృందావనం అంతటా పరిభ్రమించారు. కృష్ణుణ్ణి, దురాత్ముణ్ణి, వెదికారు. ఆ కృష్ణుడు కన్పించలేదు. అంతలో చంద్రుడు మలి దిక్కుకు జారగా, వనంలో తమస్సు ప్రవేశించింది. గోపికలకు అది ఏమీ తెలియడంలేదు. నీల వారిని మెల్లదిగా సంబాళిస్తూ, ఓదారుస్తూ—కృష్ణుణ్ణి ఈ వనములో వెదికాము. ఇక ఇక్కడ కన్పించడు మనం ఇట్లా రావడం చూచి, అట్లా యమునా ఒడ్డులకు తప్పుకున్నట్లు వున్నాడు. అక్కడికిపోయి చూద్దాము, రండి" అంటూ వారిని తిరిగి కళిందపుత్రి వాడకు తీసుకువచ్చింది.



ఎప్పుడూ ఇంతే

(28-వ పేజీ తరువాయి)

అమ్మాయి దృష్టికి ఆనలేదు. అట్లాగే నిలబడి వుంది. రైలు వచ్చేసింది.

కొంచెం దగ్గరగా వెళ్ళి 'భువనేశ్వరీ' అన్నాను. చప్పున నా మాట విని ఆశ్చర్యంగా నావైపు తిరిగింది. కళ్ళు పెద్దవి చేసుకుని నా వైపు చూసింది. నా పరిచయం గుర్తులేదు. విస్మయానికి, నాకు కళ్ళు చెమర్చాయి. మేము ఏమీ మాట్లాడలేదు. ఆ మౌనవేళలో ఒక గొప్ప క్షణం అందించేను. స్నానం అనుకోవాలి రైలెక్కింది, రైలు కదిలింది. నా ఒళ్ళు వణికింది. గుండె దడదడా కొట్టుకుంటోంది. రైలు మా యిద్దరి మధ్యవున్న దూరాన్ని మాకూ చూస్తుండగానే పెంచుకుంటూ పోతోంది.

అదే చివరిసారి నేను అనుకేశ్వరిని చూడటం. తర్వాత చాలాకాలం దాకా కళ్ళలోకి వచ్చినట్లు ఏదో పలకరిస్తూ వుండేది. కాల ప్రవాహంలో ఆ స్మృతులు పల్చనయి పోయినాయి.

మళ్ళీ ఇవాళ ఆ అనుకేశ్వరి రూపాన్ని చూడగలిగాను. చప్పున మళ్ళీ ఈ ప్రపంచంలోకి వచ్చేశాను.

చంద్రం, భువనేశ్వరిగురించి చెప్తున్నాడు. ఇంతలోకి 'నాన్నా' అంటూ, నాకో కంచి ఓ శబ్దం వినిపించింది. చప్పున వెనక్కు తిరిగాను. ఇరవైయేళ్ళ కుర్రాడు నైలాన్ బుష్‌షర్టులో ఊగిసలాడిపోతున్నాడు.

'ఆ!' అంటూ భువనేశ్వరి ఒక్క గంతు వేసింది.

'అమ్మాయి!' అంటూ లోపలినుంచి శబ్దం వినిపించింది.

భువనేశ్వరి క్షణంలో ఆగిపోయింది. ఇంట్లోకి వెళ్ళింది. తల్లీ కూతురికీ ఘర్షణ జరుగుతోంది.

ఒకటి రెండు నిముషాలు ఆగి చంద్రం విసురుగా లోపలికి వెళ్ళాడు.

'ఎప్పుడూ గోల, గోలేనా ... ఆడపిల్లకి ఏమిటి! కొంచెం కూడా నోరు మూసుకోలేవు, ఇంటికెవ్వరో వచ్చి తల్లడిల్లి వెళ్తుంటావా! ఇట్లా ఆ తల్లి పోరుతూ వుంటే ఎప్పటో ఓనాడు నా మతి తప్పిపోతుంది. చివరకు భువనేశ్వరి చెయ్యి పట్టుకుని తీసుకువచ్చాడు, చంద్రం.

నా కన్నీ స్మృతులు కళ్ళలోకి వచ్చినాయి. ఇక్కడ భువనేశ్వరిని చూస్తున్నాను. నాకు గట్టి నమ్మకం ఏర్పడింది. ఆ ఆలోచన నా మెదడులోకి రాగానే ఒళ్ళు ఝల్లుమంటోంది. తీవ్రంగా కుంగిపోతున్నాను.

చంద్రం లోపలికి వెళ్ళి ఫలహారం తీసుకు వచ్చాడు.

ఇప్పుడే కాఫీ కూడా తీసుకున్నది, అన్నా కూడా పట్టుపట్టాడు. 'ఏమిటా ఆలస్యం! కాఫీ తీసుకురా' అంటూ పెద్ద కేక పెట్టాడు, చంద్రం. పాపం ఆమె గారు ఇక్కడికి రావటానికి సిగ్గు పడుతున్నారని సందేహిస్తాం దిగాయాలు, చంద్రానికి నదురూ బెదురూ లేదు.

ఏం ఫరవా లేదులే, మా చిన్ననాటి స్నేహితుడే. తీసుకురా అన్నాడు.

పాపం ఆమె కాఫీ పట్టుకొస్తోంది. తల పూర్తిగా వంచేసుకునే వుంది. చంద్రం ఏదో అనటంతో దభాలున తలెత్తింది,

4

నాకళ్ళు నిలిచిపోయినాయి.

నా చిన్ననాటి అమరేశ్వరి!

ఆమె ఒళ్ళు కదిలిపోతోంది. రెండు క్షణాలు నిబ్బరంగా మౌనంగా వుండి పోయాము.

చంద్రం మా ఇద్దరివైపుకు చిత్రంగా మార్చి మార్చి చూస్తున్నాడు. పాపం ఏమనుకున్నాడో ఏమో! నేను అతనితో ఏం చెప్పాలో అర్థం కాలేదు. చాలా మథనపడిపోయాను. అసలు ఏమీ చెప్పకుండా వుంటేనే నయమనుకున్నాను ఒకక్షణంలో.

అమరేశ్వరి రెండు కప్పులు అక్కడ పెట్టేసి, ఎంతో భయంగా, ఆవేదనగా లోపలికి వెళ్ళిపోయింది. అంతా చూస్తున్న చంద్రం నాతో ఏమీ అనలేకపోయాడు.

యాంత్రికంగా లేచాను. వెళ్ళొస్తాను అంటూ రెండు మూడుసార్లు తడబడ్డాను నామనస్సు నా స్వాధీనం చేసుకుందామని ఎంతో ప్రయత్నం చేశాను. నా కళ్ళు అటూ ఇటూ తిరుగుతున్నాయి. మళ్ళీ ఇంకోసారి అమరేశ్వరి ఇటు వైపుకు వస్తే బాగుండుననుకున్నాను. ఆ కారణంగా చంద్రం కలవరపడుతున్నట్లున్నాడు. నేను వెళుతున్నానని చెప్పినా కూడా చంద్రం కుర్చీలోంచి లేవలేదు. పూర్తిగా అలిసిపోయినట్లు కనిపిస్తున్నాడు, తీవ్రంగా ఆవేదనపడుతున్నాడు. కాని నేనుతీవ్రంగా కలవరపడిపోతున్నాను. ఎట్లాగైనా సరె మళ్ళీ ఒకసారి అమరేశ్వరిని చూడాలని గట్టి పట్టుదలగా వుంది. నాకు ఈ కోరిక కలిగిందంటే, నామనస్సు చాపల్యాను వలనే గాని అమరేశ్వరి దోషమేమీ లేదు. కాని చంద్రం మొహం చూస్తుంటే నాకు భయంగా వుంది. అతను అనవసరంగా అనుమానపడుతున్నట్లున్నాడు. కాని నేనేమి చెయ్యలేను.

అయితే ఒక్కటి మాత్రం నేను చెయ్య కలిగింది వుంది, మళ్ళీ అమరేశ్వరిని చూడాలనే కోరిక చంపుకోవటం. చంద్రంకోసం ఆకోరిక మాత్రం అణచుకున్నాను అంతే!

★

పిల్లి విశ్వాసం

సాధారణంగా చేసిన మేలును మరువకుండుటకే విశ్వాసం అనే అర్థం చెప్పుకుంటాము. ఇంకా కొంచెం దూరం ఆలోచిస్తే ఉపకారానికి ప్రత్యుపకారం చేయడం కూడా విశ్వాసం అనవచ్చు.

ఈ విశ్వాసమనేది మానవులలో రానురాను మృగ్యమైనా జంతువులలో ఇప్పటికీ తప్పకుండా కనబడుతూ ఉంటోంది. కుక్క-గుర్రము-ఏనుగు మొదలైన జంతువులు తమ యజమానులను ప్రాణాపాయ సమయములందు తమ ప్రాణాలను కూడా లెక్క చేయక రక్షించినట్లు ఎన్నో కథలను, గాథలను విన్నాం. చివరకు క్రూరమృగమయిన మృగేంద్రము, తన బాధను పోగొట్టి తనతో చెలిమి చేసిన ఆండ్రికిల్సు అను బానిసవాని ప్రాణాలు తీయక యెట్లు వానియందు విశ్వాసం చూపించిందో మనకా కథవల్ల తెలుస్తోంది.

పిల్లి కూడా అట్టి విశ్వాసంగలదే యని యీ క్రింది సంఘటన తెలియజేస్తుంది.

మా యింట్లో ఒక నల్ల పిల్లి ఉంది. వాకిట్లో ఒక తెల్లకుక్క ఉంది. వీటి రెంటికీ జాతిరీత్యా బద్ధవైరమైనా, మా హితాన్ని బట్టి, పూర్వం ఋష్యాశ్రమాల్లో ఉన్నట్లుగా తమ సహజవైరభావములను మఱచి చెలగాటలాడుతూ ఉంటాయి.


ఒకనాటి రాత్రి మా వాకిలి ముందు దొడ్డిలోనికొక నల్లత్రాచు వచ్చింది. మా కుక్క దాన్ని పసికట్టి ఉంటే మాకు తెలియకుండానే దాన్ని తునాతునకలు చేసేది. అది యెక్కడో వెనుకదొడ్డిలోని పశువుల కొట్టములో ఉంది. ఆ సమయాన మా నల్లపిల్లి ఆ నల్లత్రాచును చూచింది. చూరుక్రింద నిలవేసింది. రెండూ ఫూత్కార-ఛీత్కారాలు సాగించినాయి. వాకిట్లో చదువుకొనే మా పిల్లలు భయపడి యింట్లోకి

బి. సత్యనారాయణ

వచ్చి నాతో చెప్పారు. పిల్లులేం చేస్తాయిలే అని వారిని సంబాళించి, ఉన్నపాళంగా బయటకు పోయి చూరుక్రింద ఉన్నవి రెండూ పిల్లులే అనుకొని పై తుండు విసిరాను వాటిని చెదరగొట్టటానికి. మా నల్లపిల్లి భయపడకుండా యింకా బుసకొట్టసాగింది. దాని ముఖం నావైపే ఉంది. దానికెదు



రుగానున్న నల్లత్రాచు పడగవిప్పి బుసకొట్టుతూ పోరాడుతున్నందున అదికూడా మరియొక నల్లపిల్లి అనే భావం కలిగింది నాకు. వెంటనే పై తుండు మరియొకసారి ఝాడించాను. ఆ దెబ్బతో మా పిల్లిమాత్రం ఎగిరి గంతువేసి అవలికి పోయింది. నల్లత్రాచు దృష్టి వెనుకకు మఱల్చి నావైపు సారించింది. లాంతరు వెలుగున కృష్ణపాదాలు సాక్షాత్కరించాయి. నేనూ అదివరకు ఎన్నో త్రాచులను కొట్టానుగాని ప్రత్యక్షంగా ఎగర్తున్న దాన్ని చేతిలో ఏ ఆయుధం లేకుండా చేసేందుకేమీ తోచక నిలబడి తీవ్రంగా దానివంక చూచాను. అదృష్టవశాత్తు అది నాపై దాడిచేయక ప్రాణరక్షణార్థం మా ప్రహరీగోడలోని ఒక పందికొక్కు కన్నంలో దూరింది. ఇక దానిని చంపకుండ వదిలానా? నన్ను పసికట్టి ఏ సమయానో నా ప్రాణాలు తీస్తుంది. అందువల్ల దానిని చంపేతీరాలి. వెంటనే మా అబ్బాయిని పిల్చి మూడు సెల్లుల బ్యాటరీని, మంచికఱ్ఱను తెమ్మన్నాను, అందుకొన్నాను. కాని కన్నంలోని పాము కనబడితేగా! ఇక్కడే ఉంది మా నల్లపిల్లి విశ్వాసం అనండి! తెలివితేటలనండి! పాము కన్నంలో దూరిన వెంటనే అది గోడ అవతలివైపునకు దూకి కన్నంలో నుంచి పారిపోకుండా ఛీత్కారాలు చేస్తూ అడ్డగించింది. పాము యిరుకునపడ్డది. అటుపోతే పిల్లి దాని గుడ్లు పీకుతుందని భయం. ఇటువస్తే నాచే చావుతప్పదని భయం. కన్నంలోనే ఒదిగి కూర్చుంది. ఇక ఏవిధానైనా దానిని వెలుపరించక తప్పదు. కఱ్ఱతో కన్నంలోనికి ఘాటుగా ఒక్కపోటు పొడిచాను.



వానాకాలం మళ్ళీ వచ్చింది.

ఆ వచ్చిన వానాకాలం తాను తడిసి, నేలంతా తడిపింది.

తా చెడ్డకోతి వనమంతా చెరిచినట్లు ఎవరికీ పనికి కాకుండా చేసింది. ముసుగుపట్టి లోకానికి జలుబు చేసినట్లు ఉంది.

కారుమబ్బులు కమ్మి ఆకాశం మొహాన నల్లగుడ్డ కప్పుకున్నట్లు ఉంది. కుండపోతగా కురిసే వానలు ఆకాశం భోర్మని ఏడుస్తున్నట్లు ఉన్నాయి.

ఆ రోజుల్లో ఒకరోజున కాస్త తెరిపిగా ఉన్నవేళ షెర్‌వుడ్‌లో మధ్య పచ్చిక బీళ్లో అంతా సరదాగా కలుసుకున్నారు. ఆవేళ విశేషం రాబిన్‌హుడ్ పుట్టినరోజు. కలుసుకున్న వేళావిశేషాన భలే జోరుగా భోజనం, మద్యం ఫలాయించారంతా.

అటుతర్వాత పిన్నలూ, పెద్దలూ, ఆశగా అంతా చూస్తూఉండగా రాబిన్‌హుడ్ లేచి నిలబడి ఇలా చెప్పుకొచ్చాడు.

"వాన వెలిసి మనం అంతా ఈ రోజు ఇక్కడ కల్సుకోటం భలే సరదాగా ఉంది. ఈ రోజు నా పుట్టిన రోజని ఝుమ్మాగా చేశారీ విందు. బాగానే ఉంది. నేను వానాకాలంలో పుట్టాను అందుకనే నాకు వానాకాలం అంటే చాలా హాయి. వాన జల్లుగాలులు అమ్మ ప్రేమలా చల్లగా ఉంటాయి. వానాకాలం అమ్మలా ఉంటుంది.

అయితే ఈ విందులూ, వేడుకలూ నాకేం బాగులేవు. ఎందుచేతంటే నాలో గొప్పంటూ ఏమున్నాదంటే— అది నా పుటకా, పుట్టినరోజా మాత్రం కాదు చట్టంగా మదించిన దుష్టులను కట్టివేసి బీదా బిక్కీ వీళ్ళందరికి రక్షణ కలిగించటం ఒక్కటే నేచేసిన మంచిపని. దిక్కూ మొక్కూ లేని దిక్కు మొహాల కన్నీళ్ళు తుడిచిన మొట్టమొదటి రోజు నేను నిజంగా పుట్టినరోజు. అది మీరంతా తెలుసుకుంటే తెలివి గలవాళ్ళే. ఇలా వేడుక చేయరు.

రోజులన్నీ ఇలాగే గడిచిపోవు. కాలం ఇంద్రజాలం. గమ్మత్ గమ్మత్ పనులెన్నో కాలం చేస్తుంది. మన్ని మనకే రేపు గుర్తుపట్టకుండా చేస్తుంది. ఈనాటికి నాకు నలభై అయిదేళ్ళు నిండాయి. బతికినన్నాళ్ళు బతకం. బతకాలని అంతకన్నా కోరుకోను బతకటంకాదు కేవలం నా పని. పుట్టటం నా చేతుల్లో లేదు. పుట్టాను. కాని బతకటం నావశే. ఎలా బతికినా ఆ మంచిచెడ్డలు నావే. నామటుకు నాకు ఈ జన్మలో కలిగిన ఆనందం ఇంతింతని చెప్పలేను. అడవిలో పడ్డ వెంగడీగా గడిచి పోయింది. అందులో ప్రాణానికి ప్రాణాలయిన స్నేహితులు.

మీలో చాలామంది పిల్లలున్నారు. వాళ్ళను జాగ్రత్తగా చూసుకోండి. ఎప్పుడూ భయం అంటే ఏమిటో వాళ్ళకు చెప్పకండి. ప్రాణం తృణప్రాయంగా చూట్టం నేర్పండి. అన్నిటికీ మించింది. పరోపకారం. పేదవాళ్ళ ఒకంట కనిపెట్టటం

ఆ పోటుతో రోషం పట్టలేక బుస కొట్టుతూ బయటకు రాసాగింది. పడగ విప్పి పోతోంది. వెంటనే టార్చిలైటు ప్రయోగించాను. దాని కండ్లు జిగేలుమన్నాయి పడగ వాల్చింది. పడగకు జెత్తైనా క్రిందుగా గురిచూచి రెండు దెబ్బలు మోదాను, దాని జీవాలు క్రుంగినాయి. ఎక్కడినుంచో వచ్చిన మా కుక్క తనభాన్ని పోయిందని దిగాలుపడి కూర్చుంది. దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు — అంతా అయ్యాక చుట్టుప్రక్కలవారంతా వచ్చారువినోదం చూట్టానికి. పిల్లి విశ్వాసాన్ని, నమయస్ఫూర్తిని అంతా కానియాడరు. ★

★ రాబిన్ హుడ్ ★

అన్యాయం ఎవరికి, ఎప్పుడు, ఎక్కడ జరిగినా సహించక పోవడం- ఈ గుణాలే మనకు కావాలి.

ఈ కాలంలో రాను రాను గప్పాలూ బడాయిలూ ఎక్కువై పోతున్నాయి. గొప్పతనం తప్పవడి తప్పుడే గప్పాలు మితిమీరి పోతాయి. గప్పాలు కొట్టేవాడు పప్పాలు తినాల్సిందే—అటువంటి వ్యర్థులు నాకు పనికిరారు. నిజమైన బలం, పౌరుషం లోపించి మంత్రాలూ, మర్ మర్ లూ మరీ ఎక్కువైనాయి. నిజమైన వీరుడికి నిత్యం పుట్టినరోజులు వచ్చేట్టున్నాయి. కాపోతే ఈ హంటర్ మాంటర్ ఎలా చలామణీ అయినా డింటూరు పరగణాలో ఇన్నాళ్లూ!

అక్షరం రానివాళ్లెందరో ఉన్నారు మనలో. ఇది నాకు తలవంపులు. విచారకరం. ఫ్రయర్ టక్ వంటివాడు వంటవాడుగా మనతో ఉన్నాడు. అది చాలా సిగ్గు పడవల్సిన సంగతి. రేపట్నించి మీరంతా అతని దగ్గర అక్షరాలు నేర్చుకోండి.

నాకు ఈ జన్మకు అక్షరాలు రావు. నా భాష నేరు బాణం ఒక్కటే నా చదువూ, సంపద.

ఇంతకీ ఈ రాబిన్ చేతిలో బాణం ఎన్నడూ మాటతప్పలేదు. మాట తప్పలేదు. అది చేసిన మంచి పని సంమనుని కాలక్షేపం చేస్తున్నా. కేవైనా నా చెప్పిన మాట వినకుండా గా యేన ప్రాణమే కాని బాణం కాదు. [illegible] కూడా బాణం చెప్పినట్టు [illegible] ప్రాణం [illegible]

[illegible]

బాణం బరిగొప్పి నేటికీ చెప్పి ఒక్కటే

ఈ రాబిన్ రేపు కన్నుమూసినా బీదలకోసం—దయ, జాలి చూపించే రాబిన్లు అనేకమంది మీలోంచి పుట్టుకురావాలి. ఆనాడే నిజంగా నా పుట్టినరోజు.

'రాబిన్ హుడ్ కీ జై' అంటూ అడివి అడివి దిక్కులు పిక్కటిల్లి పోయాయి.

ఆ పిక్కటిల్లిన దిక్కుల్లోంచి హుటాహుటిగా గుర్రాలదండు ఒకటి పరిగెట్టుకొచ్చి ఆగిపోయింది.

రాబిన్ చంపుదామనుకుంటున్న బందిపోటు దొంగలు ఓనాదమంద వాళ్ళంతట వాళ్ళే రాబిన్ దగ్గరకి వచ్చారు.

"దొరా. అయినవాడికీ అందరికీ దోచుకుని కొంపలార్పిన నీచులం దొంగతనం దొంగలమీద కాని బీదల మీద ఇక చేయం. చేసిన దొంగతనం కొంపలు కలబెట్టటానికి గాని—ఆర్పటానికి కాదు. చేసిన మోసాలతో పాటు పెంచిన మీసాలు కూడా తీసేసి మీదయతోనే ఉండిపోతాం. మన్నించు మా రాజా" అని వేడుకున్నారు.

దొంగల నాయకుణ్ణి గట్టిగా రాబిన్ కౌగలించుకున్నాడు. "ఇవాళ నా పుట్టినరోజు కాదు. ఇవాళే కన్ను తెరిచిన మా అందరిదీను" అన్నాడు రాబిన్ హుషార్ గా.

తిన్నయింటి వాసాలు లెక్కపెట్టి చెంపలేసుకున్న దొంగలు [illegible] అయినారు.

(ఇంకా ఉంది)

★ రాజధాని కబుర్లు ★

5-వ పేజీ తరువాయి

చెప్పక తప్పటంలేదు. నగరపాలక సంఘానికి ఆస్తిపన్నుల వల్ల వచ్చే ఆదాయం 1956-57 లో 11 లక్షలు. 1960-61 లో అది 22 లక్షలకు పెరుగుతుందని అంచనా. అంటే ఆదాయం నాలుగు సంవత్సరాల్లో రెండింతలు పెరుగుతుందన్నమాట. అప్పుడు పన్నువసూలుకి రెండు లక్షల ఇరవై వేలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేలు ఖర్చు పెడుతున్నారు. అంటే— ఆదాయం రెండు రెట్లు పెరిగితే—వసూలు ఖర్చు నాలుగు రెట్లు పెరుగుతోందన్నమాట. ప్రత్యేకపు పన్నులు విధించి మూడు లక్షలు తెచ్చుకుంటూంది నగరపాలక సంఘం. అందులో ఒక లక్ష వసూలు చెయ్యడానికి ఖర్చు పెడుతుంది.

ఈ నాలుగేళ్ళలో మొత్తం ఆదాయం 75 లక్షలనుంచి 125 లక్షలవరకు పెరిగింది. అంటే నూటికి నలభై పెరిగింది. ఆరోగ్య కార్యాలమీద, విద్యావ్యవస్థమీద నగరపాలక సంఘం పెట్టే ఖర్చు 22 లక్షలనుంచి 25 లక్షలవరకు పెరిగింది. అంటే సుమారు నూటికి 13.5 అన్నమాట. ఈ ఖర్చులో ప్రజలవరకు ఎంత చేరిందో అన్నది పెద్ద ప్రశ్నార్థకం.

ఇవిగాక యునైటెడ్ సిటిజన్స్ కమిటీ వారు మరో రెండు విషయాలు బయటపెట్టారు. మూసీనది నగరపాలక సంఘం హద్దుల్లో ఉంది. అందులో ఇసుకవల్ల లాభాలు పొందేది జయం లేక శాఖ. మురికినీటి పారుదల కల్పించే బాధ్యత నగరపాలక సంఘానిది. సీవేజి ఫామ్‌వల్ల వచ్చే లాభాలు వ్యవసాయ శాఖవి.

ప్లానులు మార్చుకోకుండానే లాభం చూసుకొని, ఇళ్ళు కట్టుకోడానికి అనుమతి ఇవ్వడం, అనుమతి పొందినవారు ఇళ్ళు కట్టుకోడం ప్రారంభించిన తర్వాత ఆ పనిని నోటీసులు ఇవ్వడం, మూడు నాలుగు సంవత్సరాల క్రితమే నూతనంగా కట్టిన పది పోర్షన్ల ఇళ్లలో కట్టినవాటిని ప్రాసిక్యూట్ చేస్తామని తాఖీదు ఇవ్వడం, రోడ్లు నిర్మించటానికి నోటీసు ఇచ్చి, అవి నెలల తరబడి పూర్తవకుండా ఉంచెయ్యడం—ఇవి నగరపాలక సంఘంవారి కార్యక్రమాల్లో భాగాలు. కొన్ని నెలల క్రితం ముగ్గురు చనిపోయి పడుతున్న ఇంటిని నిర్మాణం ప్రాసిక్యూట్ చెయ్యలేదా తెలుపమని ఈ ఉద్యోగులు నోటీసు జారీచేసిన ఉదంతం 'రాజధాని కబుర్లు' పాఠకులకి తెలుసు. విశ్రాంతంగా, ఉద్యోగుల వ్యాపార నిర్వాహణానుకు ఫలితంగా మేన్‌హోల్ మూతలు తెరవడం, హాయిగా గుర్తుపట్టక దానిలో ఒక కుర్రవాడు ఒక మేన్‌హోల్ లోలో పడి చనిపోవడం. కొంతకాలం క్రితం జాగ్రత్తగా ఉండకపోవడం, కుర్రవాడి తండ్రికి నగరపాలక సంఘం నష్టపరిహారంగా యాభై వేలు రూపాయలు ఇవ్వడం పాఠకులకు తెలుసు. పాఠకులకి తెలియనివి ఇంకా చాలా ఉన్నాయి.

ఇటువంటి భయంకరమైన పరిస్థితి కారణమైన కాలంలో నగరపాలక సంఘ నిర్వాహణకి అన్యార్థం వహించిన దురదృష్టం కాంగ్రెసు పక్షానిది. ఇప్పుడు కూడా అది ముందుకు వస్తోందా ప్రశ్న మళ్ళీ. మరొకవంక ఇత్తెహాద్ ముసల్మాన్ పలుకుబడి సంపాదించుకుంటోంది. దీనికి కూడా కాంగ్రెసు శ్రేయోభిలాషులు కొందరు అంతర్గతంగా సహాయం చేస్తున్నట్లు తెలుస్తోంది.

నగరపాలక వ్యవహారాల్లో రాజకీయ పక్షాల జోక్యం కలుగచేసికోవడం మంచిది కాదు. అసలే మంచిది కాదు ముఖ్యంగా వర్గాల ప్రభావం ఈ సంఘాలపై తగదు. నగరపాలక సంఘాన్ని ఎన్నడో ప్రభుత్వం రద్దు చేయవలసింది. ఒక సమర్థుడైన అధికారిని నియమించవలసింది. పరిపాలనా వ్యవస్థను ప్రక్షాళితం చేయడంకోసం. కాని దురదృష్టవశాత్తు ఎన్నికలు జరపాలని నిశ్చయించింది ప్రభుత్వం. సరియైన వ్యక్తులు నగరపాలక సంఘానికి ఎన్నికయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ప్రతి రాజధాని పౌరుని పైన ఉంది. ఇత్తెహాద్ ప్రబలకుండా ప్రతి తెలుగు పౌరుడూ చూసుకోవాలి. ★

జ్యోతిషం శాస్త్రమే

(16 వ పేజీ తరువాయి)

ముహూర్త భాగము కొంత జలార్ధకి వాస్తుభాగములు, తిథి వార నక్షత్ర యోగ కరణములను పంచాంగముతో కూడిన పంచాంగ భాగము ... రచనము నే యెక్కువగా సూచించునది గోచారము.

పంచాంగములో గ్రహగతులు వ్రాయబడి యుండును. రవ్యాది గ్రహము లెప్పుడే నక్షత్రమునుండి యే నక్షత్రమునకు పోవుచుండునో, గ్రహణ సమయము లెప్పుడో, యేయే భాగములకు కల్పించునో సంవత్సరము ముందుగానే పంచాంగకర్తలు నిర్ణయించుచున్నారు. గ్రహములకు వక్రగతి, స్తంభన, అతిచారము, సమగతి మొ॥ వ్రాయుచున్నారు. ఆ విషయములు ఆకాశమందలి గ్రహస్థానముదాయమును పరిశీలించిన యథార్థములని ఋజువగును. పంచాంగములో ఫలానా తేదీని గురుడు స్వస్థానమైన మీనమున ప్రవేశించును (మీనే స్వక్షేత్రే గురుః) అనియున్నదనుకొందము. అంతకుముందు ఆకాశమున గురుడున్న స్థానమును మరునాడు గురుడున్న స్థానమును పరిశీలించినయెడల యథార్థమని సామాన్య దృష్టికే గోచరించును. పంచాంగ విషయములు ఋజువగుచున్నప్పుడు ఆ గ్రహములు, గమనములు ఆధారముగా నిర్మితమైన జ్యోతిష మెట్లు బొల్లగును? పంచాంగకర్తల కీ గ్రహగమనములు, వక్రగతి, స్తంభనల విషయమెట్లు తెలియుచున్నది? మన ప్రాచీనులు కనుగొనిన సూత్రములు నిర్ణయించిన సిద్ధాంతములే యాధారము.

శ్రీ చంద్రగారు "మనోబలంకు మాంత్యస్య" అన్న దానిని సరిగా వ్యాఖ్యానించలేదు. మనోబలముంటే జ్యోతిషం నమ్మనక్కరలేదని అన్నారు. సాధారణంగా చికాకులు కలిగి మనస్సను సమాధాయించుకోలేనప్పుడే, మంచిదినము లెప్పుడో నన్న నశించి తృప్తి కలుగుతుంది. అట్టి మనోబలముంటే, అనగా (ఆధ్యాత్మికమైన మనోబలం) సుఖదుఃఖములు, మానావమానాలు, భాగ్యాభాగ్యాలు మొ॥ ద్వంద్వాలను సంతోషంగాని, విచారంగాని పొందని ఆధ్యాత్మిక మనోబలం ఉన్నప్పుడు జ్యోతిషం చూచుకొని మనస్సంతృప్తి పొందవలసిన అవసరం లేదని భావం.

"మిడిమిడి జ్ఞానం ఉన్నవారు గ్రహాలకు మంత్రాలని చెప్పే"రంటూ కొన్ని పేర్కొన్నారు. "ఆకృష్ణేనరజసా" అనేది సూర్యుని ధూమ్యాకర్షణ శక్తికి సంబంధించినదన్నారు. దానికి జ్యోతిశ్శాస్త్రం తన కారకునిగా సిద్ధాంతీకరించింది. "బృహస్పతే అతియదర్యో" విద్యాంతమూలకమన్నారు. గురుడు విద్యాకారకుడు. కేతువు జ్ఞానకారకునిగా జ్యోతిశ్శాస్త్ర నిర్ణయం. కేతువుకు జ్ఞాన ప్రదాత అని అన్నారు. కేతు వైరాగ్యం, ముక్తి, మోక్షములకు కారకుడని పైశాస్త్రభావం. అట్లే శని జలప్రాణ నిరూపకుడనగా ఆయుఃకారకుడని పై శాస్త్ర ప్రమాణం!

వారు పేర్కొన్న నవగ్రహ మంత్ర వ్యాఖ్యలునూ జ్యోతిశ్శాస్త్రముతో సమన్వయపడుచున్నవి.

శ్రీ చంద్రగారి శ్లోకార్థములు జ్యోతిశ్శాస్త్రముతో సమన్వయపడి, వారి శ్లోకార్థములే వారి ప్రశ్నకు సమాధానములై నిలచుచున్నవి.

పై శాస్త్రములో కొంత ప్రవేశము, నమ్మకము కలిగియుండియూ, తర్కించుట ప్రధానముగా శ్రీ చంద్రగారు వ్యాసమును వ్రాసినారనుటకు నిదర్శనముగా వారి శ్లోకములు సమాధానములే తార్కాణములుగా నిర్వివాదాంశముగా కన్పడుచున్నవి.

ఏ. వి. ఎస్. రామారావు,
విశాఖపట్నం.



తండ్రులు — కొడుకులు

సుమర్తి ... ప్రసాద్

ఆఫీసులో గోడగడియారం అయిదుగంటలు కొట్టింది. ఇక ఆఫీసులో ఉంటే లాభం లేదు. గడియారంముల్లు వెనక్కు తిరిగి గా తిరగవచ్చునన్న భయంతో గుమాస్తాలందరూ ఫైళ్ళన్నీ పక్కన పెట్టి బయలుదేరారు. కాని చంద్రం మాత్రం కుర్చీకి అంటిపెట్టుకుని అలాగే కూర్చున్నాడు. అతని మనస్సంతా పోస్టుమాను మీదే ఉంది. తనదగ్గర పయా పైసా కూడా లేదని చాల యిబ్బంది పడుతున్నాడని కాబట్టి వెంటనే టి. ఎమ్. ఓ. పంపమని యింటికి ఉత్తరం వ్రాశాడు. అంతే 'ఇదొక్కసారికి డబ్బు పంపక పోతారా' అని అతని ధీమా. తనకు ప్రస్తుతం డబ్బు చాలా అవసరము. ఎల్లుండి నుంచీ వరసగా మూడు రోజులు సెలవులు. ఈ మూడు రోజుల్లోను తనూ, నలుగురు స్నేహితులూ కలిసి బెంగుళూరు వెళ్ళటానికి ప్రోగ్రాము వేసికొన్నారు. ఈ రోజు డబ్బు రాకపోతే తను ప్రయాణం మానుకోక పోయినా, కొంచెం మడికట్టుకొని, ఉన్న డబ్బును జాగ్రత్తగా వాడుకోవాలి. టి. ఎమ్. ఓ. ద్వారా డబ్బు తెప్పించటం తనకిది మొదటి సారికాదు. నెలకు రూ. 200/- సంపాదిస్తున్నా, తాను అప్పుడప్పుడూ యిబ్బందులు పడటం సహజం. అసలు సరిగా జీవితాన్ని అనుభవించాలంటే ఈ ముష్టి రెండొందలు ఏమూలకి సరిపోతాయ్! అయినా ఎంత కోసం పంపిస్తారో!...అని అనుకొంటుండగా—

"చంద్రశేఖరశాస్త్రి అంటే ఎవరండీ?" అంటూ పోస్టుమాన్ తయారయ్యాడు.

ఎంతో సేపటినుంచీ ఎదురు చూస్తున్నందుకు ఫలం దక్కిందనుకొని 'నేనే నేనే, యింతవరకూ నువ్వు వస్తావని చూస్తున్నాను. ఎంత?" అని ఆత్రంగా అడిగాడు చంద్రం.

"మీకు టెలిగ్రాము వచ్చింది." అన్నాడు పోస్టుమాన్

"టి. ఎమ్. ఓ. నో, టెలిగ్రామో సరిగ్గా చూడవయ్యా" ఆశ్చర్యంతోనూ, ఆందోళనతోనూ అన్నాడు చంద్రం.

"టెలిగ్రామేనండి" అని కవరును చేతికందిచ్చి సంతకం చేయించుకుని అంతర్ధానమయ్యాడు పోస్టుమాన్.

టెలిగ్రాము ఎవరు పంపారా అని అంతులేని ఆతురతో కవరు చింపినాడు.

మరిపోయినట్లయింది చంద్రానికి. అన్నగారి ఉన్నట్లుగా బయలుదేరి రమ్మని నాకు వ్రాశారు? అదేం! కారణం ఏమీ లేకుండా ఈ టెలిగ్రాము లేమిటో? చంద్రానికి నాన్నగారి మీద విపరీతమైన కోపం వచ్చింది. ఇంటిదగ్గర ఏదైనా ప్రమాదంగా వుందా? ఉంటే మరి ఆ విషయం రాయచ్చుగా!............

దారుకి ఎలా వచ్చాడో అతనికే తెలియదు. ఏమిటో ఆవేదన, ఆందోళన. విషయం తెలియని రోజు! ఇంతకుముందెప్పుడూ అతనికి టి. ఎమ్. ఓలు వచ్చినయ్ గాని టెలిగ్రాములు రాలేదు. తను మాటిమాటికీ డబ్బు పంపమని రాసేవాడు, యింకా ఉద్యోగం వద్దూ. సద్యోగం వద్దూ యింటికి వచ్చేయమని అనేవారూ? ఆ భాగ్యానికి టెలిగ్రాము యివ్వటమెందుకు? అంత తెలివితక్కువగా ప్రవర్తిస్తారా నాన్న? ఏమో, ఎవరు చెప్పగలరు! పెద్దతనం వస్తున్న కొద్దీ మతి స్థిమితం తప్పుతుంటం పెద్దవాళ్ళకు సహజమేగా!........లేక వాళ్ళ అమ్మకేమైనా జబ్బుగా ఉన్నదా? అమ్మమాట తల్చుకొనేసరికి చంద్రానికి దుఃఖం పొర్లుకొచ్చింది. అమ్మ ఆరోగ్యం అసలే సరిగా ఉండదు. ఎప్పుడూ ఏవో మందులు పుచ్చుకుంటూనే ఉంటుంది. ఇంతకుముందు వ్రాసిన ఉత్తరంలో తన ఆరోగ్యం బాగానే ఉందని రాసిందే అమ్మ! ఇంతలోనే ఏం జరిగిందో? ఏమో, ఏ క్షణం ఏమవుతుందో ఎవరు చెప్పగలరు? వాళ్ళ అమ్మ కులాసాగా ఉండాలని దేవుళ్ళకు మొక్కుకున్నాడు చంద్రం.

గడియారం చూసుకొనేటప్పటికి సరిగా ఏడుగంటలు అయింది. ఇంకొక గంటలో మెయిలు బయలుదేరబోతోంది. త్వరగా లేచి బట్టలు సర్దుకుని, హోటల్ బిల్లు తీర్చుకుని, బుక్కింగ్ కౌంటరుదగ్గరకెళ్ళి మద్రాసుకి ఒక టిక్కట్టివ్వమని లోపల గుమాస్తాకి పదిరూపాయలు యిచ్చాడు. గుమాస్తా అదోలా ముఖంపెట్టి "ఇది మద్రాస్ స్టేషన్. యిక్కడి నుంచి యిక్కడికి యిక్కడ టిక్కెట్లు యివ్వరు!" అని హేళనగా అన్నాడు.

ఆదుర్దాలో ఏమంటున్నాడో తెలియక. పొరపాటు తెలిసికొని, బెజవాడకు టిక్కెట్టు తీసుకుని, అప్పుడే కదులుతున్న ట్రైన్ ఎక్కేశాడు చంద్రం.

ట్రైన్‌లో నిలబడటానికి చోటు అంతంత మాత్రంగా ఉంది. ఒకటే ఆదుర్దా. తన బాధ ఎవరికి తెలుస్తుంది? ఎవరికి చెప్పుకుంటాడు?

తన చుట్టూ ఉన్న యితర ప్రయాణీకులు లీలామాత్రంగా కనిపిస్తున్నారు. వాళ్ళ సంభాషణలు అస్పష్టంగా వినిపిస్తున్నయ్. కొంతమంది బిగ్గరగా నవ్వుకుంటున్నట్టున్నారు. మరికొంతమంది వాళ్ళలో వాళ్ళు పోట్లాడుకుంటున్నట్టున్నారు. రైలు మాత్రం ఎక్క వాళ్లు ఎక్కినా, దిగేవాళ్ళు దిగినా, కోలాహలంతో పోటుపడి ఎంతో వేగంగా పోతోంది కాని చంద్రానికి మాత్రం ఆ రైలేమీ మున్నపోలు బండీ మీద ప్రయాణం చేస్తున్నట్లే అనుభవం వచ్చింది. ఈ విధంగా అయితే తను ఎన్నటికి యిల్లు చేరుకుంటాడు? ఎప్పుడు తన తల్లిని చూస్తాడు?

క్షణమొక యుగంలా గడుస్తోంది. ఏమిటేమిటో ఆలోచనలు గిరికీలు వేస్తున్నయ్. చంద్రం ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. ఎంతసేపటికీ వాళ్ళ అమ్మను గూర్చిన ఆలోచనలే. తన తల్లి సుఖంగా ఉంటే తనకదే పదివేలు. అమ్మను చూడక దాదాపు సంవత్సరం అయింది. డబ్బు పంపటం తప్ప వాళ్ళనాన్న తరచు ఉత్తరాలు వ్రాయరు. అమ్మరాసే ప్రతి ఉత్తరంలోనూ పెళ్ళిచేసుకోమని పోరుతూ ఉంటుంది. తను పెద్దదాన్ని అయిపోయానని, ఒక్కగానొక్క కొడుకు పెళ్ళివైభవం జరిగితే తను కోవలసింది యింకేమీ లేదని, ఏమేమిటో వ్రాస్తూ ఉంటుంది. చంద్రం పదిరోజుల క్రితం వ్రాసిన ఉత్తరంలో గాబోలు పెళ్ళి విషయం ప్రస్తావించి సుముఖభావం వ్యక్తపరిచాడు. మరి యింతలోనే ఈ టెలిగ్రామేమిటో? అంతా అయోమయంగా ఉంది.

ఛ! ఏమిటీ పిచ్చి పిచ్చి పలకల ఆలోచనలు? తన తల్లి కులాసాగానే ఉంటుంది. ఎవరో జ్యోతిష్కుడు కూడ చెప్పాడు అమ్మ నూరేళ్ళు బ్రతుకుతుందని. అలా జరగాలని మనసారా భగవంతుని ప్రార్థించాడు చంద్రం.

భగవత్ప్రార్థనతో చంద్రం మనస్సు కొంత కుదుటపడింది. అయినా ఆలోచనా తరంగాలు చంద్రాన్ని యింకా ఉక్కిరి బిక్కిరిచేస్తూనే ఉన్నయ్.

కొద్దిగా కూర్చోటానికి స్థలం దొరికింది. కూర్చోగానే కునుకుపట్టింది. కళ్ళు తెరవగానే తెల్లవారింది. తెనాలిస్టేషన్ వచ్చింది.

అమ్మయ్య! ఇంకొక అరగంటలో బెజవాడ చేరుకోవచ్చు. అరగంట అయిదు నిమిషాలలాగా గడిచిపోయింది. రైలుదిగి బయటికివచ్చి, టాక్సీఎక్కి పోరంకి పొమ్మని డ్రైవరుకు చెప్పాడు చంద్రం.

టాక్సీ వాకిటిముందు ఆగినా ఎవరూ బయటకి రాలేదు. కాని ముగ్గుతో వాకిలి మాత్రం కళకళలాడుతోంది.

టాక్సీవాడికి డబ్బులిచ్చిపంపి 'అమ్మా' అని బిగ్గరగా అరుస్తూ కాళ్ళ బూట్లైనా విప్పకుండా సరాసరి లోపలి వసారాలోకి వెళ్ళాడు చంద్రం.

"ఏం నాయనా కులాసాగా ఉన్నావా?" అంటూ చంద్రం తల్లి సుభద్రమ్మగారు పలకరించి కాళ్ళకు నీళ్ళిచ్చింది.

చంద్రం ఆమె ముఖం చూడగానే ఎంతో బరువు తీసి వేసినట్లయింది. ఎంతో ఆనందం పొందాడు. అమ్మ కులాసాగానే ఉంది. ఇంకేం భయం లేదు. సంతోషంతో నోట మాట పెగల్లేదు.

అమ్మ ఒంట్లో ఆరోగ్యంగా ఉంటోందా అని తల్లిని అడిగాడు.

"ఫరవాలేదు నాయనా. ఈ మధ్య కొంచెం కులాసాగానే ఉంటున్నాను. సరేగాని, అనుకోకుండా వచ్చావేం? సెలవులిచ్చారా? మరి అట్లా చిక్కిపోయావేం?"

"ఏమిటమ్మా నీవుకూడా తెలియనట్లు మాట్లాడుతావే? అర్జంటుగా బయలుదేరి రమ్మని నాన్న నిన్న టెలిగ్రాం యిచ్చారని నీకు తెలియదూ? ఏమిటో అంతా అర్థంకాదు. ఏం జరిగిందో, ఏం కొంపమునిగిందో అనుకుని ఉరుకులు పరుగులమీద వచ్చాను. ఇప్పటివరకూ నా మనసు మనసులో లేదు" చంద్రం అన్నాడు.

"టెలిగ్రాం యిచ్చారా మీ నాన్న! నాతో చెప్పలేదే! ఉత్తరం వ్రాశానని చెప్పారు. ఏమిటో చాదస్తం మనిషి."

"నీ ఒంట్లో ఆరోగ్యం సరిగా ఉండదు. నీకెలా ఉందో అని వచ్చాను. అబ్బ ఇంత బాధ నా జన్మలో ఎప్పుడూ పడలేదమ్మా."

"కాస్త కాఫీ త్రాగు నాయనా, ప్రాణం కుదుటపడుతుంది. కళ్ళు లోతులకు పోయి, ఎర్రగా ఉన్నయ్ చూడు" అని సుభద్రమ్మగారు కాఫీ యిచ్చింది.


చంద్రం కాఫీ చప్పరిస్తూ "రాత్రి భోజనం చెయ్యలేదమ్మా. ఏం సహిస్తుంది? అయితే నాన్న ఏరీ?" అడిగాడు.

"ఇప్పుడే అట్లా పొలంకేసి వెళ్ళారు. వేడి నీళ్ళు కాగిఉన్నయ్. స్నానం చెయ్యి ప్రాణం తేరుకుంటుంది. ఈలోగా కొంచెం ఉప్మా చేస్తాను." అంటూ సుభద్రమ్మగారు వేడినీళ్ళు తోడియిచ్చింది.

చంద్రం టవలు తీసుకొని నీళ్ళ గదిలోకి వెళ్ళుతూ "నాన్న చేసేపని కాదులే. ఇలా అర్థంపర్థం లేకుండా టెలిగ్రాం యివ్వటంలో ఆయన ఉద్దేశం ఏమిటో!" అన్నాడు.

"చాలా గొప్ప ఉద్దేశంరా అబ్బాయి! ఆ, ఎంతసేపయిందేమిటి వచ్చి?" అంటూ చంద్రం తండ్రి రమణయ్యగారు అప్పుడే యింట్లోకొచ్చి పలకరించారు.

తండ్రికి సమాధానం చెప్పకుండానే



—చిత్రం : కస్తూరి విశ్వనాథ్, మద్రాసు.

తండ్రులు - కొడుకులు

చంద్రం బాత్ రూములోకి వెళ్ళి గళ్ళాలున్న తలుపు వేసికొన్నాడు.

"మీరు చేసే పనులన్నీ యింతేనండీ. ఏం కొంప మునిగిందని టెలిగ్రాం యిచ్చారు? ఆ బాయన ఎలా గిలగిలాడి పోయాడో చూశారా! అబ్బే, మనిషికి మంచీ చెడ్డా బొత్తిగా తెలియవు." సుభద్రమ్మ గారు భర్తని మెత్తగా మందలించింది.

"ఓహో; నీకు చెప్పలేదు గాబోలు టెలిగ్రాం యిచ్చానని. మరిచిపోయాను సుమా! ఏం లేదు, వాడిని చూడాలని అనిపించింది. వాడు ఉత్తరాలు వ్రాయటం ఎప్పుడూ అలవాటు లేదుగా! అందుకని టెలిగ్రాం యిచ్చాను వెంటనే బయలుదేరి రమ్మని. ఈ మాత్రానికే యింత కంగారెందుకు?"

"అనుభవించినవాళ్ళకి తెలుస్తుంది కంగారెందుకో! అన్నీ అర్థం పర్థం లేని పనులు. చెప్పినప్పుడు అనవసరంగా రావటం కదూ!"

స్నానం చేసిన చంద్రం నీళ్ళగదిలోనుంచి బయటకు వస్తూ అన్నాడు.

"నాతో ఏం పోట్లాడుతావు గాని, నీవు వెళ్ళి ఒక ధోవతీ కట్టుకురా. మీ అమ్మ టిఫిన్ చేసింది. మనిద్దరం కలిసి తిందాం. త్వరగా రావాలి" అంటూ చంద్రాన్ని మరిపించటానికి ప్రయత్నించారు రమణమూర్తిగారు.

తండ్రిమీద చంద్రానికి విపరీతమైన కోపం వచ్చింది. అయినా విషయం ఏమిటో తెలిసికొందామని ధోవతి కట్టుకొచ్చి వాళ్ళ నాన్నకి కొంచెం దూరంగా కూర్చున్నాడు.

ఇద్దరూ కలిసి వేడివేడి ఉప్మా ఆరగిస్తున్నారు. ఎలా సంభాషణ మొదలుపెట్టాలో తెలియక తికమక పడుతున్నాడు చంద్రం. అందుచేత తనంతటతాను ముందుగా ఏమీ మాట్లాడకూడదనుకున్నాడు.

"ఉప్మా మహా పసందుగా ఉంది కదూ, చంద్రం! ఇంకా మరి కొంత వడ్డించవే అమ్మాయీ. మీ అమ్మ చేసిన పదార్థాలు చాలా అమోఘంగా ఉంటాయిలే! వంటలో మటుకు మీ అమ్మ మంచి నేర్పరి" కొడుకుతో అన్నారు రమణమూర్తిగారు.

"సరే, కొందరు కొన్ని విషయాలలో నేర్పరులు. కొందరు టెలిగ్రాములతో యితరులను కంగారు పెట్టటంలోనూ"...

"మరికొందరు మాటిమాటికీ టి.ఎమ్.ఓ.లు పంపమని రాయటంలోనూ... అంతేగదూ! ప్రతిసారి నీకు యిదో అలవాటయింది. నెలమాత్రం డబ్బు ఎక్కడినుంచి తేను? మన కష్టం తరగని అక్షయపాత్ర కాదుగదా!" చిరుకోపంతో అన్నారు రమణమూర్తిగారు.

"డబ్బు పంపమని మిమ్మల్నెవరూ బలవంతం చేయటంలేదు. డబ్బు ఉన్న రోజున తింటాను. లేనిరోజున పస్తుంటాను. ఏం చేస్తాను మరి. చాలీచాలని జీతంతో!"

"ఆం. చాలీచాలని జీతంట! నెలకు రెండువందలు నీకు ఒక్కడికీ పంపుతున్న మాట! అహో, ఏం కలికాలం! తప్పులుచేసి ఉంటున్నావన్న మాట! నా మాట అచెప్పావులే, యిక నాకువద్దులే!"

"ఎవరికర్మలో ఎలా జరగాలో అలా జరుగుతుంది. మిమ్మల్ని డబ్బు పంపమని యికనుంచి వ్రాస్తే ఒట్టే..." అమ్మా, త్వరగా వంట చెయ్యి. భోజనం చేసి అలా ఊళ్లో కెళ్ళి నలుగురి స్నేహితులనీ చూసి రాత్రి రైలుకి వెళ్ళిపోవాలి. రేపు సెలవుకూడా లేదు" చంద్రం కొంచెం తీవ్రంగానే అన్నాడు.

"అయితే ఆదివారం నాడు కూడా నీకు ఆఫీసు ఉంటుందిటయ్యా! అంత కోపం అయితే ఎట్లాగురా అబ్బాయ్! పెళ్ళి చేసుకోవలసిన వాడివి. పైకి రావలసినవాడివినూ! నువ్వు అక్కడ డబ్బులేక యిబ్బంది

నడుస్తుంటే, నీ మనస్తత్వం యొక్క ఆ లోతు తెలుసుకోలేనా! ఎప్పటికప్పుడు, ఎంత డబ్బు కావాలి నీ కంత, నేను పంపిస్తూనే ఉన్నానుగదా! మరి నువ్వు ఖర్చు తగ్గించమని చెప్పి [illegible]?" [illegible] అన్నారు రఘురామయ్య గారు.

"నేను దుబారా ఖర్చు చేయటం లేదు నాన్నా. ఒక్కొక్క ఖర్చులు అత్యవసరంగా వచ్చి పడ్డాయ్! అక్కడికీ చాలా జాగ్రత్తగానే వాడుకుంటున్నాను. మీకు మాత్రం తెలియనిది ఏముంది. మా క్లాసులో 200 రూ. జీతం ఏం సరిపోతుందని?" చంద్రం కూడ కొంచెం తగ్గి అన్నాడు.

"తెలియకేం నాయనా, తెలుసు. [illegible] చెప్పాడు. ఆ [illegible] మాటాడుదామని [illegible] ఆ సంబంధం వదులుకోవలసి [illegible]. చాలా చక్కటి సంబంధమని తెలిసినా [illegible]. అటువంటి [illegible], ఎప్పటికీ నీకు డబ్బు ఇబ్బంది ఉండదు. కాబట్టి [illegible] మీ అమ్మ, నేనూ, నీవూ వెళ్ళి చూసివద్దాము. తెలిసిందా, ఇప్పటికి నా ఎందుకు రమ్మని [illegible]" చాలా గంభీరంగా [illegible] రఘురామయ్య గారు.

"[illegible] మాత్రం అయినా చెప్పలేకుండా? నాకు తెలియకుండా [illegible] అంత మాట ఎందుకో? నాకు తెలియకుండానే అమ్మాయి పెళ్ళి [illegible]" [illegible]

విషయం అర్థం అయింది చంద్రానికి. మాట్లాడకుండా ఊరుకున్నాడు.

"మాట్లాడవేరా చంద్రం! ఏంటోను సముద్రంలో మునిగి ఉన్నావా?"

"ఏంటోను సముద్రంలో గాదు నాన్నా, [illegible] సముద్రంలో మునిగిపోయాను మీ వలన! ఇప్పుడే [illegible] నాకు పెళ్ళెందుకు నాన్నా! పెళ్ళి [illegible] కాదుగా! ఇప్పుడప్పుడే నేను పెళ్ళిచేసుకోను నాన్నా. నా కాళ్ళమీద నేను నిలబడినట్లు అనిపించినప్పుడు పెళ్ళి చేసుకో[illegible]" [illegible] చంద్రం.

"అదీ [illegible] నీ కాళ్ళమీద నీవు నిలబడేట [illegible] పెళ్ళి [illegible] ఆ పని [illegible] కాదు! [illegible] అటు పాతిపాట [illegible]

"ఈ ఉత్తరంలో రాయలేదేం?" నిగ్గదీసి అడిగారు రఘురామయ్యగారు.

ఏం సమాధానం చెప్పాలో తెలియక చంద్రం [illegible] వాళ్ళ అమ్మగారింటి [illegible] "అమ్మా, నీకేనా అమ్మాయిగారి అని లోపాయకారీగా [illegible] ఇంట్లో [illegible] చెప్పాలి?" అన్నాడు.

"[illegible]! నీకూ పెళ్ళి చేసికునే ఈడు వచ్చింది చేసికుందామని కోరిక కూడ కలిగింది. అలా కలగటం సహజం. తప్పేం లేదు.

నీ కోరిక తీర్చటం మా ధర్మం. ఆ మాట కాదనే మా హక్కు కూడాను. కాబట్టి నా మాటకు అడ్డు చెప్పవద్దు" అనునయంగా [illegible] అన్నారు రఘురామయ్యగారు.

సుభద్రమ్మగారు కల్పించుకుని "నా మాట వినరా నాయనా, ఆ మంచి [illegible] కూడా [illegible] ఆరోగ్యం [illegible] చేసుకుంటున్నావ్! నేను బ్రతికి ఉన్నన్నాళ్ళు [illegible]. నా చేతుల మీదుగా నీ పెళ్ళి జరిగేటట్లు చూడు." దీనంగా అడిగింది.

చంద్రం కాదనలేక పోయాడు.

"[illegible] పెళ్ళి [illegible] సమస్యలో నాకు పెళ్ళి జరిగింది. ఆ సమస్యలో నే చాలా సతమతమయ్యాను. అప్పటి నా సమస్య, మీ అమ్మ సమస్య కలిపితే ఇప్పటి నీ సమస్య [illegible]. మరి నీకు ఈ సమస్యలో పెళ్ళి చేసుకుంటానని ఎందుకు కూడదు? [illegible] వాళ్ళ [illegible] పిల్లను చూడటానికి వస్తామని [illegible]. నా మాట దక్కించావ్!" రఘురామయ్యగారికి ఎనలేని [illegible].

* * *

నిజం చెప్పాలంటే, చంద్రానికి కూడ పెళ్ళి చేసుకుందామని కోరిక ఉన్నట్లు [illegible]. [illegible] పెళ్ళి చేసుకొని, చక్కని కాపురం [illegible] సంసారంలో ఆ ముచ్చట [illegible] ఒంటరి జీవితం గడపటం చాలా బాధాకరమైన విషయం. [illegible] కంటే చిన్నదాన్ని చేసికొని [illegible] సంసార సుఖామృతం చవి చూస్తూ ఉంటే ఎంత బాగుంటుంది.

చంద్రం [illegible] ఇంతకీ ఆ [illegible] ఎలా ఉంటుందో! [illegible] ఆలోచించాడు. [illegible] బాగానే ఉండవచ్చు!

[illegible] బాగా చదువుకున్నది [illegible] ఆడపిల్లలకి అనవసరము. ఎందుచేతంటే కాలేజీలు, యూనివర్సిటీలు బాగా పాడైపోయినాయ్!

[illegible] ఇంతవరకు [illegible] సినిమాలకనీ, పార్టీలకనీ [illegible] డబ్బు అయిపోతోంది. సరే టాక్సీల సంగతి చెప్పనక్కరలేదు [illegible] సినిమాలు అలవాటైతే టాక్సీ [illegible]! [illegible] ఖర్చులు [illegible] అవుతాయ్ [illegible]. పెళ్లి [illegible] జీతం [illegible] బాగుంటుంది [illegible]! రూ. 200/-వరకూ ఏంచేస్తాయ్! రూ 60/-తో [illegible] సంసారాలు ఎన్ని లేవు!

"నాన్న చెప్పిన మంచి బాగా పనిచేయవచ్చు. ఇంతకీ పల్లెమంది కాదుగదా! అయినా [illegible] పల్లెటూళ్లో [illegible] ఉన్నారు!" [illegible] పిల్లలు ఉన్నారన్న [illegible] పల్లెటూరిపిల్ల [illegible] చేసినా ఊరుకోదు!

పెళ్లి చేసికుంటే [illegible] తీసికెళ్ళాలి. హోటలు భోజనం [illegible] తినలేను. ప్రస్తుతానికి [illegible] ఉంటున్న గది [illegible]. [illegible] ఒక [illegible] అద్దెకు తీసుకోవాలి!

[illegible] అన్నం [illegible] పప్పు, పులుసులూ [illegible] వడ్డించాలి! [illegible]!..........

'[illegible] అన్నం వడ్డించావు, కూరా [illegible]' అమ్మ [illegible] చంద్రం [illegible].

[illegible] సుముహూర్తం [illegible] బయలుదేరి వెళ్ళారు. పిల్ల తండ్రి, [illegible] ఆహ్వానించి అతిథి మర్యాదలు చేశారు. [illegible] అమ్మాయిని తీసికొచ్చి [illegible] కూర్చోపెట్టి [illegible] వెళ్లిపోయింది. ఆ అమ్మాయి తలిదండ్రుల పని అయిపోయినట్టు.

[illegible] ఆ అమ్మాయిని [illegible] చంద్రం. [illegible] అందంగా [illegible] చాలా [illegible] ఉంది. [illegible] ఉండదని చంద్రం [illegible] అనుకుంటున్నాడు.

పకపకలు

పదమూడేళ్లా నిండిన ఒక తల్లి నాలుగేళ్ళ అబ్బాయితో యిలా అంది.

తల్లి: చిట్టూ! నీకు చీ...న్న చెల్లాయంటే యిష్టమా. చీ...న్న తమ్ముడంటే యిష్టమా?

చిట్టు: (ముద్దుగా) నాకు చీ...న్న కుక్కపిల్ల అంటే ఇష్టమమ్మా

* * *

ఒక డాక్టరు సంవత్సరమైనా డబ్బు చెల్లించని ఒక పేషెంటుకు బిల్లు పంపిస్తూ, దానిలో "సరిగ్గా సంవత్సరమయ్యింది" అని వ్రాశాడు. ఆ బిల్లు చూసుకున్న పేషెంట్ దానిమీదే "హేపీ బర్త్‌డే" అని వ్రాసి వెనక్కి పంపించేశాడు.

* * *

ఆవిడ: ఏమండీ! మొన్న అబ్బాయి పుట్టినరోజు పండక్కి ఆ గట్టిగావున్న కృష్ణునిబొమ్మ మీరేనా తెచ్చారు?

ఆయన: ఆ! ఏమే! పగిలి పోయిందా యేమిటి?

ఆవిడ: పగిలిపోలేదండీ. ఆ బొమ్మపెట్టుకొని గుల్లగావున్న మిగతా బొమ్మల్ని పగలగొట్టేస్తున్నాడండీ మనవాడు!

* * *

ఒక సిటీబస్సు ఓమురికిగుంట దగ్గరకువచ్చి ఆగింది. అంతకు ముందే ఆ సంగతి తెలిసిన ఒకామె, తన చేతిలో వున్న స్మెల్లింగ్ బాటిల్ మూత తీసి వాసన చూస్తోంది దుర్వాసన నుండి తప్పించుకోడానికి. ఈ లోగా అందులోవున్న ఓ పల్లెటూరి వాడికి ఒక్కసారిగా పెద్ద వాసన వేసింది. వాడు వెంటనే ముక్కు మూసుకుని కళ్లుచిట్లించి బాటిల్ వంక చూస్తూ, "ఏనమ్మోయ్ తొందరగా దానికి మూత బిగించెయ్" అని అరిచాడు అసలువిషయం తెల్సుకోకుండా!

కొవ్వల హేమాద్రి, గొల్లప్రోలు.

తండ్రులు - కొడుకులు

"ఒకపాట పెద్ద బాగా పాడు అమ్మాయ్" అని సుభద్రమ్మగారు పురమాయించింది.

త్యాగరాజకృతి ఒకటి చాల తీయగా, హాయిగా పాడింది. త్యాగరాజకృతులంటే నచ్చని చంద్రానికి కూడ ఆ అమ్మాయిపాట నచ్చింది. ఆకృతి నచ్చితే అన్నీ నచ్చినట్టే!

"పేరేమమ్మాయ్?" అని అడిగారు రమణమూర్తిగారు.

"సంగీతం' అండీ." సంగీతంలాగానే పలికింది.

"పార్థసారథీకూడా రామమూర్తి గారూ" చంద్రం అందానుకొని, అంటే బాగుండదనుకున్న మాటలు రమణమూర్తిగారే అనేశారు.

కొంచెం సేపయినతర్వాత రమణమూర్తిగారి సంజ్ఞతో ఆ అమ్మాయి లోపలికి వెళ్ళిపోయింది. ఆ అమ్మాయి గమనం కూడ స్వరగమనంలాగా వుంది.

"ఇంటికివెళ్ళి అన్ని విషయాలూ ఉత్తరం ద్వారా తెలియజేస్తాం, రామమూర్తి గారూ" అని రమణమూర్తిగారు తెలిపారు. ఎంతస్నేహితులైనా, లౌక్యం ఉపయోగించాలిగా మరి! పిలవక్కర్లేనా అక్కడే ఆ విషయం చెప్పేస్తే మగపెళ్ళివాళ్ళహోదాకి భంగం కాదూ!

సెలవు తీసుకొని రాత్రికి యింటికి వచ్చారు ముగ్గురూ. సుభద్రమ్మగారు పిల్ల అందాన్ని అడుగడుగునా మెచ్చి చాల మురిసిపోయింది. అటువంటి పిల్ల యింట్లో వుంటే చాలు, యింటికి కళవచ్చి నిండుగా వుంటుంది" అని అనుకుంది.

రమణమూర్తిగారుకూడ సంతోషంగానే వున్నారు. కోడలు యోగ్యురాలుగానే వుందని తృప్తిపడ్డారు.

ఇక చంద్రం సంగతి చెప్పనే అక్కర్లేదు. తన మనస్సునే అక్కడ మరిచిపోయి వచ్చాడు. రాత్రి అంతా నిద్రలేదు.

మరునాడు ప్రొద్దున రమణమూర్తిగారు చంద్రం అభిప్రాయం అడిగారు. ఎప్పుడు ఆవిషయం అడుగుతారా, ఎప్పుడు చెప్తానా అని ఉవ్విళ్ళూరుతున్న చంద్రం, సమయం వచ్చేసరికి తలవంచుకొని సిగ్గుపడిపోయాడు. చంద్రం మనోభావాన్ని గ్రహించిన రమణమూర్తిగారు,

"అయితే వాళ్ళకు ఉత్తరం రాస్తాను. మిగతా విషయాలు మాట్లాడటానికి రమ్మని." అన్నారు.

"మిగతా విషయాలంటే ముహూర్తం వగైరాలేగా."

"ఆ, ఆ. ముహూర్తం, కట్నం వగైరాలు" మామూలు ధోరణిలో అన్నారు రమణమూర్తిగారు.

"కట్నం! కట్నం తీసుకుంటారా నాన్నా, కొత్తగా మాట్లాడుతున్నారే! వాళ్ళకీ మనకీ మధ్య కట్నాలేమిటి! పైగా మీ స్నేహితులు కూడాను ఆయన!"

"స్నేహితుడైతే, స్నేహితుడైతే మటుకు కట్నం పుచ్చుకోకూడదనేది ఏమున్నది? స్నేహానికి స్నేహమే. వ్యవహారానికి వ్యవహారమే. బంధువుల్లోనే కట్నాలు యిచ్చి పుచ్చుకోటాలు జరుగుతూంటే, స్నేహితుల సంగతి మాట్లాడుతావేమిటి. నాకు ఏమీ తెలీదనుకున్నావు!" కొంచెం తీవ్రంగానే అన్నారు.

"ఏమైనాసరే, కట్నం పుచ్చుకోకూడదనుకున్నాను నాన్నా, మనకీ కట్నం ఎందుకు చెప్పండి? ఉన్న ఆస్తి చాలదా?"

"నువ్వు కొంగొత్తగా కట్నం తీసుకోవద్దంటే! పెళ్ళిళ్ళమీద ఖర్చులు, ఆ తర్వాత మిగతా విషయాలు పెద్దవాళ్ళం మేం చూసుకుంటాం! కట్నం వద్దంటూ తిమ్మిరి తిప్పివాడా! ఇవ్వటం వాళ్ళ విధాయకం. పుచ్చుకోటం మనవిధాయకం. మనకీ ఆడపిల్లలుంటే మనం యివ్వమా? వాళ్ళకి మగపిల్లలుంటే వారు పుచ్చుకోరా? నీకింకా చిన్నతనం పోలేదులే!"

"ఈ కట్నాలు యివ్వటం, పుచ్చుకోవటం ప్రతివాళ్ళకీ పెద్దజబ్బు అయిపోయిందినాన్నా! వీటివల్ల ఎన్ని పచ్చని సంసారాలు అప్పులపాలై చితికి పోతున్నయ్ చూడండి ఈ రోజుల్లో ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చెయ్యలేక సంవత్సరాల తరబడి యింట్లో అట్టే పెట్టుకొని నిస్సహాయంగా కుమిలిపోతున్న గృహస్థుల గురించి కొ...

ఆలోచించండి. చదువుకున్న వాళ్ళం, తెలిసినవాళ్ళం మనమే అజ్ఞానంలో పడితే ఎట్లా? వాళ్ళనుంచి కట్నం తీసుకుంటేనేగాని మనకి జరగదా?" ఉపన్యాస ధోరణిలో అన్నాడు చంద్రం.

"జరగదని కాదు కట్నం తీసికోవటం ఆచారం కనుక తీసికోవటంలో తప్పేమీ లేదు. కట్నం, కానుక — అన్నారు పెద్దలు. మనం గుళ్ళో దేవుడికి కానుక వెయ్యటం లేదూ? అలాగే ఆడపిల్ల తన కాబోయే భర్తకు కానుకగా కట్నం యివ్వాలన్న మాట. స్త్రీకి భర్త దైవంతో సమానం అని అందుకే అన్నారు!"

"మీ వ్యాఖ్యానం చాలా బాగుంది నీచమైన వరకట్నాన్ని పవిత్రమైన దేవుని కానుకతో పోల్చారుగదూ పెద్దలు!" ఇంత కన్న ఘోరం యింకోటి ఉండదు."

"నాకు శాస్త్రాలు చెప్పొద్దు లేరా! కట్నం, కానుక అని ఎందుకన్నారో చెప్పాను తెలియనివాడివి కనుక. మరి మా అప్పులు, ముచ్చట ఎప్పుడు తీరుతుంది? నేను చేసే పెళ్ళి యిది ఒకటే గదా నా జీవితంలో."

"మీ అప్పులు, ముచ్చట్లకోసం నా ఆశయాల్ని వదలుకోను. కట్నం లేకుండా పెళ్ళి చేసుకొని, నాతోటి యువకులకు మార్గదర్శకంగా వుంటాను కొంతవరకైనా నాశక్తి తగ్గట్టు ఒక్క కన్యాదాతనైనా కట్న పిశాచ బారినుండి విముక్తుడ్ని చేశానన్న తృప్తి ఉండాలి నాకు," ఆవేశంతో అన్నాడు చంద్రం.

"ఏమిటోయ్ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావే! నీ కొన్నంతా మరమ్మత్తు చేస్తావా ఏమిటి? లోకం చాలవరకు పాడైపోయింది. మరమ్మత్తు చేయటం మనలాంటి సామాన్యుల వల్ల కాదు. ఏటికి ఎదురీద సామర్థ్యం మనకి లేదు. నలుగురితో పాటు నారాయణా అనుకోవాల్సిన రోజులు. చదివేసి ఉన్నమతి పోయిందన్నట్లు మరీ అయోమయంలో పడుతున్నావే!" హెచ్చరించారు రామమూర్తిగారు.

"మతిపోవటానికి నాకింకా పెద్దతనం రాలేదు. అన్ని విషయాలూ తెలిసే మాట్లాడుతున్నాను."

"తెలిసే యిలా ఎందుకు మాట్లాడుతావ్. వేలకు వేలు డబ్బు ఖర్చుపెట్టి నీకు చదువులు చెప్పించి పెద్దవాడ్ని చేసింది యిందుకేనా? నీ చదువూ, సంధ్యా కోసం పది వేల రూపాయలు అయినాయ్. ఈ డబ్బంతా కట్న రూపంలో రాకపోతే మరి ఎట్లా రాబడతాం?"

"నాకు చదువు చెప్పించినందుకు, నాకు పిల్లనిచ్చే ఆయనకు శిక్ష విధిస్తారా? నేను మీకెళ్ళకోసం చదువుకోలేదు. మీరు అప్పులు చేసి నాకు చదువు చెప్పించలేదు గదా! నా ఆస్తి తాలూకు డబ్బుతో చదువుకున్నాను."

"ఏమిటి. నీ ఆస్తి తాలూకు డబ్బా? నీకు ఆస్తి ఎక్కడిదోయ్? ఇదంతా నా స్వార్జితం. నేను తలుచుకుంటే నా ఆస్తిలో నీకు చిల్లిగవ్వకూడా ఇవ్వను. ఏమనుకున్నావో నా సంగతి నీకింకా పూర్తిగా తెలియనట్టుంది!"

"మరేం ఫరవాలేదు. రెక్కలమ్ముకుని పొట్ట పోసుకోగల శక్తి నాకువుంది. మీ ఆస్తికోసం ఇక్కడ ఎవరూ కాచుకూచోలేదు." వ్యవహారం చాలదూరం పోయింది

"ఏమిట్రా నాయనా. ఈ గొడవ?" అంటూ సుభద్రమ్మ గారు అక్కడికి వచ్చారు.

"ఏమిట్రా నాయనా. ఈ గొడవ?" అంటూ సుభద్రమ్మగారు అక్కడికి వచ్చారు.

"ఏమీ లేదులే అమ్మా." తల్లి ఏమనుకుంటుందో అని కొంచెం తగ్గాడు చంద్రం.

"ఏమండీ. వాడిష్టప్రకారమే కానియ్యకూడదూ? కట్నం వద్దంటుంటే మీకీ పంతం ఏమిటి?" సుభద్రమ్మగారు భర్తతో అంది.

"కట్నం వద్దనటానికి వీడెవడే? వీడికి అధికారం ఎవరిచ్చారంట?" రామమూర్తిగారి కోపం ఇంకా తగ్గలేదు.

"అమ్మా, నేను ఆ అమ్మాయిని తప్ప ఇంకెవరినీ చేసికోను. కట్నం, గిట్నం నా కక్కరలేదు. కట్నం విషయంలో నాన్నకీ రామమూర్తిగారికీ నా ఇష్టప్రకారం ఒప్పందం కుదరకపోతే, నా దారి నేను చూసుకుంటాను. ఇది నా దృఢనిశ్చయం. నా నిశ్చయాన్ని మార్చటం ఎవరి తరమూ కాదు." చంద్రం తల్లితో అన్నాడు.

"నీ ఇష్టప్రకారమే జరుగుతుంది బాబూ, ఈ భాగ్యానికి ఇంత రాద్ధాంతం, రభస ఎందుకు?" అని కొడుకుతో అని "ఏమండీ, వాడ్ని చిన్నమాటా, పెద్దమాటా అనకండి. మనసు కష్టపెట్టుకుంటాడు. మద్రాసునుండి పిలిపించింది ఇట్లా నానామాటలూ అనడానికేనా?" అని రామమూర్తి గారితో అన్నది.

"నేను వాడిని నానామాటలూ అంటున్నానేం? వాడే మీదమీదికి వస్తున్నాడు. పైగా నీవుకూడా వాడిపక్షమే మాట్లాడుతావే! నేను ఏమిచేసినా వాడి క్షేమంకోసే చేస్తాను. ఇంతకూ రామమూర్తి గారికి

తండ్రులు - కొడుకులు

కట్నం యివ్వగలస్తోమత ఉంది. ఆయన యొక్క కీర్తినిబట్టి ఆయన యివ్వగలిగినంత కట్నం పుచ్చుకుందాం. మనమేం బలవంతం చెయ్యొద్దు. ఆయన కట్నం యిస్తానంటుంటే పుచ్చుకోక పోవటం ఏం మర్యాద? వీడి మొహం వీడికేం తెలుసు లే. నేను మాట్లాడతా ఆవ్యవహారమంతా" చంద్రం తాతయ్యకు చెప్పినట్లు రఘురామయ్యగారు వివరించారు.

"ఆడపిల్లల పెళ్ళిళ్ళ కోసం. పొట్ట కట్టుకుని డబ్బు నిల్వచేసి, అప్పులు చేసి కాలక్షేపాలు కరిగించి అప్పుచేసి పెళ్ళి చేయటం పోయిందని తమ పిల్లకు కన్నె చెర వదలి ఉందని తప్పు ప్రతిష్ఠగా సాగుతుంటే యిస్తున్నారా ఈ కట్నాలు? సాగుతున్న వాళ్ళ యిష్టంగా కట్నంగా యిచ్చే డబ్బు వివాహ కార్యాలకు యిష్టం వినియోగించ కూడదా?" అని చంద్రం అన్నాడు.

"సరే అయితే! ఏమీవ్ అమ్మాయి నచ్చక పోతుందనుకోకు గాని, వాడికి కొంచెం కాకి యిచ్చి. అమ్మాయిని పిల్ల నచ్చిందంటున్నాడని రామయ్యగారికి రాస్తాను. కట్నాన్ని కూర్చి విడి చే మాట తగినప్పుడే పెళ్ళి చేద్దాం ఇప్పటినుంచీ తొందరేముంది?" తాలకొప్ప ఉపాయం వచ్చినట్లు రఘురామయ్య గారు తనలో తాను సంతోషపడ్డారు.

"నా భావాలు నాకు తీవ్ర వివాహాలు కూడ కట్నం లేని వివాహాలంటే ఇష్టపడుతున్నాను. ఆయనకు మీరు సమాధానం చెప్పే నే రాస్తాను కుండ మూటగా చెప్పకుండా రాయటం అనవసరం. అటు మానాన్నగారు యిటు వాడి చేత పది నేను ఆ అమ్మాయిని చేసుకు తీర్చాను" అన్నాడు చంద్రం.

"ఎంత అందమైన అమ్మాయిలకోసమైనా కూడ్దగట్టిన వారు అంత అవకాశం వస్తే వాడని నేను అనుకోను. ఈ తరం రాజ్యం ఉంటే ఓచ్చిన మంచి పెద్దవాళ్ళ నీతులు చెప్పేది నిజం చేయబోకు. నాలుగున్న

"నా సంగతి నేను చూసుకోగలను. మీ విషయం చెప్పండి. ఆ పెళ్ళి జరిగితీరవలసిందే మీరు రాసివ్వండి. అమ్మా, మీరు సరే పెళ్ళి చూ... చేసుకుంటాను" అని గట్టిగా అన్నాడు చంద్రం.

"నా యిష్టం లేకుండా నీ పెళ్ళి చేసు కుంటావు? పెళ్ళి ఎలా జరుగుతుందో చూస్తాను. అటు మానాన్నగారు యిటు నాన్నగారు కట్నం లేకుండా నీ పెళ్ళి జరగనివ్వను"

... కట్నంకోసం కూర్చుని భగవాను గట్టిగా ... అని ... చెప్పుకొంటు చంద్రం.

"నీ నా ఎదటనుంచి పొమ్మన్నావ్."

అని రఘురామయ్య గారు కోపంతో అరుస్తూ ఉ గ్రరూపంతో లేచి బయట కెళ్ళిపోయిన చంద్రం కంటె ముందే విసావిసా బయటికి వెళ్ళారు.

సుభద్రమ్మగారు చంద్రం దగ్గరికి వచ్చి కూర్చు "నీ అభిప్రాయం ఎంత సబబైనా దాన్ని శాంతంగా చెప్పక పోయిందే నాయనా! మీ నాన్నగారితో అంత దురుసుగా మాట్లాడటం తప్పుకాదూ! ఆయన మనసు కష్టపెట్టుకోరూ! నీమీద ఆయన కెంత ప్రేమ! నిదగ్గరనుంచి ఈ ఉత్తరం రావటం కొంచెం ఆలస్యమైతే 'అబ్బాయి దగ్గరనుంచి ఉత్తరం వచ్చిందా' అని ఎన్నో సార్లు అడుగుతారు. నీవు ఎప్పుడు అడిగితే అంత కోపాలిస్తే అంత పంపిస్తూ ఉంటారు. పెద్దవాళ్ళ యెడల జాగ్రత్తగా మాట్లాడాలి. చెప్పదగినదాన్ని కనుక నీకు చెప్తున్నాను" చంద్రం మనసు బాధపడకుండా మందలించింది.

"నీవుఅన్న మాటలు నిజమేనమ్మా... ఏమిటో కోపంలో అనాలనుకోకుండానే మాట్లాడాను... ఆయనకు కోపం వచ్చింది...... ఏమిటోనమ్మా నువ్వు క్షమిస్తే నేను మనశ్శాంతి కొంటా" చంద్రం పశ్చాత్తాపంలో అన్నాడు.

"సరేలే. అయిందేదో అయింది. నీ అభిమతం ప్రకారం పెళ్ళి చేస్తారు. నీకూ తెలు ఆయన ఎప్పుడు కోపిష్టి కొంచెం కోపదారిగాని మీ నాన్నగారు ఒట్టిశాం తమూర్తి నాయనా!"

"గోకాముకొని డబ్బుదగ్గరికి వచ్చే సరికి మహాపట్టు" రఘురామయ్యగారి కూర్చి తనకున్న నిశ్చితాభిప్రాయం వెల్లడించాడు.

"ఆ అమ్మాయిమీద మోజుకొద్దీ నువ్వు కట్నం వద్దని భీష్మించుకుని కూర్చున్నావు గాని, నీకుమటుకు కట్నంమీద డబ్బుమీద మక్కువ లేదంటావా? డబ్బుదగ్గరకొచ్చే టప్పటికి అందరికన్న పట్టులు ఒక్కటే లేరా!' సుభద్రమ్మగారు ఎత్తిపొడిచింది.

"ఎంతమాటన్నావమ్మా! నాకుతెలిసి నాకు బుద్ధి వచ్చినదగ్గరనుంచి ఈ కట్నాలంటే మనసు చెడ్డ చిరాకుగా ఉంటూవచ్చిందమ్మా. నమూనాలు వచ్చినప్పుడు నా అభిప్రాయం ప్రకారం నడుచుకుంటా మనుకున్నాను. ముగపిల్లలు కొనిన వరులకొంతమంది కట్నాల పద్ధతిని గొప్పతనంగా భావిస్తారు. వాళ్ళకి మగ పిల్లలుంటే కట్నాలు యివ్వలేక నాళ్ళను ... తిప్పుకోరు. కొంత మంది కట్నాల కోసమే తమ పిల్లల్ని యింత వాళ్ళను గ్రామాల కట్నాల పద్ధతి సమర్ధిం చేవాళ్ళ నాకు ప్రతిభాధోరణి నచ్చదు. కొంతమందికి ప్రతిభలో తమ మీద నమ్మకంలేదని కట్నం కొద్దీ కట్నాల పడుచుల్ని కూర్చి

రాయుటంమాత్రమే చేస్తారుగాని, వాళ్ళఆచరణవిషయం వచ్చేటప్పటికి, తమ మాటలు తారుమారుచేసి ముఖం తిప్పేస్తారు. అమ్మాయి తల్లిదండ్రులందరి సంగతి నాకు తెలుసునమ్మా, నేను కట్నం తీసుకోకపోవటానికి అనీ యిటు మీకు ఏమీ సంబంధంలేదు. సరే గాని. అమ్మా, నాన్నని ఒప్పించి కట్నం వాళ్ళు వచ్చినప్పుడు కట్నం విషయం ఏమీ ప్రస్తావించవద్దని. ఈ విషయంలో నా కు సాయం చెయ్యమ్మా!" ప్రార్థనా పూర్వకంగా అడిగాడు చంద్రం.

"ఇది కూడా ఒక సాయమేమిట్రా, అబ్బాయ్కి నీ అభిప్రాయమే నా అభిప్రాయమూను. తల్లీ కొడుకులున్న భేదాభిప్రాయాలు ఏముంటాయి! మీ నాన్నగారిని కూడా ఒప్పించటం ఏమంత బహ్మాండమైన విషయం కాదు. ఇంకో విషయం ఏమిటం టే నువ్వనుకుంటున్న వాళ్ళను ఈ తరం ప్రాణం పోకు. అలా రాయటం చాలా పొరపాటు" చంద్రం తల్లి హితవు చెప్పింది.

"నేనేం ఓచ్చివాడినా అమ్మా అలా ఈ కారాలు రాయటానికి? ఏదో కోపంలో నాన్నతో అలా అన్నాను.. కోపంలో ఒకళ్ళకొకళ్ళం తిట్టుకోవటం...... సరేగాని, నా చేత ఇంకొన్నాళ్ళు కాలక్షేపం చేయించమ్మా కోర్ట ప్రస్తుతం కష్టం ఉంది"

"పెళ్ళిమాటలు రాలేదు; వచ్చిన ఎక్కడికి వెళ్ళనిస్తాను. అప్పుడే వెళ్ళిపోతానంటావేం. కొన్ని రోజుల్లో వెళ్ళిపోదువుగాని"

"అలాగే అమ్మా ఉండి వెళ్ళిపోతాను."

"సరే నీ యిష్టం" అంటూ సుభద్రమ్మగారు వంటింట్లోకి వెళ్ళిపోయింది.

* * *

చంద్రం సుజాత కొంతకాలం కలిసి గడిపింది. అయినప్పటికీ ఏమిటో తెలియని వెలితిగా ఉంది. సంతోషం, ఉత్సాహం కలగా పులగంగా ఉండ, దాన్ని తొలగించే కోవాల్సి ఉన్న తనకు పరిపూర్ణమైన ధైర్యంలో ఉన్న సంతోషం. కుతూహలం. చంద్రం మాటలు ఎంత తొందరగా నెరవేరాలని వచ్చిందనే ఆతృత — ఈ ఆరాటం చెరిసగాలు ఎక్కువగా ఉండటం చెప్పటం కష్టం.

ఆ కబుర్లు వింటూ సుజాతమ్మగారు, చంద్రం ఎదురుగా, అక్కడ కూర్చుని ఉన్నా ఆ మాటలు రఘురామయ్యగారి మనసులో ఒక విధమైన కంపరం కలిగిస్తోంది. అయినా తమ మీద బాధ్యతగల చంద్రం తండ్రి అని కూడా ఆ మాటలు నమ్ముతున్నాడుగాని, భయపడి అడగటానికి అభిమానం అడ్డువచ్చింది.


ఆ రాత్రి చంద్రాన్ని నా కొడుకు లాగ కంటున్నాను సుభద్రమ్మగారితోపాటు రఘురామయ్యగారు కూడా గొంతుక కలిపింది కొడుకులు కోడలు. రఘురామయ్యగారికి చిరంజీవి కాపురం పెట్టించాలని, చంద్రానికిష్టమైన వస్తువులు కొంత డబ్బుతోపాటు సుభద్రమ్మగారికిచ్చారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గళ్ళనుడికట్టు - 5

అడ్డం


1. [illegible]
6. [illegible]
7. అహంకారం గల మనిషి.
8. తియగా తియగా తియ్యగా ఉంటేది.
9. [illegible]
10. [illegible]
*12. [illegible] అక్షరక్ష్య
14. అ ం త ము [illegible] పోయింది
16. వస్త్రం తిరగబడింది.
19. [illegible] చెప్పవచ్చు
20. [illegible] ఉండాలి
21. [illegible] ?
22. [illegible]
23. లోకులు



నిలువు

1. తెలుసుకోవాలంటే ముందు ఇవి తెలుసుకోవాలి.
3. [illegible]
4. [illegible]
5. [illegible]
11. [illegible]
*13. [illegible] ?
14. [illegible]
15. [illegible] వస్త్రం
17. [illegible]
18. [illegible]

4-వ నుడికట్టుకు జవాబులు



[illegible] "[illegible]" అని అన్నాడు.

"[illegible]" [illegible]

[illegible]

"[illegible]" [illegible] అన్నది.

[illegible]

* * *

[illegible]

[illegible] వచ్చింది.

చిరంజీవి చంద్రానికి ఆశీస్సులు—

[illegible] అందింది. [illegible]

ఈ ఉత్తరంతోపాటు [illegible] పంపిస్తున్నాను. నీవు 10 రోజులు సెలవు పెట్టి [illegible]

[illegible]

[illegible]

[illegible] చెప్పవలసిన [illegible]

[illegible]

[illegible] చేస్తున్న బాటసారులం....

ప్రేమతో నీ తండ్రి

[illegible]

బహుమతి పొందిన కార్టూన్



ము... ...న్ని, హైదరాబాదు

పొట్టి కథలు

ఒకనాడు రాత్రి తన ఆరేళ్ళ అమ్మాయిని మంచం మీద పడుకోబెట్టి ఒకతల్లి యిలా అంది.

తల్లి : బుజ్జీ! చిన్న కథ చెప్పనా ?

బుజ్జి : ఇవాళ వద్దమ్మా.

తల్లి : పోనీ, చిన్ని పాట పాడేనా?

బుజ్జి : వద్దమ్మా

తల్లి : జోకొట్టనా మరి?

బుజ్జి : (కట్టిగా) నిద్ర పోనివ్వకుండా ఏమిటమ్మా నీగోల!

* * *

ఒకతల్లి ముఖానికి స్నో రాసుకుంటుంటే చూసి ఆరేళ్ళ అమ్మాయి వాళ్ళమ్మను ఇలా అడిగింది.

అమ్మాయి : అమ్మా! అమ్మా ముఖానికి ఏమిటీ రాసుకుంటు న్నావూ?

తల్లి : ఇదా? దీన్ని స్నో అంటారు. ఇది రాసుకుంటే ముఖాన్ని చాలా అందంగా చేస్తుంది.

అమ్మాయి : (ఒక్క క్షణం అమ్మముఖంవంక చూసి) ఐతే అమ్మా! స్నో పనిచెయ్యలే దేమిటి?

* * *

అతడు : లీలా! నీవు నన్ను పెండ్లి చేసికొననిచో నేను బ్రతక లేను, చచ్చిపోతాను.

ఆమె : చస్తే చావు. నిన్ను పెండ్లి చేసుకునేది లేదు.

అంతే! అన్నంతపని చేసాడు అరవైయేళ్ళ తర్వాత!

—కొవ్వల హేమాద్రి, కొల్లప్రోలు.

* * *

టీచర్ : ఒరే రామూ! ఆట లాడటంవల్ల లాభమేమిటిరా?

రాము : ఆడుతున్నంత సేపు చదువుకోనక్కరలేదు సార్.

చుండూరు రామకుమారి,
అనంతపురం.

* * *

ఒకావిడ పిల్లాడితో సహా బస్సెక్కింది. ఒకటిన్నర టిక్కెట్ల కోసం డబ్బిచ్చింది కండక్టరుకి.

"ఆ పిల్లాడి వయస్సెంత ?" కండక్టరడిగాడు

"మూడేళ్ళయినా యింకా నిండలేదునాయనా" అందావిడ.

"మరి పెద్దగా కన్పిస్తున్నాడు" కండక్టరు సందేహించాడు.

"దానికి నన్నేం చెయ్య మంటావ్? వెధవకి వాళ్ళనాన్న పోలిక వస్తోంది. దున్నపోతు అవతారాలు వాళ్లేను" అని విసుక్కుంది ఆ యిల్లాలు.

ఎ. ఎల్. ఎన్. మూర్తి, సికింద్రాబాదు.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



బాలకృష్ణుడు

చిత్రకారుడు : కె. రాజయ్య, సిద్దిపేట.


ఘనతలోనే అగ్రస్థానం
నూర్జహాన్ పరిమళ ద్రవ్యములనే
వాడి ఆనందించండి!!
నూర్జహాన్ టాల్కంపౌడరు....1·8·0
నూర్జహాన్ బ్రిల్‌యన్‌టైన్....1·4·0
నూర్జహాన్ హెయిరాయిల్..2·0·0
నూర్జహాన్ చిన్నహెయిరాయిల్.1·8·0
నూర్జహాన్ స్పెషల్ సెంటు.....2·0·0
నూర్జహాన్ 1నెం. సెంటు......1·8·0
నూర్జహాన్ కష్ సెంటు.....1·8·0
నూర్జహాన్ గులాజి సెంటు..1·8·0
నూర్జహాన్ పాపులర్ సెంటు..1·4·0
నూర్జహాన్ దవనం సెంటు...1·0·0
నూర్జహాన్ లక్కీ సెంటు..1·0·0
నూర్జహాన్ మొగలి సెంటు..2·0·0
పరిమళద్రవ్యముల ప్రత్యేక నిపుణులు
దేవరపల్లి సత్యన్నారాయణరావు & కో,
పిఠాపురం............(ఆంధ్రప్రదేశ్).
Ram Singh